31 YEARS ANNIVERSARY

www.prajadarbar.net

# ప్రజాదర్బార్

తెలుగు దినపత్రిక

PRAJADARBAR TELUGU DAILY

Editor : G. VENU GOPAL SHARMA

ప్రకటనకర్తలకు విజ్ఞప్తి !

ప్రజాదర్బార్ దినపత్రికలో ప్రచురణకు ప్రభుత్వ ప్రకటనలు, కోర్టు నోటీసులు, ఇతరత్రా సమాచారాన్ని ఈ క్రింది చిరునామాకు తెలుపగలరు.

ప్రజాదర్బార్ దినపత్రిక కార్యాలయం
శర్మా కాంప్లెక్స్, మెయిన్ రోడ్డు,
ఉప్పల్, హైదరాబాద్

Phone & Fax : 040-27201814, 9440391525
Email : prajadarbar94@gmail.com

సంపుటి : 31 సంచిక : 358 హైదరాబాద్, కర్నూలు, తిరుపతి, కడప, అనంతపురం Saturday, April, 11, 2026 పేజీలు : 12+8 వెల : రూ. 4.00

### పార్లమెంట్ ప్రత్యేక సమావేశాలపై

# కాంగ్రెస్ ఫోకస్..

న్యూఢిల్లీ,ఏప్రిల్10: జాతీయ రాజకీయాల్లో రాబోయే మార్పులు, కేంద్ర ప్రభుత్వ వ్యూహాలను తిప్పికొట్టే దిశగా కాం గ్రెస్ అగ్రనాయకత్వం సమాలోచనలు చేసింది. ముఖ్యంగా పార్లమెంటు ప్రత్యేక సమావేశంలో అనుసరించాల్సిన వ్యూహాలపై చర్చించారు. మహిళా బిల్లు, సీట్లు పెంపుదల వంటి రెండు అంశాలపై వ్యూహాత్మకంగా ఉండాలని నిర్ణయి ంచారు. దేశ రాజధాని ఢిల్లీ ఇందిరాభవన్‌లో కాంగ్రెస్ వర్కింగ్ కమిటీసమావేశం అత్యంత ప్రాధాన్యం సంతరి ంచుకుంది. కేంద్ర ప్రభుత్వం త్వరలో నిర్వహించనున్న పార్లమెంటు ప్రత్యేక సమావేశాల నేపథ్యంలో ప్రధాన ప్రతిపక్షంగా అనుసరించాల్సిన వ్యూహాలపై చర్చిం చేందుకు ఈ భేటీని ఏర్పాటు చేసినట్లు సమాచారం. ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే అధ్యక్షతన ఈ కీలక సమావేశం ప్రారంభమైంది. ఈ భేటీకి కాంగ్రెస్ పార్టీకి చెందిన అగ్రనేతలు, వివిధ రాష్ట్రాల ముఖ్యమంత్రులు హాజరయ్యారు. అనారోగ్య కారణాల దృష్ట్యా సోనియా గాంధీ, సీనియర్ నేత పి. చిదంబరం వర్చువల్‌గా పాల్గొన్నారు. రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, కేసీ వేణుగోపాల్, జైరాం రమేశ్, సల్మాన్ ఖుర్షీద్, అంబికా సోనీ, సచిన్ పైలట్, భూపేశ్ బగేల్ తదితరులు ప్రత్యక్షంగా హాజరయ్యారు. తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, కర్ణాటక సీఎం సిద్ధరామయ్య, హిమాచల్ ప్రదేశ్ సీఎం సుఖ్వీందర్ సింగ్ సుక్కు ఈ సమావేశంలో పాల్గొని తమ రాష్ట్రాల నివేదికలను సమర్పించారు. కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక పార్లమెంట్ సమావేశాలను ప్రకటించిన నేపథ్యంలో కాంగ్రెస్ ప్రధానంగా ఈ క్రింది అంశాలపై తన వాణిని వినిపించాలని నిర్ణయించింది.



- మహిళా బిల్లు, డిలిమిటేషన్ అంశాలపై చర్చ
- ఈ రెండు అంశాలపై కాంగ్రెస్ సుదీర్ఘ కసరత్తు
- రాజకీయ లబ్ధికోసంమే ప్రత్యేక సమావేశాలన్న ఖర్గే
- తెలంగాణలో డీ లిమిటేషన్ నూ రేవంత్ నివేదిక సమర్పణ..

### యూపీలో ఘోర ప్రమాదం

# పడవ బోల్తా....

**10 మంది మృతి... ప్రధాని మోదీ దిగ్భ్రాంతి..**

**మధురలోని యమునా నదిలో పడవ బోల్తా**
**ప్రమాదంలో 10 మంది యాత్రికులు మృతి**
**14 మందిని కాపాడిన సహాయక బృందాలు**
**గల్లంతైన వారి కోసం కొనసాగుతున్న గాలింపు చర్యలు**
**ప్రమాదంపై ప్రధాని, యూపీ సీఎం దిగ్భ్రాంతి**




మధుర, ఏప్రిల్,10: ఉత్తరప్రదేశ్‌లోని మధుర జిల్లాలో ఘోర పడవ ప్రమాదం జరిగింది. బృం దావన్‌లోని కేశీఘాట్ వద్ద యమునా నదిలో యాత్రికులతో వెళుతున్న పడవ బోల్తా పడటం తో 10మంది మృతి చెందారు. మరో 14 మం దిని సహాయక బృందాలు సురక్షితంగా కాపా డాయి. గల్లంతైన వారి కోసం గాలింపుచర్యలు కొనసాగుతున్నాయి. వివరాల్లోకి వెళితే, పంజాబ్‌కు చెందిన సుమారు 30మంది యాత్రికులు శుక్రవారం మధ్యాహ్నం పడవలో యమునా నదిలో ప్రయాణి స్తున్నారు. ఈ క్రమంలో పడవ అదుపుతప్పి నదిపై ఉన్న ఫ్లోటింగ్ పాంటూన్ వంతెన (పైపా బ్రిడ్జి)ను ఢీకొట్టింది. దీంతో పడవ ఒక్కసారిగా నీటి లో మునిగిపోయింది. సామర్థ్యానికి మించి ప్రయాణికులను ఎక్కించడం వల్లే ఈ దుర్ఘట న జరిగిందని ప్రత్యక్ష సాక్షులు తెలి పారు. ప్రమాద సమాచారం అందిన వెంటనే పోలీసు లు, అగ్నిమాపక సిబ్బంది, స్థానిక గజ ఈతగాళ్లు ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు.

### భోగాపురం విమానాశ్రయం ప్రారంభోత్సవానికి

# మోదీకి ఆహ్వానం..!

**తుది దశకు చేరుకున్న భోగాపురం విమానాశ్రయం పనులు**
**మోదీకి నాలుగు తేదీలను సూచించిన ఏపీ ప్రభుత్వం**
**ఈ విమానాశ్రయంతో మారిపోనున్న ఉత్తరాంధ్ర రూపురేఖలు.....**



**న్యూఢిల్లీ, ఏప్రిల్,10:** ఉత్తరాంధ్ర ప్రజల దశాబ్దాల కల, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టు అయిన భోగా పురం అంతర్జాతీయ విమానాశ్రయం (అల్లూరి సీతారా మరాజు అంతర్జాతీయ విమానాశ్రయం) ప్రారంభోత్స వానికి ముహూర్తం ఖరారవుతోంది. ఈ మెగా ప్రాజె క్టును జాతికి అంకితం చేయాల్సిందిగా కోరుతూ ముఖ్య మంత్రి చంద్రబాబు ప్రధానమంత్రి మోదీకి అధికారికంగా ఆహ్వానం పంపారు. ప్రధాని షెడ్యూల్ లభ్యతను బట్టి జూలై 5 లేదా 8వ తేదీల్లో ఒక రోజును, లేనిపక్షంలో ఆగస్టు 17లేదా 19తేదీల్లో మరొక తేదీని ప్రారంభోత్స వానికి కేటాయించాలని ఏపీ ప్రభుత్వం విజ్ఞప్తి చేసినట్లు సమాచారం.ప్రస్తుతం ఈ విమానాశ్రయ పనులు తుది దశకు చేరుకున్నాయి. సుమారు 98 శాతం పనులు ఇప్పటికే పూర్తవ్వగా, మిగిలిన ఫినిషింగ్ పనులను జూన్ 30వ తేదీ నాటికి పూర్తి చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది.

# కేసీఆర్‌ను కలిసిన జీవన్ రెడ్డి..



- 'దేవుడే నన్ను పంపాడు' అంటూ భావోద్వేగం
- ఎర్రవెల్లిలోని ఫామ్ హౌస్‌లో కేసీఆర్‌ను కలిసిన జీవన్ రెడ్డి
- సాదరంగా ఆహ్వానించిన కేటీఆర్ తదితరులు
- ప్రస్తుత తరుణంలో కేసీఆర్ నాయకత్వంలో
- పనిచేయాల్సిన అవసరం ఉందన్న జీవన్ రెడ్డి...

**సిద్దిపేట, ఏప్రిల్,10:** బీఆర్ఎస్ అధినేత, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్‌ను మాజీ మంత్రి టి. జీవన్ రెడ్డి శుక్రవారం మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. ఈ సందర్భంగా జీవన్‌రెడ్డి కేసీఆర్‌ను పలకరిస్తూ భావో ద్వేగానికి లోనయ్యారు. 'అన్నా.. నన్ను దేవుడే పంపిండు. మీతో కలిసి పని చేయమని' అంటూ కేసీఆర్‌ను ఆప్యా యంగా ఆలింగనం చేసుకున్నారు. ఇటీవల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వైఖరిని నిరసిస్తూ కాంగ్రెస్‌కు రాజీనామా చేసిన జీవన్ రెడ్డి,కుమారులు,జగిత్యాల జడ్పీమాజీ చైర్‌ప ర్సన్ వసంత సురేశ్ దంపతులు కేసీఆర్‌ను కలిసినవా రిలో ఉన్నారు. ఈ సందర్భంగా ఎర్రవెల్లిలోని కేసీఆర్ నివాసానికి తొలిసారి వచ్చిన జీవన్ రెడ్డిని పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రులు కొప్పుల ఈశ్వర్, గంగుల కమలాకర్, ప్రశాంత్ రెడ్డి, ఎమ్మెల్సీ ఎల్ రమణ, ఎమ్మెల్యే డా.కె.సంజయ్, మాజీ ఎంపీజోగినపల్లి సంతోష్ కుమార్, మాజీ ఎమ్మెల్యే కె. విద్యాసాగర్ రావు, పార్టీ నేతలు గ్యాదరి బాలమల్లు, మారెడ్డి శ్రీనివాస్ రెడ్డి, రాగిడి లక్ష్మారెడ్డి తదితరులు ఆయనకు పుష్పగుచ్ఛాలు అందజేసి స్వాగతం పలికారు. మీతో కలిసి పనిచేయాల్సిన అవసర మున్నదని,మీతో కలిసి పనిచేయమని దేవుడే నన్నుమీదగ్గరికి పంపిం చిండు.చాలా గ్యాప్ తర్వాత ఇన్నాళ్ల కైనా మీతో కలిసిపని చేసేఅవకాశం రావడం సంతోషంగా ఉంది'అం టూ మన సులోని మాటను వ్యక్తం చేశారు.
ఈసంధ్భంగా జీవన్‌రెడ్డిని కేసీఆర్ సన్మానించారు. పాతమి త్రులు కలవడంతో అక్కడ ఎంతోఆత్మీయ వాతావరణం నెలకొంది. కేసీ ఆర్‌ను చూడగానే జీవన్ రెడ్డి ఒక్కసారిగా భావోద్వే గానికిలోనయ్యారు. "అన్నా..నన్ను దేవుడే మీ దగ్గరికి పంపాడు, మీతో కలిసి పనిచేయమని కోరాడు" అంటూతన మనసులోని మాటను పంచుకున్నారు. తెలం గాణకు నష్టం జరుగుతున్న ప్రస్తుత తరుణంలో కేసీఆర్ నాయ కత్వంలో పనిచేయాల్సిన అవసరం ఉందని జీవన్ రెడ్డి ఈ సందర్భంగా వ్యాఖ్యానించారు.

### కేబుల్ జర్నలిస్టులకు అక్రిడేషన్లు

**వెంటనే దరఖాస్తు చేసుకోవాలన్న కమిషనర్**

హైదరాబాద్,ఏప్రిల్10: కేబుల్ న్యూస్ ఛానల్ జర్నలిస్టులు రాష్ట్ర,జిల్లా స్థాయి అక్రిడిటేషన్ కార్డులు పొం దటానికి వెంటనే దరఖాస్తు చేసుకోవాలని సమా చార మరియు పౌరసంబం ధాల శాఖ కమి షనర్ సి హెచ్ ప్రియాంక ఒక ప్రకటనలో తెలిపారు. హైదరా బాద్ నగర కేంద్రంగా స్టూడియోలు కలిగి, స్థానికం గా,జిల్లాలలో ప్రసారాలు అందించే చాన ళ్ళు రాష్ట్ర, జిల్లా స్థాయిలో కార్డులు పొందటానికి, జిల్లా స్థాయి లో స్టూడియోలు కలిగిన వారు ఆ యా జిల్లాల్లో కార్డులు పొందటానికి నేరుగా ఈ నెల17 వ తేదీ లోపు దరఖాస్తు చేసుకోవాలని ఆ మె సూచించారు. దరఖాస్తులో ఛానల్ పేరు మరి యు స్టూడియో అడ్రస్ తో పాటు, ఎమ్ ఐ బి సర్టిఫి కెట్, లేబర్ లైసెన్స్, ఎంఎస్ ఓ లతో చేసుకున్న ఛా నల్ ప్లేస్మెంట్ అగ్రి మెంట్ల కాపీలను జతచేసి దరఖా స్తు చేసుకోవాలని స్పష్టం చేశారు.అర్హత గల ఛాన ళ్లకు రాష్ట్ర మరియు జిల్లా స్థాయిలో అక్రిడే షన్స్ జారీ చేయబడతాయని వివరించారు.

# రాష్ట్రపతి, ప్రధానులతో గవర్నర్ భేటీ





న్యూఢిల్లీ,ఏప్రిల్10: తెలంగాణ గవర్నర్ శివప్రతాప్ శుక్లా శుక్రవారం ఢిల్లీలో రాష్ట్రపతి, ప్రధానులను కలుసుకు న్నారు. తెలంగాణ గవర్న ర్‌గా నియమి తులు అయ్యాక ఆ యన తొలిసారి ఢిల్లీ పర్యటనకు వెళ్లారు. రాష్ట్రపతి భవన్‌లో రాష్ట్రపతి ముర్మును కలసారు. తనను గవ ర్నర్‌గా నియమించి పనచేసే అవకా శం ఇచ్చినందుకు కృతజ్ఞతలు తెలిపా రు. అలాగే ప్రధాని మోడీతో కూడా ఆయన భేటీ అయ్యారు. ఈ సందర్భం గా మోడీ గవర్నర్‌కు అభినందనలు తెలిపారు.

### భారతీయుల ఇళ్లలో 5 ట్రిలియన్ డాలర్ల బంగారం..

**ప్రపంచంలోని టాప్ 10 సెంట్రల్ బ్యాంకుల మొత్తం నిల్వల కంటే ఇది అధికం: అసోచామ్ ఆసక్తికర నివేదిక**



**న్యూఢిల్లీ,ఏప్రిల్,10:** భారతీయ కుటుం బాల వద్ద ఉన్న బంగారం నిల్వలు ప్రపంచంలోని అగ్రశ్రేణి 10 సెంట్రల్ బ్యాంకుల వద్ద ఉన్న మొత్తం బంగారం కంటే ఎక్కువగా ఉన్నాయని ప్రముఖ వాణిజ్య మండలి అసోచామ్ తన నివేదికలో సంచలన విష యం వెల్లడించింది. 2024-25, 2026 ఆరంభంలో బంగా రం ధరలు భారీగా పెరగడంతో, భారతీయుల ఇళ్లలో ఉన్న పసిడి విలువ ఏకంగా 5 ట్రిలియన్ డాలర్ల (రూ.464 లక్షల కోట్లు) స్థాయికి చేరిందని అంచనా వేసింది. ఇది ప్రపంచంలోనే అతిపెద్ద ప్రైవేట్ సంపదలో ఒకటిగా నిలిచింది. అయితే, ఇంత భారీ మొత్తంలో ఉన్న బంగారం సరైన వినియోగంలోకి రావ డం లేదని, వినియోగంలోకి వస్తే ఇది దేశ ఆర్థిక వ్యవస్థకు కీల కంగా మారగలదని అసోచామ్ అభిప్రాయపడింది.

## పేదల ప్రభుత్వంపై ప్రతిపక్షాల బురద రాజకీయం

**వారికంటిన బురదను మాకు అంటించే ప్రయత్నం**
**సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి**



**ఖమ్మం,ఏప్రిల్10:** ప్రతిపక్షానికి చెందిన కొంతమంది వారికి అంటిన బురదని అధికార పార్టీకీ, అధికార పార్టీ నాయకులకు అంటించాలని చూస్తున్నారని ఎవరు ఎన్ని కారుకూతలు కూసినా భవిష్యత్తు లో ఇందిరమ్మ ప్రభుత్వంని ప్రజలు దీవించడానికి సిద్ధంగా ఉన్నారని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. శుక్రవారం నాడుఖమ్మం జిల్లా కూసుమంచి మండలం చేగొమ్మలో 1.52 కోట్లతో నిర్మించిన ప్యాక్స్‌గోదాములను ప్రారంభించారు. అలాగే మండలంలో 191మంది లబ్దిదా రులకు మంజూరైన రూ. 58.58 లక్షల విలువైన చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఎవరు ఎన్ని అవాకులు చవాకులు పేలిన ఈ ప్రభుత్వం పేదవారికి అండగా ఉంటుందన్నారు.రాష్ట్ర వ్యాప్తంగా రైతులు పండించిన ప్రతి గింజను కొనుగోలు చేస్తామని ధాన్యం కొన్న వారం రోజుల్లోనే రైతుల ఖాతాలో నగదు జమ చేస్తున్నామని తెలిపారు. రైతును రాజు చేయడమే ప్రభుత్వ ప్రధాన సంకల్పమని పేర్కొన్నారు.

# లొంగిపోయిన 42 మంది మావోయిస్టులు..

- లొంగిపోయిన వారిలో బెటాలియన్ డిప్యూటీ కమాండర్ స్థాయి నేత కేశాలు
- ఏడాదిన్నర కాలంలో 763 మంది మావోయిస్టులు లొంగిపోయారన్న డీజేపీ
- తెలంగాణలో నలుగురు మావోయిస్టులు మాత్రమే మిగిలిపోయారని వెల్లడి



**హైదరాబాద్,ఏప్రిల్,10:** తెలంగాణలో మావోయిస్టుల కార్యకలాపాలు క్రమంగా తగ్గుముఖం పడుతుండగా, తాజాగా భారీ సంఖ్యలో మావోయిస్టులు పోలీసుల ఎదుట లొంగిపోయారు. రాష్ట్ర డీజీపీ శివధర్‌రెడ్డి సమక్షంలో మొత్తం 42 మంది మావోయి స్టులు తమ ఆయుధాలను వదిలి ఈరోజు జనజీవన స్రవంతిలోకి చేరారు. లొంగిపో యిన వారిలో బెటాలియన్ డిప్యూటీ కమాం డర్ స్థాయి కలిగిన కేశాలు వంటి కీలక నేతలు ఉండటం విశేషం. ఈ సం దర్భంగా డీజీపీ మాట్లాడుతూ, గత ఏడాది న్నర కాలంలోనే మొత్తం 763 మంది మావోయిస్టులు హింసా మార్గాన్ని వీడి ప్రభు త్వానికి లొంగిపోయారని వెల్లడించారు. ఛత్తీ స్‌గఢ్ సరిహద్దు ప్రాంతాల్లో పోలీసుల కూం బింగ్ కార్యకలాపాలు ముమ్మరం కావడంతో, తమ రక్షణ కోసం మావోయిస్టులు తెలంగా ణ పోలీసులను ఆశ్రయిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. లొంగిపోయిన వారిలో అత్యధి కులు ఛత్తీస్‌గఢ్ రాష్ట్రానికి చెందిన వారేనని, తెలంగాణకు చెందిన వారు కేవలం ఒక్కరే ఉన్నారని డీజీపీ స్పష్టం చేశారు. ఒకప్పుడు సెంట్రల్ కమిటీ, స్టేట్ కమిటీల్లో తెల ంగాణ వాసుల ప్రాతినిధ్యం ఎక్కువగా ఉం డేదని, కానీ ప్రస్తుతం ఆ సంఖ్య గణనీయంగా తగ్గిపోయిం దని ఆయన వివరించారు. సెంట్రల్ కమిటీలో 11 మంది నుంచి ఇద్దరు, స్టేట్ కమిటీలో 24 మంది నుంచి కేవలం ఇద్దరు మాత్రమే మిగిలారని, వారు కూడా త్వరలోనే లొంగిపోవాలని ఆయన పిలుపునిచ్చారు.

# భార్య, ఇద్దరు పిల్లల మృతికి కారణమైన నిందుతుడు అరెస్ట్

**-14 ఏళ్లుగా పరారీలో ఉన్న నిందితుడి రిమాండ్- వివరాలు వెల్లడించిన జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే**



రాజన్న సిరిసిల్ల (క్రైమ్ ), ఏప్రిల్ 10, ప్రజాదర్బార్ ప్రతినిధి : ముస్తాబాద్ మండలం మొర్రాయిపల్లి గ్రామానికి చెందిన బోయిని ఆంజనేయులు (27), తండ్రి బాల నరసయ్య, 2007 సంవత్సరంలో భాగ్యలక్ష్మిని వివాహం చేసుకున్నాడు.వీరికి ఇద్దరు కుమార్తెలు శ్రీనిధి (5 సంవత్సరాలు), నైపున్య (2 సంవత్సరాలు) ఉన్నారు. 2012 సంవత్సరంలో భాగ్యలక్ష్మి మూడవసారి గర్భవతిగా ఉన్న సమయంలో,మళ్లీ అమ్మాయి పుడుతుందని అనుమానంతో భర్త ఆంజనేయులు,అలాగే అత్తమామలు ఆమెను మానసికంగా,శారీరకంగా వేధించాగా,అట్టి వేధింపులను భరించలేక భాగ్యలక్ష్మి తన ఇద్దరు పిల్లలతో కలిసి ఆత్మహత్య చేసుకుంది. ఈఘటనపై 2012లో ఆంజనేయులుపై కేసు నమోదు చేయబడింది. అప్పటి నుండి ఆంజనేయులు పరారీలో ఉండగా దీంతో లిన్యాయస్థానం అతనిపై నాన్ బెయిలబుల్ వారెంట్ జారీచేయగాలి జిల్లా టాస్క్ఫోర్స్, ముస్తాబాద్ పోలీసులు ప్రత్యేక పోలీసు బృందాన్ని ఏర్పాటు చేసి సాంకేతికత ఆధారంగా హైదరాబాద్ లో అదుపులోకి తీసుకొని నిందితుడిని కోర్టులో హాజరుపరచగా న్యాయస్థానం రిమాండ్ విధించినట్లు జిల్లా ఎస్పీ తెలిపారు. భాగ్యలక్ష్మి తల్లి ఎల్లవ్వ తన కూతురు మరియు మనవరాళ్లను హత్య చేసిన అంజనేయులు ను పట్టుకోవడంలో 13 సంవత్సరాల నుండి న్యాయం కోసం తిరుగుతున్నానని జిల్లా ఎస్పీ ఏప్రిల్ నెల 6 వతేదీన పిర్యాదు చేయగా వెంటనే స్పందించిన ఎస్పీ ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేసి కేవలం మూడు రోజుల్లోనే నిందితుడు అంజనేయులను అరెస్ట్ చేయడం పట్ల బాధిత కుటుంబానికి న్యాయం జరిగే దిశగా వేగంగా ముందడుగు పడింది. ఈసందర్భంగా ఎల్లవ్వ జిల్లా పోలీసుల తక్షణ స్పందనకు,నిందితుడిని త్వరగా పట్టుకోవడానికి కృషి చేసిన ప్రత్యేక బృందానికి కృతజ్ఞతలు తెలిపారు.

# ప్రతి రోజూ యోగా సాధన చేయాలి: కలెక్టర్





రాజన్న సిరిసిల్ల, ఏప్రిల్ 10 ప్రజాదర్బార్ ప్రతినిధి : ప్రతి ఒక్కరూ రోజూ యోగా సాధనను అలవాటు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ పిలుపునిచ్చారు. ప్రజా పాలన--ప్రగతి ప్రణాళికలో భాగంగా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఆరోగ్య ఉత్సవాల సందర్భంగా శుక్రవారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో యోగా అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కలెక్టర్ జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ప్రపంచ హోమియోపతి దినోత్సవాన్ని కూడా నిర్వహించారు. యోగా గురువుల ఆధ్వర్యంలో యోగాసనాలు, ధ్యానం ప్రదర్శించి వాటి ప్రయోజనాలను వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించిన ప్రజా పాలన--ప్రగతి ప్రణాళికలో భాగంగా జూన్ 12 వరకు జిల్లాలో విభిన్న కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఆరోగ్య వారోత్సవాల సందర్భంగా రోగ నిర్ధారణ పరీక్షలు, వైద్య శిబిరాలు, అవగాహన సదస్సులు చేపడుతున్నామని చెప్పారు. రోజుకు కనీసం అరగంట నుంచి గంట సమయం యోగా, వ్యాయామానికి కేటాయిస్తే శారీరక, మానసిక ఆరోగ్యం మెరుగుపడుతుందని పేర్కొన్నారు. యోగా, ధ్యానం, ప్రాణాయామంతో అనేక రుగ్మతలు దూరమవుతాయని, రోజువారీ పనితీరులో మెరుగుదల వస్తుందని వివరించారు. యోగా కేవలం వ్యాయామం కాకుండా జీవన విధానమని తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రులు, ఆయుష్ కేంద్రాల్లో యోగాపై శిక్షణ అందుబాటులో ఉందని, ఆన్లైన్‌లో కూడా అనేక వనరులు ఉన్నాయని చెప్పారు. వైద్య చికిత్సలతో పాటు యోగా సాధన కూడా ఉపయోగకరమని వైద్యులు సూచిస్తున్నారని పేర్కొన్నారు. కార్యక్రమం అనంతరం ఆయుష్ విభాగం తరఫున కలెక్టర్‌ను సన్మానించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, విద్యార్థులు, అంగన్వాడీ సిబ్బంది, వృద్ధులు పాల్గొన్నారు.


# డిసిసి ఉపాధ్యక్షుడికి ఘన సన్మానం





అలంపూర్ నియోజకవర్గం ఏప్రిల్ 10 ప్రజా దర్బార్: జోగులాంబ గద్వాల జిల్లా, కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షుడిగా వై ఎల్లారెడ్డి నియమితులయ్యారు. మండల కేంద్రమైన రాజోలికి చెందిన ఆయన పార్టీకి చేసిన సేవలను గుర్తించి, జిల్లా డీసీసీ అధ్యక్షుడు రాజీవ్ రెడ్డి ఆధ్వర్యంలో.. ఏఐసీసీ కార్యదర్శి ,మాజీ ఎమ్మెల్యే డాక్టర్ ఎస్ ఎ సంపత్ కుమార్ సహకారంతో.. డిసిసి ఉపాధ్యక్షుడిగా నియామకం జరిగింది. పార్టీ అభివృద్ధికి కృషి చేస్తున్న సీనియర్ నేతగా గుర్తింపు పొందిన వై ఎల్లారెడ్డి కి ఈ పదవి దక్కడం పట్ల స్థానిక పార్టీ నాయకులు హర్షం వ్యక్తం చేశారు.మండలంలో ఆయన కాంగ్రెస్ పార్టీకి చేసిన కృషి అమోఘం అని పేర్కొన్నారు. ఈ సందర్భంగా శుక్రవారం మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయం లో రాజోలి గ్రామ సర్పంచ్ గంగిరెడ్డి, ఉప సర్పంచ్ సంధ్య శ్రీరామ్ రెడ్డి, మాజీ సర్పంచ్ మోచి హుస్సేన్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు పులిపాటి దస్తగిరి, జిల్లా కార్యదర్శి కోల్కార్ హసన్, పార్టీ కార్యకర్తలు, అభిమానులు ఆయనకు శాలువాలు కప్పి పూలదండలు వేసి మిఠాయిలు తినిపిస్తూ ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ,కార్యకర్తలు మరియు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని డిసిసి ఉపాధ్యక్షుడిగా ఎన్నికైన వై ఎల్లారెడ్డి కి ఘనంగా సన్మానించడం జరిగింది.

# పశు ఔషధ బ్యాంక్‌నకు ఎన్నారై వితరణ



కోదాడ,ఏప్రిల్10(ప్రజా దర్బార్): కోదాడ పట్టణ ప్రాంతీయ పశు వైద్యశాలలో వివిధ సామాజిక మాధ్యమాల ద్వారా పశు ఔషధ బ్యాంక్ సేవలను తెలుసుకొని మూగ జీవాల సేవలో తానుసైతం ఒక చేయివేసి సాయం చెయ్యాలనే సంకల్పంతో ఎన్నారై 45 వేల రూపాయల విలువైన ఆర్థోపెడిక్ సర్జికల్ పరికరాలను విరాళంగా అందించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం వైజాగ్ వాస్తవ్యులు అయిన ఎన్నారై డా. చప్పిడి సుధాకర్ విరాళంగా అందజేసిన పనిముట్లను స్వీకరించిన సందర్భంగా అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ పెంటయ్య మాట్లాడుతూ ఎన్నారై అయిన డా సుధాకర్ మరియు వారి కుటుంబ సభ్యులు గత సంవత్సరం లో సైతం పశు ఔషధాలను విరాళంగా అందించారని, జంతు సేవలో అంతటితో సంతృప్తి చెందకుండా అమెరికా నుండి ఫోన్ చేసి మరీ కోదాడ ప్రాంతీయ పశు వైద్యశాల లో నిర్వహించే ఆపరేషన్లకి ఏ ఏ పనిముట్లు అవసరమో తెలు సుకుని, అత్యవసర పరిస్థితుల్లో సైతం పశువుల ప్రాణాల్ని కాపాడ డానికి, ఎముకలను అతికించడానికి అన్ని సైజుల ప్లేట్లు, రాడ్లు, ప్లేట్ బెండర్స్, స్క్రూ సెట్, ఎముకల కట్టర్, ఎముకలను, కండరాలను పట్టి ఉంచే ఫోర్సెప్స్ ( పట్టాకార్లు), సిమెంట్ కట్టు తొలగించే పరికరం, స్టీల్ డ్రిల్ మి షన్, రాడ్ల కట్టర్లు, కుట్ల దారాలు, స్టీల్ వైర్లు,పశువుల్ని తూచే మిషన్ ఇంకా రకరకాల పరికరాలు అందించడం అభినందనీయం అని, మూగ జీవాలపై డా సుధాకర్ ప్రేమ అంతులేనిది అని అన్నారు. ఈ పరికరాలు పశువుల ప్రాణాల రక్షణలో ఎంతగానో ఉపయోగపడతాయని తెలిపారు.

# కటకటాల్లో అంతర్రాష్ట్ర సెల్ టవర్ బ్యాటరీల చోరీ ముఠా

**- రూ.1.98 లక్షల విలువైన బ్యాటరీలు, రూ.2.60 లక్షల నగదు స్వాధీనం- సాంకేతికతతో నిందితుల గుట్టురట్టు చేసిన హసన్‌పర్తి పోలీసులు**



వరంగల్ నేర విభాగం(ప్రజాదర్బార్ ప్రతినిధి)ఏప్రిల్ 10: సులభంగా డబ్బు సంపాదించాలనే ఆశతో శివారు ప్రాంతాల్లోని సెల్ టవర్ బ్యాటరీలను అపహరిస్తున్న అంతర్రాష్ట్ర ముఠాలోని ఐదుగురిని హసన్‌పర్తి పోలీసులు అరెస్టు చేయగా మరో ఇద్దరు పరారీలో ఉన్నారు. పట్టుబడిన నల్గొండ జిల్లాకు చెందిన కొంపల్లి గణేష్, బొంగరాల సుధాకర్, తన్నీరు శివాజీ, బీమనబోయిన నరసింహ, గడగోజు సురేష్‌ల నుంచి రూ. 1.98 లక్షల విలువైన 144 బ్యాటరీలు, రూ. 2.60 లక్షల నగదు, రెండు ట్రాలీలు, రెండు ద్విచక్రవాహనాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. వరంగల్ పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్ వెల్లడించిన వివరాల ప్రకారం... ప్రధాన నిందితుడైన డ్రైవర్ గణేష్ తన అనుచరులు సుధాకర్, శివాజీలకున్న జనరేటర్, టవర్ల మరమ్మతుల పరిజ్ఞానాన్ని ఆసరాగా చేసుకుని మహారాష్ట్రలోని గడ్చిరోలికి ఈ బ్యాటరీలను తరలించి విక్రయించేవారు. వీరు రాత్రి వేళల్లో చెరువుల్లో చేపలు అపహరించే మరో ముఠాతో చేతులు కలిపివారు ఇచ్చే సమాచారంతో చోరీలకు అనువైన టవర్లను ఎంచుకుని దొంగతనాలకు పాల్పడేవారు. ఇలా వరంగల్ కమిషనరేట్‌తో పాటు యాదాద్రి, నల్గొండ, సూర్యాపేట జిల్లాల్లో మొత్తం 13చోరీలు చేశారు. గత నెల 3న అనంత సాగర్ వద్ద జరిగిన 48 బ్యాటరీల చోరీపై సెంట్రల్ జోన్ డీసీపీ దార కవిత ఆధ్వర్యంలో సాంకేతికతను ఉపయోగించి దర్యాప్తు చేపట్టిన పోలీసులు... ఈరోజు తెల్లవారుజామున దేవన్నపేట శివారులోని ఔటర్ రింగ్ రోడ్డు టోల్ గేట్ వద్ద చోరీ సొత్తును విక్రయిం చేందుకు యత్నిస్తున్న ఐదుగురిని పక్కా సమాచారంతో అదుపులోకి తీసుకున్నారు. ప్రతిభ చూపిన డీసీపీ దార కవిత, కాజీపేట ఏసీపీ ప్రశాంత్ రెడ్డి, హసన్‌పర్తి ఇన్స్‌పెక్టర్ చేరాలు, ఎస్ఐలు దేవేందర్, సుజిత్ రెడ్డి, కానిస్టేబుళ్లు క్రాంతి కుమార్, బావు సింగ్, వెంకట స్వామి, భరత్ తదితరులను కమిషనర్ ప్రత్యేకంగా అభినందించారు.

# ప్రపంచ హోమియోపతి ఆయుష దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ బాధావత్ సంతోష్



నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 10 (ప్రజా దర్బార్) నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక' హెల్త్ వీక్ లో భాగంగా 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలోభాగంగా ఆరోగ్య థీమ్ డే 5 సందర్భంగా శుక్రవారం ప్రపంచ హోమియోపతి దినోత్సవం ఒ ఆయుష్ దినోత్సవం వేడుకలు నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో ఘనంగా నిర్వహించారు. ప్రపంచ హోమియోపతి ఆయుష్ డే దినోత్సవ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, ముఖ్యఅతిథిగా హాజరయ్యా డిఎంహెచ్ఓ డాక్టర్ రవి కుమార్,తో కలిసి హాజరై కలెక్టర్ జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ బాదావత్ సంతోష్, మాట్లాడుతూ యోగ సాధన ద్వారా శారీరక మరియు మానసిక ఆరోగ్యం మెరుగుపడుతుందని తెలిపారు. ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని రాష్ట్ర ప్రభుత్వం హోమియోపతి, యోగా, ఆయుర్వేద వంటి సంప్రదాయ వైద్య విధానాలను మరింత ప్రోత్సహిస్తూ అందుబాటులోకి తీసుకువస్తోందన్నారు. హోమియోపతి వైద్యం పట్ల ప్రజల్లో అవగాహన కల్పించడం అత్యంత అవసరం. ఇది సహజసిద్ధమైన మరియు సురక్షితమైన చికిత్సా విధానంగా గుర్తింపు పొందింది. సిమిలియా సిమిలిబస్ కురెంటూర్ సదృశం సదృశంతోనే నయం అవుతుంది అనే సిద్ధాంతంపై ఆధారపడిన హోమియోపతి, శరీరంలోని సహజ రోగనిరోధక శక్తిని పెంపొందించి వ్యాధులను నయం చేయడంలో సహాయపడుతుంది. హోమియోపతి వైద్యం ప్రత్యేకత, ఇది వ్యాధి లక్షణాలను మాత్రమే కాదు, రోగి యొక్క శారీరక, మానసిక స్థితులను కూడా పరిగణనలోకి తీసుకుని చికిత్స అందిస్తుంది. దీని వల్ల దీర్ఘకాలిక వ్యాధులు, అలర్జీలు, చర్మ సమస్యలు, జీర్ణ సంబంధ సమస్యలు వంటి అనేక సమస్యలకు సమర్థవంతమైన పరిష్కారం లభిస్తుందని జిల్లా కలెక్టర్ తెలిపినారు. ఆరోగ్య సంరక్షణలో హోమియోపతి ప్రాముఖ్యత రోజురోజుకీ పెరుగుతోంది. దుష్ప్రభావాలు తక్కువగా ఉండటం, తక్కువ ఖర్చుతో చికిత్స అందుబాటులో ఉండటం, అన్ని వయసుల వారికి అనుకూలంగా ఉండటం దీని ప్రధాన ప్రయోజనాలు. గ్రామీణ మరియు పట్టణ ప్రాంతాల్లో ఈ సేవలను విస్తరించి ప్రతి ఒక్కరికీ చేరువ చేయడంపై దృష్టి సారించామని పేర్కొన్నారు. అదేవిధంగా వ్యాధుల నివారణ, ఆరోగ్యకర జీవనశైలి అలవాట్లు, మాతృ-శిశు సంరక్షణ వంటి కీలక అంశాలపై అవగాహన కలిగి ఉండాలిఆయుష్ జిల్లా నోడల్ ఆఫీసర్ డాక్టర్ గోపాల్ నాయక్, డిఎంహెచ్ఓ డాక్టర్ రవి నాయక్, ఆస్పత్రి సూపరిండెంట్ డాక్టర్ ఉషారాణి, వివిధ విభాగాల వైద్యులు, రోగులు తదితరులు పాల్గొన్నారు.

# మండల స్థాయి క్రీడాపోటీలు ప్రారంభం



మద్దూర్ మండల్ ఏప్రిల్ 10 ప్రజా దర్బార్ మద్దూరు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో మండల స్థాయి క్రీడా పోటీలను మండల విద్యాధికారి బాలకిష్టప్ప ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పీఎం సంసద్ ఖేల్ మహోత్సవ్ కొడంగల్ నియోజకవర్గ కన్వీనర్ ప్రతాప్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామీణ స్థాయి లో ఉన్న క్రీడాకారులు వెలికతీయ ఉద్దేశ్యం తో ప్రధానమంత్రి సంసద్ ఖేల్ ఉత్సవ్ కార్యక్రమం ప్రారంభించారని ఇది దేశంలోనే అతిపెద్ద క్రీడా పోటీలని కావున క్రీడాకారులు ఈ పోటీలను సద్వినియోగ పరుచుకోవాలని ఈ క్రీడలను మన పార్లమెంట్ పరిధిలో నిర్వహించడానికి మన ఎంపీ అరుణమ్మ కృషి ఎంతో ఉందని అన్నారు. ఎంపీ అరుణమ్మ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉన్నత పాఠశాల ప్రదనోపాధ్యాయురాలు సవిత,అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ సవిత, పిడి లు వెంకటప్ప,కతలప్ప, కృష్ణవేణి,పిఈటి లు బసంత్ రెడ్డి,రాజేష్ మద్దూర్ మండల పీఎం సంసద్ ఖేల్ మహోత్సవ్ క్రీడా నిర్వాహకులు శంకర్,కేశవ రెడ్డి,భాస్కర్ రెడ్డి,సుధాకర్ రెడ్డి,తలారి సాయులు,రాజు గౌడ్, రాఘవేందర్,డీకే భరత్ లు పాల్గొన్నారు. మండలంలోని వివిధ గ్రామాల నుండి పెద్దఎత్తున క్రీడాకారులు క్రీడాభిమానులు పాల్గొన్నారు,

# కేర్ హాస్పిటల్స్‌లో స్టేపెడోటమీ సర్జరీలు విజయవంతం -వినికిడి సమస్య నుంచి 2 వేల మందికి విముక్తి



హైదరాబాద్, ఏప్రిల్ 10 (ప్రజా దర్బార్) : వినికిడి సమస్యతో బాధపడుతున్న 2 వేలకు మందికి పైగా రోగులకు కేర్ హాస్పిటల్స్, బంజారాహిల్స్‌లో ప్రముఖ ఈఎన్టీ వైద్యుడు డాక్టర్ ఎన్.విష్ణు స్వరూప్ రెడ్డి అడ్వాన్స్‌డ్ మైక్రో ఇయర్ సర్జరీ(స్టేపెడోటమీ) ద్వారా ఈ చికిత్సలు విజయవంతంగా నిర్వహించినట్లు బంజారాహిల్స్ కేర్ హాస్పిటల్ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ అభినవ్ జోషి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ సాధారణ కేసుల నుంచి క్లిష్టమైన కేసుల వరకు చికిత్స అందించినట్లు చెప్పారు. ముఖ్యంగా ఒటోస్క్లెరోసిస్ అనే వ్యాధి వల్ల వచ్చే వినికిడి లోపానికి ఇది మంచి పరిష్కారమని చెప్పారు. డాక్టర్ రెడ్డి చేసిన తొలి 1,000 శస్త్రచికిత్సల వివరాలు 2019 లో అంతర్జాతీయ ఈఎన్టీ సదస్సులో ప్రదర్శించబడ్డాయని తెలిపారు. తరువాత 2021 లో యూకేలోని ప్రముఖ మెడికల్ జర్నల్‌లో ప్రచురించబడ్డాయని చెప్పారు. ఇవి భారత్‌లో జరిగిన అతిపెద్ద శస్త్రచికిత్సల సిరీస్‌లలో ఒకటిగా గుర్తింపు పొందాయని తెలిపారు. ఈ గుర్తింపు తర్వాత దేశం నలుమూలల నుంచి, విదేశాల నుంచి కూడా రోగులు వస్తున్నారని తెలిపారు. గత 6 ఏళ్లలో మరో 1,000 కి పైగా శస్త్రచికిత్సలు విజయవంతంగా జరిగాయని తెలిపారు.


# జెట్టిగూడెం నుండి సింగారం రేపు గోదావరి పెర్రిలో పడవ ప్రయాణం ప్రారంభం..

**-గోదావరి పెర్రి వేలంపాట 7,90,000 తెల్లం భీమరాజు ఖరారైంది-పడవలో ఎక్కిన ఒక్కొక్క మనిషికి లైఫ్ జాకెట్ తో పెద్దవాళ్ళకు 60 రూపాయలు. పిల్లలకు 30 రూపాయలు..**




చర్ల / భద్రాద్రి ఏప్రిల్ 10 ప్రజాదర్బార్ :చర్ల మండలం పెద్దిపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని జెట్టిగూడెం నుండి సింగారం రేపు గోదావరి పెర్రిలో పడవను నడపడానికి పాట దారుడు శుక్రవారం ప్రారంభించారు.పంచా య తీ జిల్లా అధికారి (డిపి ఓ) ఆదేశాను సారం మూడవసారి జరిగి న వేలం పాటలో హెచ్చు పాటదారుడు తెల్లం.భీమరాజుకు పాటను ఖరారు చేశారు.ప్రభుత్వ నిబంధన ప్రకారం వేలం పాటలో పాడిన 7,90,000 వేల రూపా యలలో 80 శాతం పంచాయతీకి చెల్లించి పంచాయితీ అనుమతులతో జెట్టిగూడెం నుండి సింగారం రేవు గోదావరి పెర్రీలో పడవను నడపడానికి ప్రారంభించారు. వేలం షరతులు.. పడవు ఎక్కిన ప్రతి ఒక్కరి దగ్గర తీసుకున్న రుసుమునకు రసీదు చెల్లించాలి. పడవలో అక్రమ పశువులు,అక్రమ కలప రవా ణా చేయరాదు.. పడవలో ఎక్కిన ప్రతి ఒక్కరికి లైఫ్ జాకెట్స్ తో కలిపి ఒక్కొక్క మనిషికి పెద్ద వాళ్ళకు 60 రూపాయలు,పిల్లలకు 30 రూపాయలు తీసుకోవాలని పంచాయతీ అధికారులు సూచించారు. గోదావరి రేవుపై ఉపయోగించే పడవలను మూ డు నెలలకు ఒకసారి రెవిన్యూ, పోలీస్,బిడబ్ల్యు డి శాఖ అధికారులతో తనిఖీలు చేయించు కుని సంబంధిత శాఖల అధికారులచే లైసెన్సు లను పొందాలి. గ్రామపంచాయతీ అధికారులు నిర్ణయించిన రేట్ల ప్రకారవే పాటదారుడు వసూలు చేయాలి, అధికారుల ఆదేశాలను అధిక్రమించి ఎక్కువ రేట్లు వసూలు చేస్తే చర్యలు తీసుకుంటారు. పాటదారుడు గ్రామ పంచాయతీ ఇచ్చిన ప్రయాణికుల చార్జీల వివరాలను పడవ ఎక్కె వాళ్ళకు కనిపించేటట్లుగా గోదావరి రేవు వద్ద, బస్ స్టాపుల వద్ద,బోర్డులను ఏర్పాటు చేయా లని గ్రామపంచాయతీ అధికారులు ఇచ్చిన నిబంధనలో పేర్కొన్నారు.

# ఆవుల పోతురాజు పుస్తకానికి జాతీయ స్థాయి పురస్కారం


సత్తుపల్లి ఏప్రిల్ 10 ప్రజాదర్బార్ న్యూస్ :నాన్నే నాహీరో కథల పుస్తకాన్ని రాసి బాల సాహిత్యకారునిగా పలువురి ప్రశంసలు పొందిన సత్తుపల్లి ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థికి రాష్ట్రస్థాయి పురస్కారం లభించింది. ఈ సమాచారాన్ని తెలుగు సాహితీ వనం నిర్వాహకులు శాంతికృష్ణ ద్వారా తమకు సమాచారం అందినట్లు గార్లపాటి-బొల్లేపల్లి ట్రస్ట్ నిర్వాహకులు రామకృష్ణ, మధుసూదన రాజు మంగళవారం పత్రికలకు తెలియచేసారు.ఎం.ఎల్.ఎస్.స్నిగ్ధారెడ్డి బాలసాహిత్య పురస్కారం-2026 కొరకు ఆ సంస్థ బాల సాహిత్య పుస్తకాలను ఆహ్వానించగా ఉభయ తెలుగు రాష్ట్రాల నుండి మొత్తం 95 పుస్తకాలు పరశీలన నిమిత్తం ఆ సంస్థకు అందాయి.వాటిలో రెండు పుస్తకాలు మాత్రమే రాష్ట్ర స్థాయి బహుమతికి ఎంపిక అయ్యాయి.ప్రముఖ బాల సాహిత్య కారులు వడ్డేపల్లి వెంకటేష్ రాసిన పిల్లల జాబిల్లి కథల పుస్తకం ఒకటి కాగా సత్తుపల్లి విద్యార్థి ఆవుల పోతురాజు రాసిన నాన్నే నాహీరో రెండవ పుస్తకంగా ప్రోత్సాహక బహుమతికి ఎంపిక అయింది.జులై నెలలో హైదరాబాదులో జరిగే కార్యక్రమంలో పోతురాజు ఈ పురస్కారం అందుకోనున్నారు. సత్తుపల్లి విద్యార్థి పోతురాజు రచనకు రాష్ట్ర స్థాయి పురస్కారం లభించడం పట్ల సత్తుపల్లి శాసన సభ్యురాలు మట్టా రాగమయి దయానంద్ హర్షం వ్యక్తం చేసారు.పోతురాజుకు దక్కిన ఈ బహుమతి సత్తుమండలానికి దక్కిన గౌరంగా ఎమ్మెల్యే పేర్కొన్నారు.సత్తుపల్లి మండల విద్యాధికారి ఎన్.రాజేశ్వరరావు, సత్తుపల్లి ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్కే.సోందు,తెలుగు ఉపాధ్యాయిని రమాదేవి అభినందనలు తెలియచేసారు.ప్రస్తుతం పదో తరగతి వార్షిక పరీక్షలు రాస్తున్న ఆవుల పోతురాజు మాట్లాడుతూ తనకు ప్రోత్సాహక బహమతి లభించడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. భవిష్యత్తులో చదువుతో పాటు రచనా వ్యాసంగాన్ని కూడా కొనసాగిస్తానని తెలిపారు.

# కేంద్ర దర్యాప్తు సంస్థ పెట్టిన కేసును రద్దు చేయాలి

మద్దూర్, మండల్ ఏప్రిల్ 10 ప్రజా దర్బార్ మద్దూరు, కేంద్రంలో బిజెపి పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత దేశవ్యాప్తంగా ఎన్ఐఏ సంస్థ ప్రజాస్వామిక వాదులను, ప్రజల తరపున నిలబడి మాట్లాడే వాళ్ళని ప్రజల కోసం నిరంతరం పనిచేస్తున్న నాయకత్వాలను ఉపా చట్టాల కింద అక్రమ కేసులతో అనేక సంవత్సరాలుగా వేధించడం ప్రారంభించింది. నియంతృత్వ పోకడలతో మాట్లాడే స్వేచ్ఛని హరించడం నిరంతరంగా బిజెపి పార్టీ కొనసాగిస్తుంది .అందులో భాగంగానే పోటు రంగారావు పై అక్రమ కేసు పెట్టారు. రాష్ట్రంలో ఉన్న ప్రజాస్వామికవాదులు, పౌర సమాజం ,ప్రజలు తీవ్రంగా ఈ తప్పుడు కేసు పెట్టడాని ఖండించాలని పిలుపుస్తున్నాం. పోటు రంగారావు అన్నకు సమాజం మొత్తం అండగా నిలబడాలని పిలుపునిస్తున్నాం. కేంద్ర ప్రభుత్వం ఇలాంటి తప్పుడు చర్యలకు



పూనుకోవడాని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాం. ఎన్ఐఏ ఈ కేసును ఉపసంహరించాలని డిమాండ్ చేస్తున్నాం ఈ కార్యక్రమం లో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీ నాయకులు చెన్నారెడ్డి, నారాయణ, శ్రీహరి యాదవ, కొండ అంజి ,అంజి , వెంకటయ్య , తదితరులు పాల్గొన్నారు

# గట్టుప్పల్ మండలం ఏర్పాటు నా రాజీనామా పుణ్యమే




మునుగోడు ఫిబ్రవరి 10 (ప్రజా దర్బార్ ) గట్టుప్పల్ మండల కేంద్రంలో చేనేత రుణమాఫీ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో శుక్రవారం మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి పాల్గొన్నారు. అనంతరం ఏర్పాటుచేసిన సభలో ఆయన మాట్లాడుతూ నేతన్నల బీమా పథకం కింద 7 గురు వ్యక్తులకు 35 లక్షల విలువ చేసే చెక్కుల పంపిణీ చేశారు. చేనేత రుణమాఫీ పథకం కింద 141 మంది నేతన్నలకు 1 కోటి 10 లక్షల 75 వేల రూపాయల చెక్కులను ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి పంపిణీ చేశారు. నా చిన్ననాటి నుండి చేనేత కార్మికుల సమస్యలపై అవగాహన ఉంది. మా గ్రామంలో చేనేత వాళ్లతో కలిసిమెలిసి జీవించేవాళ్లం, టెక్నాలజీ పెరిగి మరమగ్గాలు వచ్చిన తర్వాత నేతన్నలకు కష్టాలు పెరిగాయి అని ఆయన అన్నారు. నాగరిక ప్రపంచంలో ప్రజల ఆత్మ గౌరవాన్ని నిలబెట్టిన ఘనత నేతన్నలదేఅని తెలిపారు. బట్టలు నేస్తున్న నేతన్నల జీవితాలు అంతంతమాత్రంగా ఉంటే.. అవి అమ్మి సొమ్ము చేసుకుంటున్నా వాళ్ళ జీవితాలు మాత్రం చాలా బాగున్నాయి. మరోమారు మీ సమస్యలపై అధ్యయనం చేసి ఒక నివేదిక తయారు చేసుకొని నేతన్నలను తీసుకొని ముఖ్యమంత్రి దగ్గరికి వెళ్తా పేదరికంలో ఉండి చేనేత వృత్తి పైన ఆధారపడి జీవిస్తున్న నేతన్నల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళి న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు.

# క్రికెట్ బెట్టింగ్ ఉచ్చులో అమాయకులు.. గుట్టురట్టు చేసిన టాస్క్‌ఫోర్స్

**-హనుమకొండలో నిషేధిత ఆన్‌లైన్ జూదం.. లక్షకు పైగా నగదు, 12 ఫోన్లు స్వాధీనం-ఇంటినే బెట్టింగ్ కేంద్రంగా మార్చిన నిర్వాహకుడు.. కటకటాల పాలైన 12 మంది పందెం రాయుళ్లు**




వరంగల్ నేర విభాగం(ప్రజాదర్బార్ ప్రతినిధి)10ఏప్రిల్: సులభంగా డబ్బు సంపాదించాలనే అత్యాశతో యువత, శ్రామికులు అడ్డదారులు తొక్కుతూ ఆన్‌లైన్ జూదం ఉచ్చులో పడుతున్నారు. తాజాగా హనుమకొండ పరిధిలోని గోపాల్‌పూర్ వేంకటేశ్వర కాలనీ కేంద్రంగా గుట్టుచప్పుడు కాకుండా సాగుతున్న భారీ ఆన్‌లైన్ క్రికెట్ బెట్టింగ్ దందాను కేయూసీ పోలీసులు, టాస్క్‌ఫోర్స్ సిబ్బంది సంయుక్తంగా రట్టు చేశారు. గోపాల్‌పూర్‌కు చెందిన గట్ల రాజేష్ అనే యువకుడు డ్రైవర్‌గా పనిచేస్తూ వచ్చే ఆదాయం సరిపోక, కక్కుర్తి పడి తన ఇంటినే జూద కేంద్రంగా మార్చేశాడు. ప్రభుత్వ నిషేధిత 'క్రిక్ 666 డాట్ లైవ్' వెబ్‌సైట్ ద్వారా పలువురిని ఆకర్షించి భారీ స్థాయిలో ఆన్‌లైన్ క్రికెట్ బెట్టింగ్ నిర్వహిస్తున్నాడు. దీనిపై పక్కా సమాచారం అందుకున్న టాస్క్‌ఫోర్స్, కేయూసీ పోలీసులు ఏప్రిల్ 9వ తేదీన రాజేష్ ఇంటిపై ఆకస్మిక దాడి చేశారు. ఆ సమయంలో అక్కడే ఉన్న కూలీలు, డ్రైవర్లు, రైతులు, ఆటో డ్రైవర్లు, ప్రైవేట్ ఉద్యోగులుగా పనిచేస్తున్న గర్నెపల్లి అరవింద్ కుమార్, చిట్ల రాజేష్, దేవర వినయ్ కుమార్, జెట్టబోయిన కుమార్, ముప్పారపు రాజేంద్ర ప్రసాద్, వంగ శివ కుమార్, గంగుల అనిల్, భాషయబోయిన శ్రీకాంత్, ఈర్ల విగ్నేష్, బురు మధుకర్, పులిగిళ్ళ రవీందర్ బాబు తదితర 11 మంది వ్యక్తులు తమ చరవాణులలో డబ్బులు పందెం కాస్తూ పోలీసులకు పట్టుబడ్డారు. ప్రధాన నిర్వాహకుడు రాజేష్‌తో కలుపుకుని మొత్తం 12 మంది నిందితులను అదుపులోకి తీసుకున్న పోలీసులు, వారి వద్ద నుంచి అక్షరాలా లక్షా ఆరు వేల రూపాయల నగదుతో పాటు 12 స్మార్ట్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. అడ్డదారిలో డబ్బు సంపాదించాలనే ఆశతో కాయకష్టం చేసుకునే సామాన్యులు సైతం ఇలాంటి సైబర్ వలలలో చిక్కుకుని జీవితాలను నాశనం చేసుకుంటున్నారని ఈ వ్యవహారం స్పష్టం చేస్తోంది. పట్టుబడిన నిందితులందరిపై కేసులు నమోదు చేసి తదుపరి దర్యాప్తు కోసం కేయూసీ పోలీసులకు అప్పగించారు. ఈ భారీ బెట్టింగ్ ముఠాను చాకచక్యంగా పట్టుకున్న టాస్క్‌ఫోర్స్ ఇన్‌స్పెక్టర్ రాజు, కేయూసీ ఇన్‌స్పెక్టర్ రవికుమార్, ఎస్సై నవీన్ కుమార్, ఆర్ఎస్సై భానుప్రకాష్, ఇతర పోలీస్ సిబ్బందిని వరంగల్ పోలీస్ కమిషనర్, టాస్క్‌ఫోర్స్ ఏసీపీ మధుసూదన్, హనుమకొండ ఏసీపీ నరసింహారావు ప్రత్యేకంగా అభినందించారు.

# నిబంధనలకు విరుద్ధంగా హైవే రోడ్డు ఫేస్‌లోనే ఇటుక బట్టీల దందా

**బంధనలకు విరుద్ధంగా హైవే రోడ్డు ఫేస్‌లోనే ఇటుక బట్టీల దందా- మఖ్తల్ ఇటుక మాఫియాపై మహా పోరాటం**

మక్తల్ ఏప్రిల్ 10 ప్రజాదర్బార్ :సమాచార హక్కు చట్టం ద్వారా దరఖాస్తు చేస్తే, తహశీల్దార్ కార్యాలయం 45 రోజులైనా సమాధానం ఇవ్వకపోవడం సిగ్గుచేటు.తక్షణమే జిల్లా కలెక్టర్ స్పందించి ఈ అక్రమ బట్టీలను సీజ్ చేయాలి మఖ్తల్ నియోజ కవర్గంలో ఇటుక మాఫియా అరాచకం -- అధికారుల మౌనం వెనుక రాజ కీయ నేతల వాటాలు! వాకిటి అంజనేయులు ముదిరాజ్ ప్రశ్నించు తున్నారు మఖ్తల్ నియోజకవర్గ పరిధిలో నిబంధనలను తుంగలో తొక్కి సాగుతున్న అక్రమ ఇటుక బట్టీల దందాపై ప్రభుత్వం వెంటనే విచారణ జరిపించాలి" అని జ్యోతిరావు పూలే బీసీ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు వాకిటి అంజనేయులు ముదిరాజ్ డిమాండ్ చేశారు. శుక్రవారం ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్‌లో ఆయన మాట్లాడుతూ అక్రమార్కుల తీరును ఎండగట్టారు. నేషనల్ హైవే రోడ్డు ఫేస్‌లోనే (=ఖ్మీ ఖీఎవ) బట్టీలు పెట్టి నిబంధనలకు విరుద్ధంగా పొగను వదులుతున్నారు. దీనివల్ల వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారు. అధికారులకు కనిపిస్తున్నా చర్యలు తీసుకోకపోవడం వెనుక పెద్ద ఎత్తున మామూళ్లు అందుతున్నాయని ఆరోపించారు. నివాస ప్రాంతాల మధ్య, కులాల మధ్య ఈ బట్టీలను ఏర్పాటు చేసి ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారు. ఆ బట్టీల నుండి వచ్చే తీవ్రమైన 'గాటు' వల్ల ఊపిరి అందక ప్రజలు నరకం చూస్తున్నారు. ముఖ్యంగా ఈ ఎండాకాలంలో ఆ వేడికి తోడు విషవాయువులు తోడవ్వడంతో జనం అనారోగ్యానికి గురవుతున్నారు. ఒక సర్వే నంబర్‌లో ఒక్క బట్టీకే అనుమతి ఉంటే, రాజకీయ పలుకుబడితో ఒకే యజమాని రెండు మూడు బట్టీలను నడుపుతున్నాడు. ఇది ప్రభుత్వ ఖజానాకు గండి కొట్టడమే కాకుండా, భూగర్భ జలాలను తోడేయడమే. వెంటనే అనుమతి లేని బట్టీల విద్యుత్ కనెక్షన్లు కట్ చేయాలి. త్వరలో చెరువుల మట్టి దోపిడీ రాత్రి పగలు తేడా లేకుండా చెరువుల నుండి వండ్రు మట్టిని అక్రమంగా తరలిస్తూ



ఇటుక మాఫియా చెరువులను గుల్ల చేస్తోంది. ఈ ఎండాకాలంలో భూమిని ఎడారిగా మార్చే ఈ ప్రయత్నాన్ని బీసీ సంఘం సహించదు. కార్మికులపై ఆధునిక బానిసత్వం, బట్టీల వద్ద పనిచేసే కార్మికులకు కనీస గృహ వసతి, మరుగుదొడ్లు, తాగునీరు లేవు. వారి పిల్లలకు విద్యా సౌకర్యాలు లేక బాలకార్మికులుగా మారుతున్నారు. లేబర్ అధికారులు కమీషన్ల కోసం కార్మిక చట్టాలను గాలికొదిలేశారు. =×× సమాచారం ఎందుకు ఇవ్వడం లేదు, ఈ అక్రమాలపై సమాచార హక్కు చట్టం (=××) ద్వారా దరఖాస్తు చేస్తే, తహశీల్దార్ కార్యాలయం 45 రోజులైనా సమాధానం ఇవ్వకపోవడం సిగ్గుచేటు. అక్రమాల్లో రెవెన్యూ అధికారుల భాగస్వామ్యం ఉంది కాబట్టే సమాచారాన్ని తొక్కిపెడుతున్నారు. డిమాండ్ చేస్తూ, అన్ని రాజకీయ పార్టీల నేతలు వాటాలు పంచుకుని ఈ దందాను నడిపిస్తున్నారు. తక్షణమే జిల్లా కలెక్టర్ గారు స్పందించి ఈ అక్రమ బట్టీలను సీజ్ చేయాలి. 48 గంటల్లోగా చర్యలు తీసుకోకపోతే, జ్యోతిరావు పూలే బీసీ సంఘం ఆధ్వర్యంలో బాధితులతో కలిసి హైవేపై రాస్తారోకో చేపడతాం. అవసరమైతే కలెక్టరేట్‌ను ముట్టడిస్తాం అని వాకిటి అంజనేయులు అన్నారు

# గద్వాల్ ఆర్టీసీ బస్టాండ్ లో త్రాగునీటి కోసం తండ్లాట



గద్వాల ఏప్రిల్ 10 ప్రజాదర్బార్: జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్‌పై అధికారులు కనీస పట్టింపు చూపడం లేదు. ప్రయాణికులకు కనీస సౌకర్యాలు కల్పించడంలో యాజమాన్యం విఫలమవుతోంది. ఈ బస్టాండ్ నుంచి ప్రతిరోజూ తెలంగాణలోని పలు పట్టణాలు, ఆంధ్రప్రదేశ్ లోని తిరుపతి, కర్నూల్, శ్రీశైలం, మంత్రాలయం, విజయవాడ, కర్ణాటక లోని రాయచూర్, బెంగుళూరు వంటి పట్టణాలకు ప్రయాణికులు రాకపోకలు సాగిస్తుంటారు. గద్వాల్ ఆర్టీసి ప్రాంగణాల్లో మరుగుదొడ్ల నిర్వహణ లేకున్నా..అదనపు రుసుము వసూలు చేస్తున్నా..కనీస తాగునీరు, పారిశుద్ధ్య నిర్వహణ లేకున్నా..దుకాణాల్లో అధిక ధరలకు అమ్ముతున్నా పట్టించుకున్న నాథుడే లేరు. ఆర్టీసి బస్టాండ్లపై అధికారుల పర్యవేక్షణ లేమి స్పష్టంగా కనిపిస్తోంది. గద్వాల్ ఆర్టీసీ బస్టాండ్‌లో తాగునీటి ఇబ్బందులు తీవ్రంగా ఉన్నాయి. చల్లని నీరు లేకపోగా కనీసం తాగడానికి నీటి సరఫరా కూడా సరిగా చేయడం లేదు. బస్టాండ్ ఆవరణలో ఏర్పాటు చేసిన ఆర్వో ప్లాంట్ అలంకార ప్రాయంగా మారింది. ప్రయాణికుల కోసం ఏర్పాటు చేసిన ఫిల్టర్ వాటర్ ఫ్రిడ్జి గత కొంతకాలంగా మరమ్మతులు నోచుకోలేదు. ఆర్టీసి అధికారుల పర్యవేక్షణ కొరవడిందని చెప్పకోవచ్చు. మండుతున్న ఎండలకు గొంతు ఎండుతోందని త్రాగు నీటి సౌకర్యం లేకపోవడంతో త్రాగునీళ్లు కొన్నేపరిస్థితి నెలకొందని ప్రయాణికులు ఆవేధన చెందుతున్నారు. దీనికి తోడు బస్టాండ్ లో ప్యాన్ సౌకర్యాలు లేక ఉక్కపోతకు గురై ప్రయాణికులు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. గద్వాల ఆర్టీసి అధికారులు స్పందించి బస్టాండ్ లో కనీస సౌకర్యాలు కల్పించాలని ప్రయాణికులు విజ్ఞప్తి చేస్తున్నారు.

## పాఠశాల ఆకస్మిక తనిఖీ చేసిన డిఇఓ.



ధరూరు ఏప్రిల్ 10 (ప్రజా దర్బార్): విజయలక్ష్మి జిల్లా విద్యాశాఖ అధికారిణి జోగులాంబ గద్వాల ఎంపీపీ ఎస్ ధరూర్ పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేయడం జరిగింది. టీచర్స్ హాజరునుపరి శీలించడ మైనది. మరియు ఎస్సే 2పరీక్షల నిర్వహ ణను 2 వ తరగతి, 4 వ తరగతి విద్యార్థులచే నేటి పరీక్ష ఇంగ్లీష్ ప్రశ్న పత్రం చదివించి, జవాబులు రాబ ట్టడం జరిగింది. మరియు బ్లాక్ బోర్డు పై విద్యార్థులచే వ్రాయించడం జరిగింది. ఇంగ్లీష్ పదాలకు తెలుగు అర్థాలు రాబట్టడం జరిగింది. డీఈవో పాఠశాలను సందర్శించినందుకు పాఠశాల విద్యార్థులు ఉపాధ్యాయ బృందం హృదయ పూర్వక ధన్యవాదములు తెలియజే యుచున్నాము. డిఇఓతో నరసింహులు కూడ వు న్నారు.

## బోరు బావిని ప్రారంభించిన ఎమ్మెల్యే



మునుగోడు ఫిబ్రవరి 10 (ప్రజా దర్బార్) మునుగోడు పట్టణంలోని లక్ష్మీదేవి గూడెం కాలనీవాసులు నీటి ఎద్దడితో ఇబ్బంది పడుతుండగా నీటి ఎద్దడిని నివారించడానికి గ్రామపంచాయతీ నిధులతో వేసిన బోరుబావిని మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి శుక్రవారం ప్రారంభించారు. అనంతరం లక్ష్మీదేవి గూడెం లో ఉన్న ఆంజనేయస్వామి గుడి సందర్శించి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మునుగోడు సర్పంచ్ పాలకూరి రమాదేవి నరసింహ గౌడ్, వార్డు మెంబర్లు, మాజీ సర్పంచులు మిరియాల వెంకన్న, జాల వెంకన్న, మాజీ జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పాల్వాయి జితేందర్ రెడ్డి, మండల కాంగ్రెస్ నాయకులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామంలో నీటి సమస్య తీరడంతో ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## చౌదా క్రికెట్ లీగ్ సీజన్ 5' పోస్టర్ల ఆవిష్కరణ



అయిజ ఏప్రిల్ 10, (ప్రజా దర్బార్): అయిజ పట్టణంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే డాక్టర్ ఎస్.ఏ. సంపత్ కుమార్ ఆశీస్సులతో, 4వ వార్డ్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ డి. జ్యోతి ప్రత్యేక సహకారంతో ఏర్పాటు చేసిన "చౌదా క్రికెట్ లీగ్ (జజూ) సీజన్ 5" క్రికెట్ టోర్నమెంట్ వాల్ పోస్టర్లను నాయకులు ఘనంగా విడుదల చేశారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి షేక్షావలి ఆచారి, సింగిల్ విండో అధ్యక్షుడు మధుసూదన్ రెడ్డి, మరియు 4వ వార్డ్ ఇన్చార్జ్ జ్యోతి ముఖ్య అతిథులుగా హాజరై పోస్టర్లను ఆవిష్కరించారు.

## ఈవీఎం గోదామును తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్..




ప్రజాదర్బార్ ఆదిలాబాద్ ప్రతినిధి ఏప్రిల్ 10: స్థానిక శాంతినగర్ లోని ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల (జుఎవీ) భద్రతా కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ రాజర్షి షా శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రతి నెల నిర్వహించే సాధారణ తనిఖీల్లో భాగంగా ఆయన గోదామును సందర్శించి, యంత్రాల భద్రతను, నిల్వ గదుల స్థితిగతులను క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా గోదాముకు వేసిన సీళ్లను, రిజిస్టర్లను తనిఖీ చేసిన కలెక్టర్.. భద్రతా ఏర్పాట్లపై సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ.. కేంద్ర ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం ఈవీఎంల భద్రత విషయంలో ఎటువంటి రాజీ పడకూడదని అధికారులను ఆదేశించారు. గోదాం పరిసరాల్లో నిరంతరం పహారా ఉండాలని, అగ్నిమాపక పరికరాలు అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు. వర్షం కారణంగా తేమ చేరకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, లోపల ఉన్న యంత్రాల రికార్డులను ఎప్పటికప్పుడు అప్డేట్ చేయాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ అధికారులు, ఎన్నికల విభాగం సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ఆడపిల్ల పుడుతుందనే నెపంతో

# భార్య, ఇద్దరు కూతుళ్ల దారుణ హత్య

### -స్విమ్మింగ్ పూల్ హత్యల మిస్టరీ ఛేదన.. కటకటాల్లో కసాయి భర్త- అబార్షన్లు, అక్రమ సంబంధం మోజులో కన్న పేగును బలితీసుకున్న కిరాతకుడు




వరంగల్ నేర విభాగం(ప్రజాదర్బార్ ప్రతినిధి)10ఏప్రిల్: వరంగల్ జిల్లా పున్నెలు గ్రామానికి చెందిన అజారుద్దీన్ ఆడపిల్ల పుడుతుందనే అపనమ్మకంతో పాటు మరో మైనర్ బాలికపై మోజుతో గర్భవతి అయిన తన భార్య ఫరహాత్, ఇద్దరు కూతుళ్లు హుమేరా, ఆయేషాలను స్విమ్మింగ్ పూల్‌లో ముంచి దారుణంగా హత్య చేసిన కేసును పోలీసులు ఛేదించారు. మగ పిల్లాడు కావాలనే కోరికతో కుటుంబ సభ్యులు, కొందరు వైద్య సిబ్బంది సహకారంతో గతంలోనే రెండుసార్లు లింగ నిర్ధారణ పరీక్షలు చేయించి భార్యకు అబార్షన్లు చేయించిన అజారుద్దీన్.. తాను వలచిన మైనర్ బాలిక వివాహానికి నిరాకరించడంతో భార్య, పిల్లలను అడ్డుతొలగించుకునేందుకు పక్కా ప్రణాళిక రచించాడు. ఈ నెల 1వ తేదీ రాత్రి ఐస్‌క్రీమ్ తినిపిస్తానని చెప్పి వారిని స్విమ్మింగ్ పూల్ వద్దకు తీసుకెళ్లి, విద్యుత్ సరఫరా, సీసీ కెమెరాలు నిలిపివేసి నీటిలో ముంచి హతమార్చాడు. అనంతరం ప్రమాదవశాత్తు నీటిలో పడి చనిపోయారని నమ్మించే ప్రయత్నం చేయగా, మృతురాలి తల్లిదండ్రుల ఫిర్యాదుతో సాంకేతిక ఆధారాలతో విచారణ చేపట్టిన పోలీసులు అసలు నిజాన్ని వెలికితీశారు. ఈ దారుణానికి ప్రత్యక్షంగా, పరోక్షంగా సహకరించిన అజారుద్దీన్ కుటుంబ సభ్యులు, లింగ నిర్ధారణ పరీక్షలు, అబార్షన్లకు సహకరించిన ల్యాబ్ టెక్నీషియన్, ఆర్ఎంపీ, నర్సులతో కలిపి మొత్తం తొమ్మిది మందిని పోలీసులు అరెస్టు చేయగా, కీలక పాత్ర పోషించిన వైద్యులు పూర్ణిమ, రవళి ప్రస్తుతం పరారీలో ఉన్నారని వరంగల్ పోలీస్ కమిషనర్ వెల్లడిస్తూ, కేసును త్వరితగతిన ఛేదించిన పోలీస్ అధికారులను అభినందించారు.

## బొక్కల తండా ప్రాథమిక పాఠశాల లో

# ఘనంగా స్కూల్ డే సెలబ్రేషన్

### ముఖ్యఅతిథిగా పాల్గొన్నా మండల విద్యాశాఖ అధికారి జయరాజు



కారేపల్లి, ప్రజాదర్బార్ ఎప్రిల్ 10 సింగరేణి మండలం బొక్కల తండా గ్రామం లోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల లో శుక్రవారం మండల విద్యాశాఖ అధికారి జయరాజు ఆధ్వర్యంలో ఘనంగా స్కూల్ డే కార్యక్రమం నిర్వహించారు.. ఈ కార్యక్రమానికి స్కూల్ ప్రధానోపాధ్యాయులు వాంకుడోత్ విజయలక్ష్మి స్కూల్ డే సెలబ్రేషన్ ఐదవ తరగతి విద్యార్థుల వీడ్కోలు సమావేశం నిర్వహించారు..ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా సింగరేణి మండల విద్యాశాఖ అధికారి జయరాజు హాజరైయ్యారు..ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాణ్యమైన విద్య బోధన ప్రభుత్వ పాఠశాలలోనే ఉంటుందని, ప్రభుత్వ పాఠశాలలో సకల సౌకర్యాలు ఉంటాయని, గ్రామంలో ఉన్న విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలలోనే చేరే విధంగా గ్రామ సర్పంచ్, పాఠశాల చైర్మన్, తల్లిదండ్రులు కృషి చేయాలన్నారు.రాబోయే విద్య సంవత్సరం 2026-27 లో 21 రకాల వస్తువులతో విద్యార్థులకు కిట్ ప్రభుత్వం అందిస్తుందని, అల్పాహారం కూడా ఉంటుందని తెలిపారు. అనంతరం విద్యార్థులు ఆటపాటలతో సాంస్కృతిక కార్యక్రమాలలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బొక్కల తండా గ్రామపంచాయతీ సర్పంచ్ శ్రీ వాంకుడోత్ హనుమంతరావు ,కోమట్ల గూడెం కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు శ్రీమతి శారద, పాఠశాల ఉపాధ్యాయులు వాంకుడోత్ మంగీలాల్, రజిని కుమారి, సుక్రు, ఎమ్మార్సీ సిబ్బంది, వాంకుడుత్ మోతిలాల్, భూక్య విజయకుమార్, సి ఆర్ పి పరమేష్, రాములు గ్రామ పెద్దలు పాల్గొన్నారు..

## బాలకవి పోతురాజుకు

# శ్రీచంద్ర పదివేల రూపాయల సహాయం



సత్తుపల్లి ఏప్రిల్ 10 ప్రజాదర్బార్ న్యూస్ పేదరికంలో పుట్టినప్పటికి తన సృజనాత్మకతతో 'నాన్నే నాహీరో' కథల పుస్తకాన్ని రాసిన బాలకవి సత్తుపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థి ఆవుల పోతురాజు కు శ్రీవిద్యా నికేతన్ వ్యవస్థాపకులు,ఎన్నారై శ్రీచంద్ర అమెరికా నుండి పదివేల రూపాయల ఆర్థిక సహాయం అందజేసారు. గురువారం రాత్రి సత్తుపల్లి శ్రీవిద్యా నికేతన్ పాఠశాలలో జరిగిన యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ నరసింహస్వామి ఆలయ ఈఓ జమలాపురం భవానీ శంకర్ అభినందన కార్యక్రమంలో ఈ ఆర్థిక సహాయాన్ని భవానీ శంకర్ అందచేసారు.ఐఏఎస్ గా పదోన్నతి పొందిన భవాని శంకర్ తొలిసారిగా సత్తుపల్లి వచ్చిన సందర్భంగా సత్తుపల్లి లో అభినందన కార్యక్రమం నిర్వహించారు.జి.సత్యనారాయణ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో భవానీ శంకర్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ చదువుతో పాటు మానసిక వికాసాన్ని పెంచుకోవాలని చెబుతూ పలు సూచనలు చేసారు.ఉన్నదానితో సంతృప్తి పడకుండా ఉన్నత స్థానానికి ఎదగాలని హితవు చెప్పారు. సత్తుపల్లి మండల విద్యాధికారి రాజేశ్వరరావు మాట్లాడుతూ డిప్యూటీ తహశీల్దారు స్థాయి నుండి ఐఏఎస్ స్థాయికి ఎదిగిన భవానీ శంకర్ నేటి తరానికి మార్గదర్శిగా నిలిచారని అన్నారు.ఈ సందర్భంగా భవానీ శంకర్ ను సత్కరించారు. కార్యక్రమంలో విశ్రాంత డి.యి.దాసరి వెంకటరామిరెడ్డి, ప్రైవేటు విద్యా సంస్థల జిల్లా నాయకులు నాయుడు వెంకటేశ్వరరావు, పసుపులేటి నాగేశ్వరరావు,బెజవాడ శ్రీనివాసరావు,చీకటి శ్రీనివాసరావు,పాఠశాల నిర్వాహకులు రాంబాబు, గార్లపాటి-బొల్లేపల్లి ట్రస్ట్ నిర్వాహకులు రామకృష్ణ, మధుసూదన రాజు,విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ వైద్యంతోనే సంపూర్ణ ఆరోగ్యం: జిల్లా కలెక్టర్




ప్రజాదర్బార్ ఆదిలాబాద్ ప్రతినిధి ఏప్రిల్ 10: ప్రజలు ప్రైవేట్ ఆసుపత్రులకు వెళ్లి ఆర్థికంగా నష్టపోకుండా, ప్రభుత్వ ఆసుపత్రుల్లో అందుబాటులో ఉన్న మెరుగైన వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా పిలుపునిచ్చారు. శుక్రవారం పట్టణంలోని హమాలీవాడ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (యూపీహెచ్‌సీ)లో హోమియోపతి వైద్య పితామహుడు డాక్టర్ శామ్యూల్ హనీమన్ 271వ జయంతిని పురస్కరించుకుని 'ప్రపంచ హోమియోపతి దినోత్సవ' వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కలెక్టర్, జ్యోతి ప్రజ్వలన చేసి వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ఆయుష్ వైద్య విధానాలైన హోమియోపతి, ఆయుర్వేదం, యునానీ, యోగా ద్వారా దీర్ఘకాలిక వ్యాధులకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని పేర్కొన్నారు. ముఖ్యంగా ఎలోపతి మందుల వల్ల దుష్ప్రభావాలు ఎదుర్కొనే వారికి హోమియోపతి ఒక అద్భుతమైన ప్రత్యామ్నాయమని ఆయన వివరించారు. ఈ వైద్యంపై తనకున్న నమ్మకాన్ని పంచుకుంటూ, తన వ్యక్తిగత అనుభవాన్ని గుర్తుచేసుకున్నారు. గర్భిణీ స్త్రీల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, రిమ్స్‌లో అందుబాటులో ఉన్న టిఫా స్కాన్, రెగ్యులర్ చెకప్‌లను వినియోగించుకోవడం ద్వారా ఆరోగ్యవంతమైన శిశువుల జననానికి బాటలు వేయవచ్చని కలెక్టర్ సూచించారు. పెరుగుతున్న ఎండల తీవ్రత దృష్ట్యా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, మధ్యాహ్నం 12 గంటల నుండి 3 గంటల వరకు అత్యవసరమైతే తప్ప బయటకు రావద్దని కోరారు. డీహైడ్రేషన్ బారిన పడకుండా ఓఆర్ఎస్ ద్రావణాన్ని అందుబాటులో ఉంచుకోవాలని హితవు పలికారు. ప్రభుత్వ దవాఖానాలు, బస్తీ దవాఖానాల ద్వారా అందుతున్న ఉచిత సేవలను ప్రతి ఒక్కరూ అందిపుచ్చుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బండారి అనూష, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. నరేందర్ రాథోడ్, వైద్యులు, అధికారులు పాల్గొన్నారు.

## జిల్లా అదనపు కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన ఈ. వెంకట చారి

వికారాబాద్ జిల్లాప్రతినిధి, ఏప్రిల్10(ప్రజాదర్బార్) జిల్లాకు నియమితులైన రెవిన్యూ అదనపు కలెక్టర్ ఇ. వెంకటాచారి పదవీ బాధ్యతలను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ గారిని మర్యాదపూర్వకంగా కలుసుకుని బాధ్యతలు స్వీకరించారు.


తెలంగాణ రాజ పత్రం
The Telangana Gazette
PART- 1 EXTRAORDINARY PUBLISHED BY AUTHORITY
District Gazette No.A3/31/2026 Dated: 08.04.2026

తెలంగాణ ప్రభుత్వము
భూసేకరణ అధికారి మరియు సబ్ కలెక్టర్, కల్లూరు వారి
ప్రాథమిక ప్రకటన
ఫారం-6

భూసేకరణ పునరుపాధి కల్పనలో పారదర్శకత మరియు హేతుబద్ధమైన పరిహారాన్ని పొందే హక్కు చట్టం-2013 (కేంద్ర చట్టం 30/2013) యొక్క సెక్షన్ 11(1) మరియు సబ్ రూల్ (1) ఆఫ్ రూల్ (19) అనుసరించి

కలెక్టర్, ఖమ్మం ఫైల్ ఆర్‌సి నెం.జి1/76169/2024 తేది: 07-04-2026
ఎల్ఏఒ/ సబ్-కలెక్టర్, కల్లూరు ఫైల్ ఆర్‌సి. నెం.ఎ/1119/2025 తేది: 30-03-2026

తెలంగాణ ప్రభుత్వం / జిల్లా కలెక్టర్, ఖమ్మం గారు దిగువ నిర్దిష్టపరిచిన ఖమ్మం జిల్లాలోని పెనుబల్లి మండలములోని భావనపాలెం గ్రామములో ఉన్న భూమి సుమారు విస్తీర్ణము ఎ. 12.31 1/2 గుం. నిమిత్తం అనగా SRLIP (సీతారామ లిఫ్ట్ నీటి పారుదల ప్రాజెక్టు) కొరకు ఈ దిగువ చూపిన భూమి అవసరము అయి ఉన్నందున భావించనైనది.

RFCTLA & R&R (తెలంగాణ సవరణ), 2016 (చట్టం నెం. 21 2017)లో III.ఎ లోని సెక్షన్ 10ఎ(బి) ద్వారా అందించబడిన అధికారాలను అమలు చేస్తూ, తెలంగాణ ప్రభుత్వం G.O.Ms. No. 38 నీటి పారుదల & CAD (LA R&R/A2), తేది 30.06.2017, భూసేకరణ, పునరావాసం మరియు పునరుపాధి చట్టం, 2013లో న్యాయమైన పరిహారం పారదర్శకత హక్కు యొక్క అధ్యాయం II మరియు III యొక్క నిబంధనల దరఖాస్తు నుండి సీత రామ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ మినహాయింపు ఇవ్వబడింది.

కావున ఖమ్మం జిల్లాలోని పెనుబల్లి మండలంలోని భావనపాలెం గ్రామములో ఉన్న భూమి సుమారు ఎ. 12.31 1/2 గుం.గల భూమి యొక్క వివరములు, ఈ క్రింద చూపిన వారి నుండి భూసేకరణ నిమిత్తం, ప్రాథమిక ప్రకటన జారీ చేయనైనది.

షెడ్యూలు
గ్రామము:భావనపాలెం మండలము: పెనుబల్లి జిల్లా: ఖమ్మం

| క్ర. సం | సర్వే నెం. | భూమి వర్గీకరణ | భూమి రకం | భూసేకరణ విస్తీర్ణం | ఆసక్తిదారుని పేరు మరియు చిరునామా | హద్దులు తూర్పు | పడమర | ఉత్తరం | దక్షిణం | చెట్లు మరియు కట్టడములు |
|---|---|---|---|---|---|---|---|---|---|---|
| 1 | 27/1/2 | పట్టా | మెట్ట | 0.07 3/4 | రమాదేవి భర్త శ్రీను | 86 | 27/1 | 27/1 | 26 | నీమ్-02 |
| 2 | 27/1/2 | పట్టా | మెట్ట | 0.07 | రొంట లాలయ్య తండ్రి కోటయ్య | 86 | 27/1 | 27/1 | 26 | |
| 3 | 27/1/2 | పట్టా | మెట్ట | 0.17 3/4 | వేముల రాం బాబు తండ్రి సాంబయ్య | 86 | 27/1 | 27/1 | 26 | మామిడి- |
| 4 | 27/1/2 | పట్టా | మెట్ట | 0.16 1/2 | బోయినపల్లి సత్యం బాబు తండ్రి తిరుపతయ్య | 86 | 27/1 | 27/1 | 26 | యూకలిప్టస్-700 |
| 5 | 27/1/2 | పట్టా | మెట్ట | 0.10 1/2 | చెలికాని ప్రసాద్ తండ్రి వెంకటేశ్వరరావు | 86 | 27/1 | 27/1 | 26 | |
| 6 | 27/1/2 | పట్టా | మెట్ట | 0.21 | ఎమ్మడియన్ సాంబయ్య తండ్రి నారాయణరావు | 86 | 27/1 | 27/1 | 26 | యూకలిప్టస్-600 |
| 7 | 27/1/2 | పట్టా | మెట్ట | 0.09 1/2 | ఎమ్మడియన్ ప్రభాకర్‌రావు తండ్రి నారాయణ రావు | 86 | 27/1 | 27/1 | 26 | యూకలిప్టస్-400 |
| | మొత్తం | | | 2-10 | | | | | | |
| 8 | 26/2 | పట్టా | మెట్ట | 0.34 1/2 | ఎమ్మడియన్ ప్రభాకర్‌రావు తండ్రి నారాయణ రావు | 26/1 | 26/1 | 27 | 25 | యూకలిప్టస్-920 |
| 9 | 26/2 | పట్టా | మెట్ట | 0.15 1/4 | తోటపురి శ్రీహరి తండ్రి గురవయ్య | 26/1 | 26/1 | 27 | 25 | |
| 10 | 26/2 | పట్టా | మెట్ట | 0.12 1/4 | చెలికాని ప్రసాద్ తండ్రి వెంకటేశ్వరరావు | 26/1 | 26/1 | 27 | 25 | బోర్‌వెల్-1, పైప్‌లైన్-1 |
| | మొత్తం | | | 1-22 | | | | | | |
| 11 | 25/2 | పట్టా | మెట్ట | 0.12 | జోగి కృష్ణయ్య తండ్రి మల్లయ్య | 25/1 | 25/1 | 26 | 24 | |
| 12 | 25/2 | పట్టా | మెట్ట | 0.02 1/2 | ముల్లగిరి కాంతా రావు తండ్రి రాములు | 25/1 | 25/1 | 26 | 24 | |
| 13 | 25/2 | పట్టా | మెట్ట | 0.08 | రొంట కృష్ణబాబు తండ్రి లాలయ్య | 25/1 | 25/1 | 26 | 24 | |
| 14 | 25/2 | పట్టా | మెట్ట | 0.02 1/2 | ముల్లగిరి కాంతా రావు తండ్రి రాములు | 25/1 | 25/1 | 26 | 24 | |
| 15 | 25/2 | పట్టా | మెట్ట | 0.11 | రొంట లాలయ్య తండ్రి కోటయ్య | 25/1 | 25/1 | 26 | 24 | |
| 16 | 25/2 | పట్టా | మెట్ట | 0.01 | బాల్దా విజయ లక్ష్మి భర్త వెంకటేశ్వరరావు | 25/1 | 25/1 | 26 | 24 | |
| | మొత్తం | | | 0-37 | | | | | | |
| 17 | 24/2 | పట్టా | మెట్ట | 0.00 1/4 | బాల్దా విజయ లక్ష్మి భర్త వెంకటేశ్వరరావు | 24/1 | 24/1 | 25 | 25 | |
| 18 | 24/2 | పట్టా | మెట్ట | 0.18 | బన్నె లింగయ్య తండ్రి వెంకటేశం | 24/1 | 24/1 | 25 | 23 | |
| 19 | 24/2 | పట్టా | మెట్ట | 0.02 3/4 | బాల్దా విజయ లక్ష్మి భర్త వెంకటేశ్వరరావు | 24/1 | 24/1 | 25 | 23 | |
| | మొత్తం | | | 0-21 | | | | | | |
| 20 | 11/2 | పట్టా | మెట్ట | 0.12 1/2 | ఏనుగంటి నిర్మల దేవి భర్త వెంకట పార్ధ సారధిరావు | 10 | గ్రామ సరిహద్దు | 11/1 | 183 | యూకలిప్టస్-300 |
| | మొత్తం | | | 0-12 1/2 | | | | | | |
| 21 | 183/2 | పట్టా | మెట్ట | 2.03 3/4 | ఏనుగంటి నిర్మల దేవి భర్త వెంకట పార్ధ సారధిరావు | 183/1 | 183/1 | 183/1 | 182 | ఆయిల్ పామ్-180 మామిడి-4 |
| 22 | 183/2 | పట్టా | మెట్ట | 0.01 1/4 | చెలికాని ప్రసాద్ తండ్రి వెంకటేశ్వరరావు | 183/1 | 183/1 | 183/1 | 182 | బోర్‌వెల్-2, టీక్-30 |
| | మొత్తం | | | 2-05 | | | | | | |
| 23 | 184/2 | పట్టా | మెట్ట | 0.32 1/2 | ఏనుగంటి నిర్మల దేవి భర్త వెంకట పార్ధ సారధిరావు | 186 | 184/1 | 184/1 | 184/1 | యూకలిప్టస్-75 |
| 24 | 184/2 | పట్టా | మెట్ట | 0.37 1/2 | చెలికాని ప్రసాద్ తండ్రి వెంకటేశ్వరరావు | 186 | 184/1 | 184/1 | 184/1 | ఆయిల్ పామ్-80 |
| | మొత్తం | | | 1-30 | | | | | | |
| 25 | 182/2 | ప్రభూ | మెట్ట | 0.38 1/2 | చెలికాని ప్రసాద్ తండ్రి వెంకటేశ్వరరావు | 182/1 | గ్రామ సరిహద్దు | 182/1 | గ్రామ సరిహద్దు | మామిడి-205 |
| | మొత్తం | | | 0-38 1/2 | | | | | | |
| 26 | 182/3 | ప్రభూ | మెట్ట | 0.19 1/2 | మయర బీరయ్య తండ్రి నాగులు | 182/1 | గ్రామ సరిహద్దు | 182/1 | గ్రామ సరిహద్దు | బోర్‌వెల్-2 దిరిశెన-1 టీక్-7 |
| | మొత్తం | | | 0-19 1/2 | | | | | | |
| 27 | 181/2 | పట్టా | మెట్ట | 1.21 | చెలికాని ప్రసాద్ తండ్రి వెంకటేశ్వరరావు | 181/1 | 181/1 | 181/1 | 182 | |
| 28 | 181/2 | పట్టా | మెట్ట | 0.10 | గవర్నమెంట్ ల్యాండ్ | 181/1 | 181/1 | 181/1 | 182 | |
| 29 | 181/2 | పట్టా | మెట్ట | 0.03 | డొంక | 181/1 | 181/1 | 181/1 | 182 | |
| 30 | 181/2 | పట్టా | మెట్ట | 0.02 | మయర బీరయ్య తండ్రి నాగులు | 181/1 | 181/1 | 181/1 | 182 | నార వేప-3, తాటి-10, నీమ్-8,మామిడి-1 సిందుగ-1, యూకలిప్టస్-800 |
| | మొత్తం | | | 1-36 | | | | | | |
| | మొత్తం | | | 12.31 1/2 | | | | | | |

ఇట్టి ప్రకటన భూసేకరణ పునరుపాధి, పునరావాస కల్పనకు పారదర్శకత మరియు హేతుబద్ధమైన పరిహారాన్ని పొందే హక్కు (తెలంగాణ సవరణ) చట్టం 2016 (చట్టం నెం. 21/2017) ద్వారా సవరించబడిన భూసేకరణ పునరుపాధి, పునరావాస కల్పనకు పారదర్శకత మరియు హేతుబద్ధమైన పరిహారాన్ని పొందే హక్కు చట్టం 2013 (కేంద్ర చట్టం 30/2013), సెక్షన్ 11(1) ప్రకారం సంబంధిత భూ యజమానులకు నోటిఫికేషన్ జారీ చేయనైనది.

భూమి యొక్క ప్లాన్ మరియు వివరములు జిల్లా కలెక్టర్, ఖమ్మం మరియు భూసేకరణ అధికారి మరియు ఉప కలెక్టరు, కల్లూరు వారి కార్యాలయములో ఉంచనైనది. సంబంధిత వ్యక్తులు ఏదైన పని దినములలో కార్యాలయ వేళలో తనిఖీ చేసుకొనవచ్చును. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వము / జిల్లా కలెక్టర్, ఖమ్మం వారు, భూసేకరణ అధికారి మరియు ఉప కలెక్టరు, కల్లూరు వారిని మరియు సిబ్బందికి ఇట్టి భూసేకరణకు సంబంధించిన సెక్షన్ -12 ప్రకారం పైన తెలిపిన భూములలో ఏదైన ప్రదేశములో ప్రవేశించి సర్వే భూమి కొలతలు తీసుకొనుటకు మరియు ఇత్యాది పనులు చేపట్టడానికి అనుమతించనైనది.

సెక్షన్ 11(4) ప్రకారం భూసేకరణకు ప్రతిపాదించబడిన భూమి విషయములో జిల్లా కలెక్టర్, ఖమ్మం గారి అనుమతి లేకుండా ప్రాథమిక ప్రకటన జారీ చేసిన తేదీ నుండి ఆ ప్రకటనలో ఉదహరించబడిన భూములకు సంబంధించి ఎవరు ఎటువంటి కొనుగోలు/ అమ్మకాలు / తాకట్లకు మొదలగు చర్యలు చేపట్టరాదు.

భూసేకరణ విషయములో సంబంధించిన భూ యజమానులు ఏదైన అభ్యంతరములున్న యెడల చట్టంలోని సెక్షన్-(15) ప్రకారం, జిల్లా కలెక్టర్, ఖమ్మం / భూసేకరణ అధికారి, మరియు రెవిన్యూ డివిజనల్ అధికారి, కల్లూరు గార్లకు ఇట్టి ప్రకటన జారీ చేసిన (6) దినముల లోపల వారి అభ్యంతరములు లిఖిత పూర్వకముగా తెలియజేయవలసి యున్నది.

సం/- సబ్ కలెక్టర్ కల్లూరు
సం/- అదనపు కలెక్టర్, ఖమ్మం జిల్లా
సం/- కలెక్టర్ ఖమ్మం జిల్లా

DIPR RO.No.45/LA/PP/Advt/Pub/2026-27

ప్రజాదర్బార్
తెలుగు దినపత్రిక
Saturday, April, 11, 2026

## , కళ్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి.

ఆమనగల్ ప్రతినిధి ఏప్రిల్ 10 ప్రజా దర్బార్.ఆమనగల్ మండలంలో వివాహము అయినటువంటి ఆడపడుచుల తల్లులకు కళ్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ బీదవారికి వివాహానికి లక్ష 116 రూపాయలను చెక్కులను పంపిణీ చేశామని కాంగ్రెస్ ప్రభుత్వం అనుకున్న ప్రకారం గా ఆడపడుచులకు పంపిణీ చేయడం జరుగుతుందని పంపిణీ చేయడం జరిగినది 30 మందికి చెక్కులు పంపిణీ చేయడం జరిగినది బాలాజీ సింగ్ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పత్య నాయక్ మార్కెట్ వైస్ చైర్మన్ గూడూరు భాస్కర్ రెడ్డి మార్కెట్ చైర్మన్ యాట గీత మున్సిపల్ వైస్ చైర్మన్ మున్సిపల్ వైస్ చైర్మన్ గీత కాంగ్రెస్ నాయకులు గుర్రం కేశవులు విజయ్ బాబా మానయ్య కాంగ్రెస్ మండల అధ్యక్షులు జగన్ తాసిల్దార్ మహమ్మద్ ఖాద్రి ఎమ్మార్ఐ సంపత్ కుమార్ జిపిఓలు శివకుమార్ శంకరయ్య పాల్గొన్నారు

## కల్తీ కల్లు విక్రయాలపై బీఆర్ఎస్ కౌన్సిలర్ల ఫిర్యాదు

పరిగి,ఏప్రిల్ 10 (ప్రజాదర్బార్) వికారాబాద్ జిల్లా పరిగి మున్సిపల్ పరిధిలో నిబంధనలకు విరుద్ధంగా కల్తీ కల్లు విక్రయాలు జరుగుతున్నాయని బీఆర్ఎస్ కౌన్సిలర్లు ఆరోపిస్తూ శుక్రవారం ఆబ్కారీ అధికారులకు వినతి పత్రాన్ని అందజేశారు .ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్లు మీదిగడ్డ శ్రీనివాస్,వారాల రవి, నరేష్ యాదవ్,ఆనెం ఆంజనేయులు మాట్లాడుతూ పరిగి పట్టణంలో విచ్చలవిడిగా కల్తీ కల్లు విక్రయాలు జరుగుతున్నాయని దీంతో వల్ల ప్రజల ఆరోగ్యం తీవ్ర ప్రమాదంలో పడుతోందని వారు ఆందోళన వ్యక్తం చేశారు. అక్రమ విక్రయాలు నిర్వహిస్తున్న వారిపై అధికారులు తక్షణమే దాడులు నిర్వహించి వారి పై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.

# భూపాలపల్లి మున్సిపాలిటీలో ముసలం..!

### -- స్మశాన వాటిక అభివృద్ధి పేరుతో చైర్మన్ కౌన్సిలర్లకు మధ్య విభేదాలు. -- అధికార పార్టీ లో గందరగోళం. - - కౌన్సిలర్ల చైర్మన్ మధ్య విభేదాలపై స్పందించని ఎమ్మెల్యే. -- తారస్థాయికి చేరుతున్న అంతర్గత విభేదాలు.



భూపాలపల్లి ప్రజాదర్బర్ ప్రతినిధి ఏప్రిల్ 10. భూపాలపల్లి మున్సిపాలిటీ పాలక వర్గంలో ముసలమ్మ ఏర్పడుతుంది. భూపాలపల్లి మున్సిపాలిటీ అధికార కాంగ్రెస్ పార్టీ ప్రధాన కౌన్సిలర్లు గెలిచి చైర్మన్ వైస్ చైర్మన్ స్థానాలను దక్కించుకుంది పాలకవర్గం ఏర్పడిన కొంత కాలంలోనే చైర్మన్ కౌన్సిలర్ల మధ్య విభేదాలు ఏర్పడుతున్నాయి ఈ క్రమంలోనే మున్సిపాలిటీ సమావేశాల సైతం గతంలో జరిగిన లెక్కలు అభివృద్ధి పనులపై వివరాలు చెప్పాలని పట్టు పట్టారు. ఆ సమావేశంలో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ఉండడంతో ఎమ్మెల్యే మాటతో కొంత కౌన్సిలర్లు వెనక్కి తగ్గారు. ఇదిలా ఉంటే చైర్మన్ కొమురయ్య కౌన్సిలర్ల మధ్య వ్యతిరేకత ఏర్పడింది అంతేకాక చైర్మన్ కౌన్సిలర్లకు ఏమి చెప్పకుండా ఒక్కడే మున్సిపాలిటీలో దూసుకుపోతున్నాడని కౌన్సిలర్లు ఆరోపణలు చేస్తున్నారు. ఈ క్రమంలో గురువారం మున్సిపాలిటీ పరిధిలోని సి ఆర్ నగర్ లో స్మశాన వాటిక ను పరిశీలించేందుకు వైస్ చైర్మన్ శ్రీనివాస్ తో పాటు కొంతమంది కౌన్సిలర్లు అక్కడికి వెళ్లారు. అక్కడ ఎలాంటి వసతులు లేవని దీనిపై ఎందుకు స్పందించడం లేదంటూ కౌన్సిలర్లు చర్చించుకుంటున్నారు. అంతలోనే చైర్మన్కు సమాచారం అందరంతో అక్కడికి వెళ్లి వారితో మున్సిపాలిటీలో తీర్మానం చేయలేదని అన్నారు అంతలోనే వార్డు కౌన్సిలర్లు చైర్మన్ మాటను వినకుండా కనీస వసతులు కరువాయాయని దీని పట్టించుకోకుంటే పట్టణ ప్రజలు మన పాలకవర్గానికి వ్యతిరేకమవుతారని వారు పేర్కొన్నారు. అలాగే మహిళ కౌన్సిలర్లు రాధా శారద లు స్మశాన వాటికలో మహిళలు స్నానం చేసేందుకు లేకుండా పోయాయని అన్నారు. అదేవిధంగా తల రూ.500 వేసుకొని కనీస వసతులు చేద్దామా అంటూ మాటలు అనడంతో అక్కడ చైర్మన్ మాటలకు అర్థాలు లేకుండా పోయాయని కౌన్సిలర్లు ఆవేదన వ్యక్తం చేశారు.దీంతో మున్సిపల్ పాలకవర్గంలో విభేదాలు ఏర్పడినట్లు చెప్పకనే బయటపడ్డాయి. ఏది ఏమైనా భూపాలపల్లి మున్సిపాలిటీ పాలకవర్గంలో విభేదాల వలన అభివృద్ధికి ఆటంక కలుగవద్దని పలువురు పట్టణ ప్రజలు కోరుతున్నారు.

-- అధికార పార్టీలో గందరగోళం.

భూపాలపల్లి మున్సిపాలిటీ పాలకవర్గం ఏర్పడిన నాటి నుండి గందరగోళ పరిస్థితి నెలకొంది. చైర్మన్ గా బుర్ర కొమురయ్య వైస్ చైర్మన్గా అంబాల శ్రీనివాస్ పదవి బాధ్యతలు స్వీకరించారు. పదవి బాధ్యతలు స్వీకరించే వరకు ఒకటిగా ఉండి ఆ తర్వాత మాత్రం పాలకవర్గంలో చిన్న చిన్న విభేదాలు ఏర్పడి బహిరంగంగా విమర్శలు చేసే స్థాయి యికి వచ్చాయి. దింతో కౌన్సిలర్లు చైర్మన్ పై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

-- పాలకవర్గంపై స్పందించని ఎమ్మెల్యే.

భూపాలపల్లి మున్సిపాలిటీలో పాలకవర్గంలో ఏర్పడిన విభేదాలపై స్థానిక ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు స్పందించడం లేదు. దీంతో స్మశాన వాటిక పరిశీలనలో చైర్మన్ కౌన్సిలర్ మధ్య ఏర్పడిన విభేదాలను బయట పడ్డాయి. అంతేకాక విభేదాలు సోషల్ మీడియాలో



ట్రోల్ గా మారడంతో విషయం కాస్త బయటపడింది ఏది ఏమైనా మున్సిపాలిటీ పాలకవర్గం ఏర్పాటయి కొద్దిరోజులకే విభేదాలు ఏర్పడడం అధికార పార్టీకి నష్టపాటిల్లుతుందని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు ఈ విషయంగా ఎమ్మెల్యే వెంటనే స్పందించి చైర్మన్ కౌన్సిలర్ల మధ్య ఏర్పడిన గ్యాప్ ను తగ్గించే పార్టీకి బాగుంటుందని పలువురు అభిప్రాయం. అలా చేయకపోతే మునిసిపాలిటీలో అధికార పార్టీకి నష్టం వాటిల్లుతుందని చర్చించుకుంటున్నారు.

-- సోషల్ మీడియాలో చెక్కర్లు.

మున్సిపాలిటీ పరిధిలోని సి ఆర్ నగర్ స్మశాన వాటికలో పాలకవర్గం మధ్య జరిగిన విభేదాలు సంభాషణలను సోషల్ మీడియాలో చెక్కర్లు కొడుతున్నాయి. చైర్మన్ వైస్ చైర్మన్ కౌన్సిలర్లు ఉండగానే అక్కడ వారి మధ్య విభేదాలతో మాట్లాడిన మాటలు వీడియో క్లిప్పింగ్ లతో బయటకు రావడంతో ప్రతిపక్ష పార్టీల సైతం ఆసరాగా తీసుకున్నారు.ఈ పరిస్థితి ఇలానే కొన సాగితే మున్సిపాలిటీ పాలకవర్గం ఇబ్బందులు పడే అవకాశాలు ఉన్నాయి.

## తండాల గ్రామపంచాయతీలకు రెవిన్యూ హోదా ఇచ్చి, అభివృద్ధి బోర్డును ఏర్పాటు చేయాలి

### -సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అల్వాల వీరయ్య

కురవి ఏప్రిల్ 10 (ప్రజాదర్బార్): నూతనంగా ఏర్పడిన తండాల గ్రామపంచాయతీలకు రెవిన్యూ హోదా ఇచ్చి అభివృద్ధి బోర్డు ఏర్పాటు చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు అల్వాల వీరయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం కురివి మండలం లింగ తండ శాఖ సమావేశం బాదావత్ బద్రు అధ్యక్షుడు జరిగిన సమావేశంలో వీరయ్య మాట్లాడుతూ దశాబ్దాలుగా మౌలిక సదుపాయాలు లేక అభివృద్ధిలో వెనకబడి ఉన్న తండాలను గ్రామపంచాయతీలో గుర్తించాలని.. అనేక పోరాటాలు చేసిన ఫలితంగా గత రాష్ట్ర ప్రభుత్వం 3146 తండాలను గ్రామపంచాయతీలో గుర్తించింది కానీ వాటికి రెవిన్యూ హోదా కల్పించకపోవడంతో పాటు అభివృద్ధికి ప్రత్యేకంగా కేటాయిస్తా మన్న నిధులు ఇవ్వకపోవడంతో అనేక ఇబ్బందులకు గురి అవుతున్నాయన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఎన్నికల హామీలు భాగంగా తండాల గ్రామపంచాయతీలకు రెవిన్యూ హోదా కల్పించి వాటి అభివృద్ధికి 3 వేల కోట్లు కేటాయించడంతోపాటు అభి వృద్ధి పనులు ఏర్పాటు చేయాలని అన్నారు. ఇవి గ్రామాలకు పట్టణాలకు దూరంగా విసిరేసినట్టు గుట్టల మాటున అడవుల్లో ఉన్నాయనీ... పాఠశాల భవనాలు ఆరోగ్య కేంద్రాలు లేక గిరిజనులు తీవ్ర



ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే నూతనంగా ఏర్పడిన తండాల గ్రామ పంచాయతీలకు రెవిన్యూవాద కల్పించి ప్రత్యేక నిధులు ఇస్తామని హామీ ఇచ్చింది కానీ రెండు సంవత్సరాలు గడిచిన ఇంతవరకు ఆమె నిలబెట్టుకోలేదు ఇప్పటికైనా ఆమీన్ నిలబెట్టుకోవాలని లేకపోతే గిరిజనులు కదిలించి ఆందోళన పోరాటం చేస్తామన్నారు.సిపిఎం మండల నాయకులు గంధసిరి శ్రీనివాస్ కట్ల కిష్టయ్య లింగా తండా గ్రామ నాయకులు వార్డ్ మెంబర్ లావుడియా హరినాయక్, భూక్య మంగు నాయక్, బాదావత్ బద్రు, జక్రం వెంకన్న, నరేష్, తదితరులు పాల్గొన్నారు.

## తొర్రూరు ప్రాంతానికి చెందిన రాజేశ్వరికి రాష్ట్రంలో 46వ ర్యాంక్, జోన్ 4 లో 2వ ర్యాంక్

తొర్రూరు (ఆర్సి ఇంచార్జ్ పుష్ప) ఏప్రిల్ 10 (ప్రజాదర్బార్): మహబూబాబాద్ జిల్లా తొర్రూరు మండలం కిష్టాపురం గ్రామానికి చెందిన నకిరకంటి రాజేశ్వరి నర్సింగ్ ఆఫీసర్ మెరిట్ లిస్ట్లో రాష్ట్రస్థాయిలో 46వ ర్యాంక్, నాలుగవ జోన్ లో రెండవ ర్యాంకు ను దక్కించుకుంది. శుక్రవారం రాజేశ్వరి పుట్టిన ఊరు తొర్రూరు మండలంలోని కిస్టాపురం, మెట్టిన ఊరు జన్మస్థాన్ పురం రెండు గ్రామాలలో మెరిట్ సాధించిన సందర్భంగా పండగ వాతావరణం నెలకొంది. ఎల్తూరి క్రిష్ణ ఇంట్లో పండగ వాతావరణం నెలకొంది. వివరాలలోకి వెళితే గురువారం విడుదలైన ఫలితాలలో ఈ గ్రామ కోడలు, నకరకంటి రాజేశ్వరి భర్త ఎల్తూరి కృష్ణ రాష్ట్రస్థాయిలో 46వ ర్యాంక్ జోన్-4 లో 2వ ర్యాంక్ సాధించి తన సత్తా చాటారు. నకిరేకంటి రాజేశ్వరి సాధారణ మధ్యతరగతి కుటుంబం నుంచి వచ్చిన రాజేశ్వరి 35 సంవత్సరాల వయస్సులో ఇద్దరు పిల్లల తల్లి అయినా తన తండ్రి చెప్పిన ధైర్యం భర్త కృష్ణ సహకారంతో అనేక సవాళ్లను అధిగమించి ఈ ఘనత సాధించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తన సంతోషాన్ని ఇలా పంచుకున్నారు. తల్లిదండ్రుల శ్రమ: తన చదువు కోసం తల్లిదండ్రులు పడ్డ కష్టం వృథా పోలేదని, వారి ప్రోత్సాహమే తనను ఈ స్థాయికి చేర్చిందని భావోద్వేగానికి లోనయ్యారు. భర్త సహకారంతో పెళ్లయిన తర్వాత కూడా తన లక్ష్యం



వైపు అడుగులు వేయడానికి భర్త ఎల్తూరి కృష్ణ అందించిన వెన్నుదన్ను మరువలేనిదని కొనియాడారు. కుటుంబ బాధ్యతలు నిర్వహిస్తూనే చదువులో రాణించడం వెనుక తన భర్త ప్రోత్సాహం ఎంతో ఉందని తెలిపారు. గ్రామ గౌరవం: ఒక పల్లెటూరు కోడలిగా ఉంటూ రాష్ట్రస్థాయిలో టాప్ ర్యాంక్ సాధించడం పట్ల గ్రామస్తులు, బంధుమిత్రులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలుపుతున్నారన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన పినపాక సర్పంచ్ అలివేలు

పినపాక, ఏప్రిల్ 10, ప్రజాదర్బార్: పినపాక మండల పరిధిలో రైతులకు సౌకర్యవంతంగా ధాన్యం విక్రయించే అవకాశాన్ని కల్పిస్తూ గ్రామ సర్పంచ్ అలివేలు ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ ససందర్భంగా సర్పంచ్ అలివేలు మాట్లాడుతూ, రైతులు పండించిన ధాన్యాన్ని న్యాయమైన ధరలకు విక్రయించేందుకు ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఈ కేంద్రం ఎంతో ఉపయోగకరమని తెలిపారు. మధ్యవర్తుల జోక్యం లేకుండా నేరుగా రైతుల నుంచి ధాన్యం కొనుగోలు చేయడం వల్ల రైతులకు లాభం చేకూరుతుందని చెప్పారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.కేంద్రం ద్వారా త్వరితగతిన ధాన్యం కొనుగోలు జరిగేలా చర్యలు తీసుకుంటామని అధికారులు




తెలిపారు.రైతుల సమస్యలను పరిష్కరించడంలో గ్రామపంచాయతీ ఎల్లప్పుడూ ముందుంటుందని సర్పంచ్ అలివేలు హామీ ఇచ్చారు.

## ధాన్యం కొనుగోలు సజావుగా జరిగేందుకు ప్రభుత్వం ప్రత్యేక కృషి

### జిల్లా అదనపు కలెక్టర్ కె అనిల్ కుమార్

మహబూబాబాద్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 10 (ప్రజాదర్బార్): ధాన్యం కొనుగోలు సజావుగా జరిగేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టిందని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కె అనిల్ కుమార్ అన్నారు. శుక్రవారం జిల్లాలో రబీ 2025-26 వరి ధాన్యం కొనుగోలు కార్యక్రమాన్ని సజావుగా నిర్వహించేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టిందని కొనుగోలు కేంద్రాలను నిర్వహిస్తున్న ఏజెన్సీలకు 70 శాతం కమిషన్ చార్జీలుగా రూ. 4,96,75,172/- విడుదల చేసినట్లు జిల్లా అదనపు కలెక్టర్ (రెవిన్యూ) కె. అనిల్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో వరి కొనుగోళ్ల కోసం మొత్తం 204 పాడీ ప్రొక్యూర్‌మెంట్ సెంటర్లు ఏర్పాటు చేయబడినవని అలాగే, కొనుగోళ్ల దిగుమతికి 59 రైస్ మిల్లులు జిల్లాలో అందుబాటులో ఉన్నాయన్నారు. వరి ధాన్యం కొనుగోళ్ల కోసం సుమారు 46 లక్షల కొత్త మరియు పాత గన్నీలు సిద్ధంగా ఉంచినట్లు తెలిపారు. రబీ సీజన్‌లో జిల్లాలో సుమారు 3.62 లక్షల మెట్రిక్ టన్నుల వరిధాన్యం మార్కెట్‌కు రానుందని అంచనా కాగా, అందులో సుమారు 2.60 లక్షల మెట్రిక్ టన్నులు సివిల్ సప్లైస్ కార్పొరేషన్ ద్వారా కొనుగోలు చేయాలని లక్ష్యంగా నిర్ణయించ బడిందన్నారు. రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా కొనుగోలు కేంద్రాల్లో తాగునీరు, షెడ్, తాత్కాలిక మరుగుదొడ్లు, విద్యుత్ వంటి కనీస సౌకర్యాలు కల్పించాలని సంబంధిత ఏజెన్సీలకు సూచించారు. రైతులకు సకాలంలో చెల్లింపులు జరిగేలా చర్యలు తీసుకుంటున్నట్లు అధికారులు తెలిపారు. జిల్లాలో వరి కొనుగోలు ప్రక్రియ పారదర్శకంగా సమర్థవంతంగా కొనసాగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సివిల్ సప్లైస్ కార్పొరేషన్ మేనేజర్ వి. నరసింహ రావు, డిఆర్డిఏ మార్కెటింగ్ ఏపిఎం కిరణ్ రాయ్, సహకార శాఖ ఎం. భరత్ కుమార్, గిరిజన సహకార సంస్థ (టిజిజిసిసి) మేనేజర్ జే. దేవ్, మెప్మా అధికారి విజయ తదితరులు పాల్గొన్నారు.

## బీసీల ఐక్యతను చాటి చెప్పుదాం ...జన జాగరణ జాతరను విజయవంతం చేద్దాం

కొత్తూరు, ఏప్రిల్ 10 (ప్రజా దర్బార్): బీసీల ఐక్యతను చాటి చెప్పేందుకు బిసి జన జాగరణ జాతర గోడపత్రికను బిసి రాష్ట్ర ఉపాధ్యక్షులు పంతంగి విఠలయ్య గౌడ్, పవన్ కుమార్ గౌడ్ లు శుక్రవారం కౌన్సిలర్ చింతకింది చెంద్రకళ రాజేందర్ గౌడ్ తో కలిసి విడుదల చేశారు.కొత్తూరు మున్సిపాలిటీ పరిధిలోని తిమ్మాపూర్ గ్రామంలో బిసి జన జాగరణ జాతర గోడపత్రికలు విడుదల చేసిన అనంతరం వారు మాట్లాడుతూ తెలంగాణలోని బీసీలలోని కులాల వారీగా ఇప్పటికే అనేక కార్యక్రమాలు నిర్వహించామని బీసీల మధ్య ఐక్యత ఏ విధంగా తీసుకురావాలి అనే ఒక చైతన్యమైన సమాజంగా నిర్మాణం చేయాలని సంకల్పంతో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు వారు పేర్కొన్నారు. బిసి ఉద్యమాన్ని గ్రామస్థాయిలో చేపట్టి ఉద్యమ దిశగా తీసుకెళ్లడమే ప్రధాన ఎజెండాగా పనిచేస్తూ గల్లీ నుంచి ఢిల్లీ వరకు బీసీ ఉద్యమం చైతన్యాన్ని రగిలించి వెలిగించడమే మాస్ లక్ష మని వారు వివరించారు. బిసి జన జాగరణ జాతర పేరుతో ఈనెల 19న మధ్యాహ్నం రెండు గంటలకు హైదరాబాదులోని ఎగ్జిబిషన్ గ్రౌండ్లో పెద్ద ఎత్తున మహా సభ నిర్వహించినట్లు ఈ సభను



విజయవంతం చేసేందుకు బీసీలు పెద్ద ఎత్తున తరలిరావాలని కోరారు.గోడపత్రిక విడుదల చేసిన వారిలో బీసీ సంఘం నాయకులు గండేటి రాములు, గండేటి కృష్ణయ్య, డోలి రవీందర్, కూన శివకుమార్ గౌడ్, రెనట్ల దేవేందర్ గౌడ్, వన్నాడ శివ శంకర్ గౌడ్, శ్రీనివాస్ రెడ్డి తదితరులు వున్నారు.

## పినపాకలో పోస్టల్ సబ్ ఆఫీస్ ప్రారంభం

పినపాక, ఏప్రిల్ 10, ప్రజాదర్బార్: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక మండల కేంద్రంలో గురువారం పోస్టల్ సబ్ ఆఫీస్‌ను ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ఐపిఓ రామ్మూర్తి హాజరుకాగా, స్థానిక సర్పంచ్ అలివేలు పోస్టల్ కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ అలివేలు మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతంలో నూతన పోస్ట్ ఆఫీస్ ఏర్పాటు చేయడం ఎంతో అభినందనీయమని తెలిపారు. ఈ కార్యాలయం ద్వారా ప్రజలకు పోస్టల్ సేవలు మరింత చేరువవుతాయని, ముఖ్యంగా వృద్ధులు, రైతులు, విద్యార్థులకు ఇది ఉపయోగకరంగా ఉంటుందని చెప్పారు. అలాగే ప్రభుత్వ పథకాలకు సంబంధించిన సేవలు, సేవింగ్స్ ఖాతాలు, మనీ ఆర్డర్ వంటి సేవలు సులభంగా అందుబాటులోకి రావడం వల్ల గ్రామీణ ప్రజలకు ప్రయోజనం చేకూరుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పోస్టల్ శాఖ అధికారులు, గ్రామ పెద్దలు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు. పోస్టల్ సబ్ ఆఫీస్ ప్రారంభంతో పినపాక మండల ప్రజలకు సేవలు మరింత విస్తరించనున్నాయి.



# మన ఇసుక వాహనం విధానాన్ని వినియోగించుకోవాలి

**- నిర్మాణదారులు మన ఇసుక వాహనం వెబ్సైట్, అప్లికేషన్ ద్వారా బుకింగ్ చేసుకోవచ్చు-మన ఇసుక వాహన విధానంపై తహసీల్దార్లు, మైనింగ్, వివిధ శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ సమీక్ష**



రాజన్న సిరిసిల్ల, ఏప్రిల్ – 10, ప్రజాదర్బార్ ప్రతినిధి : రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల్లో ప్రభుత్వం ఇసుక తరలింపులో పారదర్శకత కోసం అమలు చేస్తున్న లిమన ఇసుక వాహనంలి ఆన్లైన్ విధానాన్ని గృహ, ప్రభుత్వ పనుల నిర్మాణదారులు వినియో గించుకోవాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ పిలుపు నిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం లిమన ఇసుక వాహనంలి ఆన్లైన్ విధానం, మొబైల్ అప్లికేషన్, ఇసుక బుకింగ్స్ తదితర అంశాలపై జిల్లా సమీకృత కార్యాలయాల సముదా యంలో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, మైనింగ్ అధికారి, తహసీల్దార్లు, పంచాయతీ రాజ్, ఆర్ అండ్ బీ, మున్సిపల్ కమిషనర్లు, జిల్లా పంచాయతీ అధికారితో కలిసి శుక్రవారం జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ముందుగా లిమన ఇసుక వాహనంలి ఆన్లైన్ విధానం, మొబైల్ అప్లికేషన్ ఎన్ని బుకింగ్స్ వచ్చాయి అనే అంశాలపై జిల్లా కలెక్టర్ ఆరా తీశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. సెంటర్ గుడ్ గవర్నెన్స్ ఆధ్వర్యంలో రూపొందించిన లిమన ఇసుక వాహనంలి వెబ్సైట్, అప్లికేషన్ లో ఇందిరమ్మ ఇండ్లు, సొంత గృహ, ప్రభుత్వ పనుల నిర్మాణదారులు జిల్లాలోని 15 ఇసుక రీచ్ ల నుంచి ఇసుక బుకింగ్ చేసుకునే అవకాశం ఉందని తెలిపారు. నిర్ణీత పత్రాలు జత చేసి.. ఆన్లైన్ విధానం ద్వారా సులభంగా బుకింగ్ చేసుకునే వీలు ఉందని వెల్లడించారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా ఇసుక తరలింపులో నేరుగా కూపన్లు ఇచ్చే విధానం నుంచి ఆన్లైన్ ద్వారా పొందే విధానం అమలు చేస్తున్నామని వివరించారు. మన ఇసుక వాహనం విషయమై సమాచారం, వివరాలు తెలుసుకునేందుకు టోల్ ఫ్రీ నంబర్ అందుబాటులో ఉందని, 040- 23120421/ 83339 23732 ఫోన్ నంబర్లలో సంప్రదించాలని సూచించారు. అలాగే మెయిల్ ఐడీ helpdesk.tsmiv @cgg.gov.in ఉందని తెలిపారు. ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి అధికారి జారీ చేసిన ధృవపత్రం జత చేయాలని, ఇతర ఇంటి నిర్మాణానికి సంబంధిత పంచాయతీ కార్యదర్శి లేదా సంబంధిత అధికారి జారీ చేసిన ఇంటి నిర్మాణ అనుమతి పత్రాలు, ప్రభుత్వ పనులకు సంబంధిత కార్య నిర్వహణ ఇంజనీర్ జారీ చేసిన అనుమతి పత్రం జత చేయాలని సూచించారు. నిర్మాణదారులు ఈ సేవలను సద్వినియోగం చేసుకోవాలని పిలుపు నిచ్చారు. గ్రామ పంచాయతీ కార్యదర్శులు, వార్డు ఆఫీసర్లు, తహసీల్దార్లు, ఇసుక రీచ్ ఆఫీసర్ తమ ఆన్లైన్ లాగిన్లోకి వచ్చిన ఇసుక బుకింగ్స్ ఎప్పటికప్పుడు జాగ్రత్తగా పరిశీలించాలని, ఇసుక తరలించేందుకు అనుమతి ఇవ్వాలని ఆదేశించారు. జిల్లాలో వివిధ ప్రభుత్వ పనుల కోసం ఆయా నిర్మాణదారులు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకునేలా ఇంజనీర్లు సూచనలు చేయాలని సూచించారు. ప్రతి నిర్మాణ పనికి ఇసుక కోసం ఆన్లైన్ లోనే దరఖాస్తు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ స్పష్టం చేశారు. సమావేశంలో సిరిసిల్ల, వేములవాడ ఆర్డీవోలు వెంకటేశ్వర్లు, రాధాభాయ్, మైనింగ్ శాఖ ఏడీ క్రాంతి కుమార్, ఈఈ పీఆర్ సుదర్శన్ రెడ్డి, జిల్లా పంచాయతీ అధికారి షరీఫ్పుద్దిన్, మున్సిపల్ కమిషనర్లు ఖదీర్ పాషా, సంపత్ కుమార్, ఆర్ అండ్ బీ, నీటి పారుదల శాఖ అధికారులు, తహసీల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

# - ప్రధాన మంత్రి సంసద్ ఖేల్ మహోత్సవ్ కార్యక్రమం ప్రారంభం

**ప్రారంభించిన బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అందే బాబయ్య, పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి**



రంగారెడ్డి 10 ఏప్రిల్ (ప్రజాదర్బార్):– భారతదేశ ప్రధాని శ్రీ నరేంద్ర మోదీ ఆదేశాల మేరకు, దేశవ్యాప్తంగా అన్ని పార్లమెంట్లలో, గ్రామ స్థాయి నుంచి పార్లమెంట్ స్థాయి వరకు, అన్ని పార్లమెంట్లలో సంసద్ ఖేల్ మహోత్సవ్ కార్యక్రమం నిర్వహించబడుతోంది. ఈ కార్యక్రమం పాలమూరు పార్లమెంట్ పరిధిలో మన ఎంపీ డీకే అరుణమ్మా ఆధ్వర్యంలో పార్లమెంట్ పరిధిలో 1400 టీమ్స్ షాద్ నగర్ నియోజకవర్గంలో 160 టీమ్స్ అత్యధికంగా పాల్గొన్నారు. ఇది క్రీడా ప్రోత్సాహానికి పెద్ద ఉదాహరణ అని కోఆర్డినేటర్ వంశీ కృష్ణ చెప్పారు. ఈ కార్యక్రమంలో, పార్లమెంట్ పరిధిలో, 1400 టీమ్స్, షాద్ నగర్లో 140 టీమ్స్ అద్భుతంగా పాల్గొన్నాయి. ఈ సందర్భంగా అందే బాబయ్య మాట్లాడుతూ "క్రీడా స్ఫూర్తిని యువతలో పెంచాలని సదుద్దేశంతో ప్రధాని ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. యువత చాలా మంది ఈ మధ్యకాలంలో క్రీడలకు దూరంగా ఉన్న సందర్భంలో ఈ ఆన్‌లైన్ గేమ్స్ ఆన్‌లైన్ బెట్టింగ్స్కి దూరంగా ఉండి, అదే విధంగా సోషల్ మీడియాలో చెడుకి దూరంగా ఉండి, మంచిని పెంపొందే విధంగా ఉండాలి. అదే విధంగా, గెలుపోటములో సమానంగా కృషి చేసే శక్తి కేవలం క్రీడాకారులకే ఉంటంది, కాబట్టి రెగ్యులర్‌గా క్రీడలు ఆడడం వల్ల మానసికంగా, శారీరకంగా, అన్నివిధాలుగా క్రీడలు మనిషి యొక్క నిత్యజీవితంలో ఎంత దోహదపడతాయో అన్నారు. ఈ సందర్భంగా, పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి మాట్లాడుతూ యువత మత్తు, మద్య, గంజా వంటి వ్యసనాలకు దూరంగా ఉండాలని చెప్పారు. క్రమేపీ గ్రామాల్లో కూడా గంజా వాడకం యువతలో పెరిగిందని ఈ సందర్భంలో వారు గుర్తుచేశారు. మానసిక ఉల్లాసానికి, అదే విధంగా స్నేహభావాన్ని పెంపొందించడానికి క్రీడలు ఎంతగానో సహాయపడుతాయని, డీకే అరుణమ్మా ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ గొప్ప క్రీడా పోటీలను విజయం సాధించాలని, గెలుపొందినవారికి గవర్నర్ చేతుల మీదుగా బహుమతి ప్రదానం కార్యక్రమం ఉంటుందని, అందరూ క్రీడా స్ఫూర్తితో ఈ కార్యక్రమంలో విజయవంతంగా పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కో ఆర్డినేటర్ వంశీ కృష్ణ సీనియర్ నాయకులు దేపల్లి అశోక్ గౌడ్,అమడాపురం నరసింహా,ఈసునాథి శ్రీనివాస్,మండల అధ్యక్షురాలు రొల్లా రాధికా,ప్యాటా అశోక్, ఎలుగనవెూనిఅభిషేక్, సొప్పరి నరసింహ,కోఆర్డినేటర్లు మహేశ్, నరేంద్ర రెడ్డియుగేందర్,శివాజీ,పవన్ కుమార్ రెడ్డి, ప్రవీణా,అంజయ్య,రాము ,రాకేష్,నర్సింహ,కుమార స్వామి తదితరులు పాల్గొన్నారు.

# హైదరాబాద్ సిటీలో 13 వందల మంది రౌడీషీటర్లు డ్రగ్స్ పరీక్షల్లో 200 మందికి డ్రగ్స్ పాజిటివ్.




కొత్తూరు, ఎప్రిల్ 10 (ప్రజా దర్బార్): హైదరాబాద్ నగరంలో శాంతిభద్రతల పరిరక్షణతో పాటు డ్రగ్ ఫ్రీ సిటీ లక్ష్యంగా పోలీసులు దూకుడు పెంచారు. ఇందులో భాగంగా నేర చరిత్ర ఉన్న రౌడీషీటర్ల అలవాట్లపై దృష్టి సారించారు.సిటీలోని వివిధ పోలీస్ స్టేషన్ల పరిధిలో ఉన్న రౌడీషీటర్లను పిలిపించి, వారికి ఆకస్మికంగా డ్రగ్ టెస్టులు నిర్వహించారుఈగల్ టీం,టాస్క్ ఫోర్స్ పోలీసులు. ప్రతి నలుగురిలో ముగ్గురు డ్రగ్స్ వాడుతున్నట్లు తెలిసి షాక్ అయ్యారు. వీరిలో ఎక్కువ మంది గంజాయి సేవిస్తున్నట్లుగా గుర్తించారు. ఇంత పకడ్బందీగా చర్యలు చేపట్టినా వీరికి గంజాయి, తదితర డ్రగ్స్ ఎక్కడినుంచి వస్తున్నాయనే కోణంలో విచారణ చేపట్టారు.. వివరాల్లోకి వెళితే..హైదరాబాద్ లో పోలీసులు కీలక ఆపరేషన్ నిర్వహించారు. సిటీలోని రౌడీ షీటర్లకు డ్రగ్ పరీక్షలు చేశారు సిటీ వ్యాప్తంగా 1300 మంది రౌడీ షీటర్లను గుర్తించిన పోలీసులు.. వారిలో 250 మందికి డ్రగ్స్ పరీక్షలు చేయించగా 190 మందికి డ్రగ్స్ తీసుకున్నట్లు తేలింది. వీరిలో ఎక్కువగా గంజాయికి అలవాటు పడినట్లు గుర్తించారు.డ్రగ్ టెస్ట్ ఫలితాలు పోలీసులను సైతం విస్మయానికి గురిచేశాయి. పరీక్షలు చేయించిన ప్రతి నలుగురిలో ముగ్గురు డ్రగ్స్ వాడుతున్నట్లు నిర్ధారణ అయ్యింది. వీరంతా ప్రధానంగా గంజాయికి బానిసలయ్యారని, ఆ క్షణాల్లోనే గొడవలు, దాడులు ,ఇతర అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్నారని పోలీసులు నిర్ధారించారు. కేవలం వినియోగదారులను పట్టుకోవడమే కాకుండా, ఈ గంజాయి నెట్‌వర్క్ మూలాలను గుర్తించి నిర్మూలించడమే ఈ ఆపరేషన్ ప్రధాన ఉద్దేశంగా పోలీసులు చెబుతున్నారు...

# శంకరన్న అభయంతో ... మాకు సన్న బియ్యం

## ఇచ్చిన హామీకి నిలబెట్టుకున్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

### కృతజ్ఞతలు తెలిపిన లబ్ధిదారులు





కొత్తూరు, ఏప్రిల్ 10 (ప్రజా దర్బార్): శంకరన్న అభయంతో .. మాకు ప్రభుత్వం నుంచి వచ్చే సన్న బియ్యం అందాయని అర్హులైన తెల్ల రేషన్ కార్డు లబ్ధిదారులు ఆనందం వ్యక్తం చేశారు.కొత్తూరు మున్సిపాలిటీ తో పాటు పరిధిలోని తిమ్మాపూర్ గ్రామానికి చెందిన అర్హులైన ఇద్దరు మహిళలకు తెల్ల రేషన్ కార్డు లేకపోవడంతో గత పది సంవత్సరాలుగా రేషన్ కోసం ఎంతో అవస్థలకు గురయ్యారు. అంతేకాకుండా రేషన్ కార్డు మంజూరు చేయాలని కార్యాలయాల చుట్టు ప్రదక్షణలు చేసిన ఫలితం లేకుండా పోయింది. ఈ నేపథ్యంలో ఈ నెల 8న ఇందిరమ్మ గృహప్రవేశానికి హాజరైన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ దృష్టికి లబ్ధిదారులు విషయాన్ని తీసుకెళ్లారు. వెంటనే స్పందించిన ఎమ్మెల్యే ఎల్లుండి వస్తా మీకు రేషన్ బియ్యం ఇప్పిస్తా అంటూ వారికి హామీ ఇచ్చారు. ఇచ్చిన హామీకి కట్టుబడి శుక్రవారం వారికి రేషన్ కార్డులు మంజూరు చేయడంతో పాటు తానే స్వయంగా నిలబడి రేషన్ బియ్యాన్ని ఇప్పించారు. రేషన్ కార్డులు పొందిన లబ్ధిదారులు ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలుపుతూ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ వచ్చిన తర్వాతనే నియోజకవర్గం అభివృద్ధి చెందుతుందని అంతేకాకుండా మహిళలకు అన్ని రంగాలలో సముచిత న్యాయం దక్కిందని వారు ఆనందం వ్యక్తం చేశారు. అనంతరం ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ అర్హులైన లబ్ధిదారులు రేషన్ కార్డుల కోసం దరఖాస్తులు చేసుకోవాలని వారికి వెంటనే రేషన్ కార్డులు మంజూరు చేస్తామని ఆయన తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ప్రజల ప్రభుత్వమని ప్రజల సంక్షేమం కోసం ఎల్లప్పుడూ కృషి చేస్తుందని ఆయన పేర్కొన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు అందేలా అధికారులకు సూచనలు అందజేస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ ముంతాజ్ బేగం,మున్సిపల్ కమిషనర్ బాలాజీ,కాంగ్రెస్ పార్టీ మున్సిపాలిటీ అధ్యక్షుడు జాండగూడెం సుదర్శన్ గౌడ్,కొత్తూరు మాజీ ఎంపీపీ శివశంకర్ గౌడ్, వైస్ చైర్మన్ డోలి రవీందర్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గొంగళ్ల హరినాథ్ రెడ్డి,కౌన్సిలర్ చింతకింది చంద్రకళ రాజేందర్ గౌడ్,సర్పంచులు దయానంద్ గుప్తా, శ్రీ రాములు, చిట్టెం నర్సింహా రెడ్డి,మాజీ సర్పంచులు రాం దాస్ నాయక్,జెనిగ జగన్, ఏనుగు జనార్దన్ రెడ్డి,మాజీ ఎంపీటీసీ కుమారస్వామి గౌడ్, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షుడు కర్రోళ్ల సురేందర్, మండల యూత్ అధ్యక్షుడు వన్నాడ శివశంకర్ గౌడ్,నాయకులు వీరమోని దేవేందర్ ముదిరాజ్,ఇందూరి శ్రీనివాస్, ఎమ్మె సత్తయ్య,ఆంజనేయులు గౌడ్,గోవింద్ నాయక్, రాజశేఖర్ రెడ్డి, సాయి తేజేశ్వర్, చిల్కమర్రి నరసింహ, నరసింహ గౌడ్,దేవేందర్ గౌడ్,గండేటి రాములు గౌడ్, కూన శివకుమార్ గౌడ్,గండేటి కృష్ణయ్య గౌడ్,పెంటయ్య యాదవ్,కొండారెడ్డి సుమన్,ఏనుగు సుఖీందర్ రెడ్డి,విక్రమ్,అనిల్, తదితరులు పాల్గొన్నారు.

# ఆన్లైన్ బూస్టర్ సిస్టమ్ పనితీరును పరిశీలించిన కలెక్టర్



నిజామాబాద్, ఏప్రిల్ 10 : ప్రజా దర్బార్ ప్రతినిధి: మారుమూల నివాస ప్రాంతాలకు సైతం రక్షిత మంచి నీటిని అందించేందుకు వీలుగా ఎడపల్లి మండలం జానకంపేట వద్ద ఏర్పాటు చేసిన ఆన్లైన్ బూస్టర్ సిస్టమ్ ను కలెక్టర్ ఇలా త్రిపాఠి శుక్రవారం సందర్శించారు. దీని పనితీరు, ప్రయోజనాల గురించి గ్రామీణ నీటి సరఫరా విభాగం అధికారులను అడిగి తెలుసుకున్నారు. చిట్టచివరన ఉండే ఆవాసాలకు కూడా తాగునీరు చేరుకునేందుకు ఈ విధానం దోహదపడుతుందని అధికారులు కలెక్టర్ దృష్టికి తెచ్చారు. అనంతగిరి, పోచారం గ్రామాలకు సైతం తాగునీటి సరఫరా కోసం ఇదేతరహా ఏర్పాట్లు చేసేందుకు సాధ్యాసాధ్యాలను పరిశీలించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ప్రస్తుత వేసవిలో జిల్లాలో ఎక్కడ కూడా తాగునీటి కొరత తలెత్తకుండా ముందస్తుగానే చర్యలు చేపడుతున్నామని ఈ సందర్భంగా కలెక్టర్ వెల్లడించారు. ప్రతి ఆవాస ప్రాంతానికి రక్షిత మంచి నీరు సరఫరా అయ్యేలా పక్కాగా పర్యవేక్షణ చేస్తున్నామని అన్నారు. కలెక్టర్ వెంట ఆర్.డబ్ల్యూ.ఎస్ ఈ.ఈ లు రాకేష్, స్వప్న తదితరులు ఉన్నారు.

# సోషల్ మీడియాలో అవమానం.. చర్యల డిమాండ్




బెల్లంపల్లి, ఏప్రిల్ 10 (ప్రజాదర్బార్) సోషల్ మీడియా గ్రూప్‌లో అవమానానికి గురైన మహిళ న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి మున్సిపాలిటీ 28వ వార్డుకు చెందిన ఓ మహిళ తనపై జరిగిన ఘటనపై శుక్రవారం టేకుల బస్తి ప్రెస్ క్లబ్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. వార్డు వాట్సాప్ గ్రూప్‌లో తాను చేసిన వాయిస్ మెసేజ్‌ను ట్యాగ్ చేస్తూ మోహన్ అనే వ్యక్తి అసభ్యకర స్టిక్కర్లు పెట్టి తనను ప్రజల ముందు అవమానించాడని ఆరోపించారు. ఈ విషయాన్ని గ్రూప్ అడ్మిన్‌లకు తెలియజేసి మెసేజ్ తొలగించి క్షమాపణ చెప్పించాలని కోరినప్పటికీ, తనను గ్రూప్ నుండి తొలగించి అవమానించిన వ్యక్తిని మాత్రం కొనసాగించారని తెలిపారు. ఈ విషయాన్ని వార్డు కౌన్సిలర్ చిప్ప అర్చన, ఆమె భర్త న్యాయవాది చిప్ప మనోహర్ దృష్టికి తీసుకెళ్లినా సరైన స్పందన రాలేదని పేర్కొన్నారు. అనంతరం వన్ టౌన్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసేందుకు వెళ్లగా కేసు నమోదు చేయలేమని సిఐ చెప్పారని తెలిపారు. జిల్లా డిసిపిని కలిసి వినతిపత్రం ఇచ్చిన తర్వాత కూడా ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. వాట్సాప్ గ్రూప్‌లో జరిగిన ఈ ఘటనతో తాను తీవ్ర మానసిక వేదనకు గురయ్యానని చెప్పిన ఆమె, వెంటనే కేసు నమోదు చేసి తనను అవమానించిన వ్యక్తి, అతనికి సహకరించిన వారు, గ్రూప్ అడ్మిన్‌పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పోలీసులను కోరారు.

# శ్రీ భీమేశ్వర స్వామివారిని దర్శించుకున్న సినీ నటుడు సాయి ధర్మ తేజ్




వేములవాడ, ఏప్రిల్ 10, ప్రజాదర్బార్ : ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం అనుబంధ ఆలయం అయిన శ్రీ భీమేశ్వర స్వామివారిని ప్రముఖ సినీ నటుడు సాయి ధర్మ తేజ్ దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తి శ్రద్ధలతో కోడె మొక్కును చెల్లించుకున్నారు. పూజల అనంతరం ఆలయ అధికారులు, అర్చకులు ఆయనకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఆలయ పర్యవేక్షకులు శ్రీనివాస్ శర్మ శేషవస్త్రం కప్పి లడ్డూ ప్రసాదాన్ని అందజేశారు. దర్శనం అనంతరం సాయి ధర్మ తేజ్ మాట్లాడుతూ, వేములవాడలోని శ్రీ భీమేశ్వర స్వామివారిని దర్శించుకోవడం ఆనందంగా ఉందని తెలిపారు. తనకు ఆలయ అధికారులు, పోలీసులు, పాత్రికేయ మిత్రులు సహకరించారని వారికి కృతజ్ఞతలు తెలిపారు. స్వామివారి ఆశీస్సులు తనకు ఎల్లప్పుడూ ఉండాలని కోరుకుంటున్నానని, స్వామి దర్శనం అనంతరం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఉద్యోగులు, అర్చకులు పాల్గొన్నారు.

# అపర భద్రాద్రి రాములోరి హుండీ ఆదాయం 20, 39, 551 రూపాయలు



హుజురాబాద్/ ఇల్లందకుంట ఏప్రిల్ 10,( ప్రజాదర్బార్): అపర భద్రాద్రి ఇల్లందకుంట శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం హుండీల లెక్కింపును దేవాదాయ శాఖ డివిజన్ పరిశీలకులు పి. సత్యనారాయణ ఆలయ ఈవో కందుల సుధాకర్ ఆధ్వర్యంలో శుక్రవారం హుండీలను విప్పి లెక్కించారు వార్షిక బ్రహ్మోత్సవాలు మార్చి 17 నుండి ఏప్రిల్ 10 వరకు 24 రోజుల ఆదాయం 20 లక్షల 39 వేల 551 రూపాయల వచ్చిందని మిశ్రమ బంగారం 6 గ్రాములు మిశ్రమ వెండి 225 గ్రాములు వచ్చిందని ఆలయ ఈవో కందుల సుధాకర్ తెలిపారు. హుండీల లెక్కింపులో ఆలయ అర్చకులు శేషం వంశీధరాచార్యులు. మడికొండ నవీన్ శర్మ. కార్య నిర్వాణ అధికారి కందల సుధాకర్. ఆలయ సిబ్బంది మోహన్. మల్లారెడ్డి. సురేంద్రరావు. రమేష్. రాజు. ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# ఎక్సైజ్ శాఖ 'తూతూ మంత్రం'..
# బెల్ట్ షాపులకే పట్టాభిషేకం

## -రుద్రంపూర్, గౌతంపూర్ పంచాయతీల్లో యథేచ్ఛగా అక్రమ మద్యం విక్రయాలు- ప్రశ్నిస్తే 'టైం లేదు' అంటున్న ఎక్సైజ్ ఎస్సై.. అధికారుల అండతోనే ఈ దందా?

భద్రాద్రి కొత్తగూడెం ఏప్రిల్ 10/ ప్రజా దర్బార్: "తూతూ మంత్రం.. తుమ్మకాయ మంత్రం" అన్న చందంగా తయారైంది భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎక్సైజ్ శాఖ అధికారుల తీరు. చుంచుపల్లి మండలం, రుద్రంపూర్, గౌతంపూర్ పంచాయతీల్లో రాజ్యమేలుతున్న అక్రమ బెల్ట్ షాపులపై అధికారులు నిర్వహించిన దాడులు కేవలం కంటితుడుపు చర్యగానే మిగిలిపోయాయి. బెల్ట్ షాపుల నిర్మూలన పేరుతో రంగంలోకి దిగిన అధికారులు, క్షేత్రస్థాయిలో అసలు దందాను వదిలేసి మమ అనిపించి చేతులు దులుపుకోవడంపై స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గత కొంతకాలంగా ఈ ప్రాంతాల్లో బెల్ట్ షాపులు పుట్టగొడుగుల్లా వెలిశాయి. దీనిపై ప్రజల నుండి నిరసనలు వ్యక్తమవడంతో, కొత్తగూడెం ఎక్సైజ్ అధికారులు నామమాత్రపు దాడులు నిర్వహించారు. మూడు షాపులపై దాడులు చేశామని చెబుతున్న అధికారులు, అసలు ఎంత మద్యం సీజ్ చేశారు? ఎంతమందిపై కేసులు నమోదు చేశారు? అనే వివరాలను వెల్లడించకపోవడం పలు అనుమానాలకు తావిస్తోంది. "దాడులు నిర్వహించాం.. కేసులు పెట్టాం" అని క్లుప్తంగా సమాధానమిచ్చిన ఎక్సైజ్ ఎస్సైని వివరణ కోరగా, "మీతో మాట్లాడటానికి మాకు టైం లేదు, తర్వాత ఫోన్ చేయండి" అంటూ ఫోన్ పెట్టేయడం వారి బాధ్యతారాహిత్యానికి నిదర్శనం.లిలి ప్రజా క్షేమం కంటే.. వ్యాపారుల ప్రయోజనాలే ముఖ్యమా?అధికారుల నిర్లక్ష్యపు ధోరణి చూస్తుంటే, అక్రమ మద్యం వ్యాపారులకు ఎక్సైజ్ శాఖే వెన్నుదన్నుగా నిలుస్తుందా? అనే సందేహాలు కలుగుతున్నాయి. మాయా దాడులు దాడులు జరిగిన మరుక్షణమే బెల్ట్ షాపులు



యథావిధిగా తెరుచుకుంటున్నాయి. కేసుల గోల్‌మాల్: ఎవరిపై కేసులు పెట్టారో, అసలు సెక్షన్లు నమోదు చేశారో లేదో తెలియని పరిస్థితి. బెల్ట్ షాపుల వల్ల పల్లెల్లో శాంతిభద్రతలు క్షీణిస్తున్నాయని, యువత మత్తుకు బానిసలవుతున్నారని మహిళలు గొల్లుమంటున్నారు. ఈ "తూతూ మంత్రపు" దాడులు ఆపి, క్షేత్రస్థాయిలో బెల్ట్ షాపులను శాశ్వతంగా తొలగించకపోతే ఆందోళనలు ఉధృతం చేస్తామని గ్రామస్తులు హెచ్చరిస్తున్నారు. ఉన్నతాధికారులు స్పందించి, విధుల్లో నిర్లక్ష్యం వహిస్తున్న సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని, బెల్ట్ షాపుల సామ్రాజ్యాన్ని కూల్చివేయాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. అధికారుల తీరు మారకపోతే పంచాయతీలు మద్యం నిలయాలుగా మారే ప్రమాదం పొంచి ఉందని మేధావులు హెచ్చరిస్తున్నారు.

# గత ప్రభుత్వం రోడ్ల అభివృద్ధికి తట్టెడు మట్టి పోసిన పాపాన పోలేదు

## - షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్-హెచ్ఎండిఏ నిధులు రూ. 5 కోట్లతో రోడ్డు పనులు ప్రారంభించిన ఎమ్మెల్యే-హెచ్ఎండిఏ నిధులు రూ.80 కోట్లతో పనులను పూర్తి చేశాం- ఆనందం వ్యక్తం చేసిన రైతులు, ప్రజలు


కొత్తూరు, ఏప్రిల్ 10 (ప్రజా దర్బార్): గత ప్రభుత్వం రోడ్ల అభివృద్ధికి తట్టెడు మట్టిని పోసిన పాపాన పోలేదని రోడ్లన్నీ అస్తవ్యస్తంగా మారడంతో మా ప్రభుత్వంలో రోడ్లకు మహర్దశ చేకూరే విధంగా నిధులను మంజూరు చేసి పనులను పూర్తి చేశామని షాద్ నగర్ ఏమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. కొత్తూరు మండల పరిధిలోని గూడూరు గ్రామపంచాయతీ రెడ్డిపాలెం గ్రామం నుంచి అక్కివాని గూడా గ్రామం వరకు రెడ్డిపాలెం ఊరి మధ్య నుంచి అక్కివాని గూడ వరకు హెచ్ఎండిఏ నిధులు రూ, 5 కోట్లతో శుక్రవారం రోడ్డు పనులను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో రోడ్లు అన్ని అస్తావ్యస్థంగా మారిపోయి ప్రజా ప్రయోజనాలకు ఇబ్బందిగా ఉండేదని ఆయన అన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ హయాంలో రోడ్లకు మహర్దశ కల్పించేందుకు కోట్లాది రూపాయల నిధులతో గ్రామీణ ప్రాంతాలలో సైతం ప్రజలకు రవాణా సౌకర్యం నిమిత్తం సుందరమైన రోడ్లు తీర్చిదిద్దామని ఆయన పేర్కొన్నారు. రూ,5 కోట్లతో రెడ్డిపాలెం గ్రామం నుంచి అక్కి వాని గూడా గ్రామం వరకు రోడ్డు నిర్మాణం పనులను ప్రారంభించినట్లు ఆయన తెలిపారు. హెచ్ఎండిఏ నిధులు రూ, 80 కోట్లతో నియోజకవర్గంలో ఎన్నో పనులను ప్రారంభించి వాటిని పూర్తి చేసినట్లు ఆయన వివరించారు. ప్రధానంగా రైతులు పండించిన పంటలను సకాలంలో మార్కెట్లకు తరలించి సరైన గిట్టుబాటు ధరలు లభించే విధంగా ప్రధానమైన రోడ్డు రవాణా వ్యవస్థను పూర్తి చేసి నట్లు ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ ముంతాజ్ బేగం,మున్సిపల్ కమిషనర్ బాలాజీ,కాంగ్రెస్ పార్టీ మున్సిపాలిటీ అధ్యక్షుడు జాండగూడెం సుదర్శన్ గౌడ్,కొత్తూరు మాజీ ఎంపీపీ



శివశంకర్ గౌడ్, వైస్ చైర్మన్ డోలి రవీందర్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గొంగళ్ల హరినాథ్ రెడ్డి,కౌన్సిలర్ చింతకింది చంద్రకళ రాజేందర్ గౌడ్,సర్పంచులు దయానంద్ గుప్తా, శ్రీ రాములు, చిట్టెం నర్సింహా రెడ్డి,ఉప సర్పంచ్ స్వరూప,మాజీ సర్పంచులు బాలశౌ రెడ్డి,రాం దాస్ నాయక్,జెనిగ జగన్, ఏనుగు జనార్దన్ రెడ్డి,మాజీ ఎంపీటీసీ కుమారస్వామి గౌడ్, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షుడు కర్రోళ్ల సురేందర్, మండల యూత్ అధ్యక్షుడు వన్నాడ శివశంకర్ గౌడ్,నాయకులు వీరమోని దేవేందర్ ముదిరాజ్,ఎల్లారం శేఖర్ రెడ్డి,ఇందూరి శ్రీనివాస్, ఎమ్మె సత్తయ్య,ఆంజనేయులు గౌడ్,గోవింద్ నాయక్, రాజశేఖర్ రెడ్డి, సాయి తేజేశ్వర్, చిల్కమర్రి నరసింహ, నరసింహ గౌడ్,దేవేందర్ గౌడ్,గండేటి రాములు గౌడ్, కూన శివకుమార్ గౌడ్,గండేటి కృష్ణయ్య గౌడ్,పెంటయ్య యాదవ్,కొండారెడ్డి సుమన్,ఏనుగు సుఖేందర్ రెడ్డి,విక్రమ్,అనిల్, తదితరులు పాల్గొన్నారు.

# అటకెక్కిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం --
# కాంట్రాక్టర్ నిర్లక్ష్యంపై లబ్ధిదారుల ఆగ్రహం





(పలిమెల ఏప్రిల్ 10 ప్రజాదర్బార్) జయశంకర్ భూపాలపల్లి జిల్లా, పలిమెల మండలం లోని పైలెట్ ప్రాజెక్టు పంకెన గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన పేదల సొంతింటి కల నెరవేర్చాలని తపనతో మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు ఆదేశాలతో పంకెన గ్రామానికి 155 ఇండ్లు మంజూరు అయినప్పటికీ చాలామంది పేద ప్రజలు ఇల్లు కట్టలేని స్థితిలో ఉండడంతో కాంట్రాక్టర్లకు ఇచ్చి ఇండ్లు ఇచ్చి ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పేదల సొంతింటి కల సాకారం చేయాల్సిన ఇందిరమ్మ ఇళ్ల పథకం పడకేసింది. కాంట్రాక్టర్ల నిర్లక్ష్యం, వచ్చిన ఇంటి బిల్లును వేరే ఇంటికి పెట్టి బిల్లు ఇచ్చిన లబ్ధిదారుని నిర్మాణ పనులు అర్ధాంతరంగా నిలిచిపోయాయి. నెలలు గడుస్తున్నా ఇళ్లు పూర్తి కాకపోవడంతో లబ్ధిదారులు అద్దె ఇళ్లలో ఉంటూ ఆర్థికంగా చితికిపోతున్నారు. నిర్మాణాలు ఎక్కడివక్కడే.. స్థానిక పలిమెల మండలం పంకెన గ్రామ పరిధిలో ప్రభుత్వం మంజూరు చేసిన ఇందిరమ్మ ఇళ్ల పనులు పునాదుల స్థాయిలోనే ఆగిపోయాయి. కొన్ని చోట్ల గోడలు స్లాబ్ వరకు వచ్చిన పనులను కాంట్రాక్టర్లు మధ్యలోనే వదిలేశారు. అనే సమాచారం. దీనికి ప్రధాన కారణం బిల్లుల చెల్లింపులో ఆలస్యం అని కాంట్రాక్టర్లు చెబుతున్నప్పటికీ, ఇప్పటికే కొందరు లబ్ధిదారులు కాంట్రాక్టర్కు వచ్చిన బిల్లులు ఇచ్చినప్పటికీ కాంట్రాక్టర్ పనిచేయడం లేదు అని లబ్ధిదారులు అంటున్నారు. కాంట్రాక్టర్కు ఇచ్చిన బిల్లును ఇతర పనులకు మళ్లించారనే విమర్శలు వినిపిస్తున్నాయి. లబ్ధిదారుల ఆవేదన.సొంత ఇల్లు వస్తుందన్న ఆశతో ఉన్న కొద్దిపాటి పొదుపును కూడా ఖర్చు చేశాం. ఇప్పుడు కాంట్రాక్టర్ పనులు ఆపేయడంతో ఇటు ఇల్లు లేక, అటు అద్దె కట్టలేక నానా అవస్థలు పడుతున్నాం" అని లబ్ధిదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వర్షాకాలం వస్తే సగం కట్టిన గోడలు కూలిపోయే ప్రమాదం ఉందని వారు భయపడుతున్నారు.అధికారుల పర్యవేక్షణ చేసి ?నిర్మాణ పనులను పర్యవేక్షించాల్సిన హౌసింగ్ అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి కాంట్రాక్టర్లకు త్వరగా పూర్తి చేయాలి అని అధికారులు చెబితే బాగుండు అని లబ్ధిదారులు అనుకుంటున్నారు. కొంతమంది ప్రజలు కాంట్రాక్టర్ పనులు ఆపేసినా అధికారులు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ముఖ్య డిమాండ్లు: వెంటనే కాంట్రాక్టర్‌పై విచారణ జరిపి పనులు ప్రారంభించేలా చూడాలి. పెండింగ్‌లో ఉన్న బిల్లులను తక్షణమే విడుదల చేయాలి. గడువులోగా ఇళ్లను పూర్తి చేసి లబ్ధిదారులకు అప్పగించాలి. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి, నిలిచిపోయిన ఇందిరమ్మ ఇళ్ల పనులను పూర్తి చేయాలని బాధితులు కోరుతున్నారు.

# అరైవ్- అలైవ్ వీక్' విజయవంతం చేద్దాం
# జిల్లా ప్రజలందరూ భాగస్వామ్యం కావాలి


## ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు



మెదక్ ప్రతినిధి,ఏప్రిల్ 10: ( ప్రజా దర్బార్ ) రోడ్డు ప్రమాదాలను తగ్గించడమే లక్ష్యంగా ఈ నెల 13వ తేదీ నుంచి 18వ తేదీ వరకు నిర్వహించనున్న "అరైవ్- అలైవ్ వీక్" కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు, పిలుపునిచ్చారు. ప్రజాపాలన--ప్రగతి ప్రణాళికలో భాగంగా చేపడుతున్న ఈ కార్యక్రమంలో అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ప్రతి సంవత్సరం రోడ్డు ప్రమాదాల వల్ల అనేక మంది ప్రాణాలు కోల్పోతున్నారని, గ్రామీణ ప్రాంతాల్లో కూడా ట్రాఫిక్ నియమాలు, రోడ్డు భద్రతపై విస్తృత అవగాహన కల్పించడం అత్యవసరమని ఎస్పీ తెలిపారు. గ్రామ స్థాయిలో ప్రజలు చురుకుగా పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు.గ్రామ సర్పంచ్ అధ్యక్షతన 8--9 మంది సభ్యులతో రోడ్ సేఫ్టీ కమిటీలు ఏర్పాటు చేయనున్నారు. రిటైర్డ్ టీచర్లు, వైద్యులు, ఆశా/అంగన్‌వాడీ సిబ్బంది, యువజన సంఘాలు, ప్రభుత్వ ఉద్యోగులను సభ్యులుగా చేర్చి, కనీసం ముగ్గురు మహిళలకు ప్రాధాన్యం ఇస్తారు. రోడ్డు భద్రతపై ప్రమాణ స్వీకారం నిర్వహించి, గుంతలు పూడ్చడం, ఓపెన్ వెల్స్ మూసివేయడం, పొదలు తొలగించడం వంటి చర్యలు చేపడతారు. అవగాహన కోసం వాట్సాప్ గ్రూపులు ఏర్పాటు చేయనున్నారు.అంబేద్కర్ జయంతి సందర్భంగా ట్రాఫిక్ నిబంధనలు పాటించేందుకు ప్రతిజ్ఞ కార్యక్రమాలు నిర్వహిస్తారు. ప్రమాదాలు ఎక్కువగా జరిగే జంక్షన్లను గుర్తించి జీబ్రా క్రాసింగ్‌లు, లేన్ మార్కింగ్‌లు పునరుద్ధరిస్తారు. బ్లాక్ స్పాట్స్ వద్ద రంబుల్ స్ట్రిప్స్, వార్నింగ్ బోర్డులు, లైటింగ్ మెరుగుదల చేపడతారు. విద్యార్థుల్లో రోడ్డు భద్రతపై అవగాహన పెంచేందుకు హెల్మెట్, సీట్‌బెల్ట్ వినియోగం, సురక్షిత రోడ్డు దాటే విధానంపై ప్రదర్శనలు నిర్వహిస్తారు. స్కూల్ ప్రాంగణాల్లో వార్నింగ్ బోర్డులు ఏర్పాటు చేసి హ్యూమన్ చైన్ కార్యక్రమాలు చేపడతారు. పిల్లల ద్వారా తల్లిదండ్రులకు అవగాహన కల్పిస్తారు.సోషల్ మీడియా ద్వారా రోడ్డు భద్రతపై విస్తృత ప్రచారం చేపడతారు. డ్రైవర్ల లైసెన్సులు, వాహన పత్రాలు తనిఖీ చేసి ఆటో రిక్షాలపై ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తారు. ఓవర్లోడింగ్, నిర్లక్ష్య డ్రైవింగ్‌పై కఠిన చర్యలు తీసుకుంటారు.రోడ్డు ప్రమాదాల సమయంలో అత్యవసర స్పందనపై శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తారు. పోలీస్, అంబులెన్స్ సిబ్బంది, వాలంటీర్లకు ఫస్ట్ ఎయిడ్, గోల్డెన్ అవర్ ప్రాముఖ్యతపై అవగాహన కల్పిస్తారు.ట్రాఫిక్ ఉల్లంఘనదారు లకు జరిమానాల బదులు కౌన్సెలింగ్ నిర్వహిస్తారు. స్కూల్ బస్సుల భద్రత తనిఖీలు చేసి, స్కూల్ జోన్‌లలో జీబ్రా క్రాసింగ్‌లు, సూచికలు ఏర్పాటు చేస్తారు. "స్లో డౌన్ -- స్కూల్ జోన్" వంటి హెచ్చరికల ద్వారా విద్యార్థుల భద్రతపై ప్రత్యేక దృష్టి సారిస్తారు. ఈ కార్యక్రమం విజయవంతం కావాలంటే జిల్లా ప్రజలందరూ భాగస్వామ్యం కావాలని ఎస్పీ పిలుపునిచ్చారు. "స్పీడ్ తగ్గించుజీవితం కాపాడు", "జాగ్రత్తగా నడపు -- సురక్షితంగా చేరుకో" అనే సందేశంతో ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమాలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు.

# చీర్యాల లక్ష్మీనరసింహ స్వామివారి 18వ వార్షిక బ్రహ్మోత్సవం
# ప్రముఖులకు ఆహ్వాన పత్రిక అందజేసిన చైర్మన్.

కీసరఏప్రిల్ 10, ప్రజా దర్బార్:భక్తుల కోరిన కోరికలు తీర్చే కొంగు బంగారు దేవుడు చీర్యాల లక్ష్మీనరసింహస్వామి. స్వామివారి 18వ వార్షిక బ్రహ్మోత్సవాలు ఈనెల 12 నుండి 15 వరకు జరగనున్నాయని ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త మల్లరపులక్ష్మీనారాయణ గౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రతి ఏటా శ్రీశ్రీశ్రీ చీర్యాల లక్ష్మీనరసింహస్వామి వారి బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతాయనీ ఆదివారం రోజున సాయంత్రం 5 గంటలకు ఆలయ చైర్మన్ మల్లారపు లక్ష్మీ నారాయణ ఇంటి దగ్గర నుండి చీర్యాల గ్రామంలో ఊరేగింపుగా తిరిగి స్వామి వారు మరల దేవాలయానికి చేరుకుంటారు. సోమవారం రోజున స్వామివారికి పంచామృత నవ కళాశాభిషేకం, విశ్వక్సేన పూజ,పుణ్యావ చనం,రక్షాబంధనం, అఖండ జ్యోతి స్థాపన, అంకురార్పణ,అగ్ని ప్రతిష్ట, సుదర్శన నర సింహయాగం వివిధ పూజా కార్యక్రమాలు ప్రారంభమవుతాయన్నారు. బ్రహ్మోత్సవాల దృశ్య స్వామి వారికి దర్శనికై వచ్చే భక్తుల సౌకార్యార్థం మంచినీటి సౌకర్యంచలువ పందిర్లు,కేర్ హాస్పిటల్ వారిచే మెడికల్ క్యాంపు, ఈసీఐఎల్ సోలిస్ హాస్పిటల్ వారిచే ఉచిత మజ్జిగ పంపిణీ నిర్వహిస్తున్నట్టుగా తెలిపారు.అష్టాదశ 18 వ వార్షిక బ్రహ్మోత్సవాలకు గడ్డం ప్రసాద్ తెలంగాణ అసెంబ్లీ స్పీకర్,పొన్నం ప్రభాకర్ రవాణా శాఖ మంత్రివర్యులు, దామోదర్ రాజనర్సింహ ఆరోగ్య శాఖ మంత్రివర్యులు,రాజ్యసభ సభ్యులు వేం నరేందర్ రెడ్డి,నవీన్ మిట్టల్ ఐఏఎస్ తెలంగాణ రాష్ట్ర స్పెషల్ చీఫ్ సెక్రటరీ విద్యుత్ శాఖ,మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా మెజిస్ట్రేట్ కలెక్టర్ మను చౌదరి,మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా అడిషనల్ కలెక్టర్ విజయేందర్ రెడ్డి,మాజీ మంత్రివర్యులు మేడ్చల్ జిల్లా శాసనసభ్యులు మల్లారెడ్డి,మల్కాజ్ గిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్,మాజీ మంత్రి ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి,రామగుండం శాసనసభ్యులు మక్కన్ సింగ్ రాజ్



ఠాకూర్,ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి,మల్కాజ్ గిరి శాసనసభ్యులు మర్రి రాజశేఖర్ రెడ్డి,మేడ్చల్ జిల్లా డిసిసి అధ్యక్షులు వజ్రేశ్ యాదవ్,మేడ్చల్ మాజీ శాసనసభ్యులు సుధీర్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నక్క ప్రభాకర్ గౌడ్,తెలంగాణ రాష్ట్ర భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు రామచంద్రరావు,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు హరి వర్ధన్ రెడ్డి,కల్వకుంట్ల కవిత తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు,ఆహ్వాన పత్రికలను ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త మల్లరపులక్ష్మీనారాయణ గౌడ్ అందజేశారు.

# పర్యావరణ పరిరక్షణపై 'టెంపెస్ట్ అడ్వర్టైజింగ్'కు అవార్డులు

హైదరాబాద్, ఏప్రిల్ 10 (ప్రజా దర్బార్) : ప్రతిష్టాత్మకమైన ఐఏఏ ఆలివ్ క్రౌన్ అవార్డ్స్-26లో టెంపెస్ట్ అడ్వర్టైజింగ్ సంస్థ 'ప్రెస్ అన్‌రిలీజ్డ్' విభాగంలో రెండు అవార్డులను గెలుచుకున్నట్లు టెంపెస్ట్ అడ్వర్టైజింగ్ సంస్థ ప్రతినిధులు వీపీ సంజయ్ షింద్గీకర్, అభిషేక్ జానా శుక్రవారం నగరంలో విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వారు మాట్లాడుతూ పర్యావరణ హితం లేదా సుస్థిరత అనేది కేవలం మాటల్లో కాకుండా మన వ్యవస్థలు, వినియోగంలో భాగంగా ఉండాలనే కోణంలో ఈ సంస్థ తన ప్రత్యేకతను చాటుకుందని తెలిపారు. దీని ద్వారా పర్యావరణ పరిరక్షణ పట్ల తనకున్న నిబద్ధతను టెంపెస్ట్ అడ్వర్టైజింగ్ మరోసారి నిరూపించుకుందని చెప్పారు. 'ఏఐ ది వాటర్ డీమన్' అనే ప్రచారంతో గోల్డ్ మెడల్ గెలుచుకుందని తెలిపారు. కృత్రిమ మేధ లేదా ఏఐ వెనుక ఉన్న అసలు నిజాన్ని బయట పెట్టిందని తెలిపారు. సిల్వర్ మెడల్ గెలుచుకున్న రెండవ ప్రచారం 'సుర్మయి'




చేపల సంఖ్య తగ్గిపోతున్న తీరును వివరించిందని తెలిపారు. ఈ విజయం ప్రకటనల పరిశ్రమలో వస్తున్న ఒక పెద్ద మార్పును సూచిస్తోందని అన్నారు.

# పాఠశాల ను అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తా

మునుగోడు ఏప్రిల్ 10 (ప్రజాదర్బార్ ) మునుగోడు పట్టణంలోని లక్ష్మీదేవి గూడెం గ్రామ ప్రాథమిక పాఠశాలను మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలను అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని, పాఠశాలకు నూతన భవనాన్ని నిర్మిస్తానని తెలియజేశారు. అనంతరం ఆయన పాఠశాల విద్యార్థులతో సరదాగా కాసేపు ముచ్చటించారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులు పాడిన పాటలను శ్రద్ధగా విని చాలా ఆనందించారు. పాఠశాలలో విద్యార్థుల సంఖ్యను చూసి అదనంగా ఇద్దరు ఉపాధ్యాయులను నియమిస్తానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మునుగోడు గ్రామ సర్పంచ్ పాలకూరి రమాదేవి నరసింహ గౌడ్, ఉప సర్పంచ్ ఉప్పునూతల సుగుణమ్మ యాదయ్య, వార్డు మెంబర్లు, ఆంజనేయస్వామి గుడి కమిటీ, గ్రామ పెద్దలు, మరియు తదితరులు పాల్గొన్నారు.



## నేలకొరిగిన నీలగిరి చెట్టు.



జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 10 (ప్రజా దర్బార్): జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని జిల్లా పంచా యతీరాజ్ కార్యాలయం ఆవరణలో ఉన్న ఓ భారీ వృక్షం శుక్రవారం మధ్యాహ్నం ఒక్కసారిగా కుప్పకూ లింది. ఎంతో కాలంగా ఆఫీస్ ఆవరణలో ఉన్న ఈ వృక్షం విరిగిపడిపోవడంతో అధికారులు, స్థానికులు ఆందోళనకు గురయ్యారు. ఆ సమయంలో అక్కడ ఎవరూ లేకపోవడంతో పెను ప్రమాదం తప్పింది. నేలకొరిగిన వృక్షం ద్విచక్ర వాహనంపై పడటంతో వాహనం ధ్వంసమైంది.

### జీడిమెట్ల డివిజన్ పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ ప్రశిక్షణ మహాభియాన్ కార్యక్రమం,

ప్రజాదర్బార్, కుత్బుల్లాపూర్, ఏప్రిల్,10, భారతీయ జనతా పార్టీ బీజేపీ జాతీయ(మండల/డివిజన్)స్థాయి లో జరుగుతున్న ప్రశిక్షణ (బీజేపీ ట్రైనింగ్ క్యాంపు)లో భాగంగా తెలంగాణ రాష్ట్ర బీజేపీ పార్టీ పిలుపు మేరకు జీడిమెట్ల డివిజన్ అధ్యక్షులు జోగిని రాజు ఆధ్వర్యంలో నిర్వహించిన పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ ప్రశిక్షణ మహాభియాన్ 24 గంటల శిక్షణ తరగతులు విజయవంతంగా నిర్వహించారు కార్యక్రమం లో జీడిమెట్ల డివిజన్ బీజేపీ నాయకులు మరియు కార్యకర్తలతో కలిసి 24 గంటల శిక్షణ తరగతుల లో పాల్గొన్న బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి చెరుకుపల్లి భరత్ సింహా రెడ్డి.



# జీవన్ రెడ్డి బీఆర్ఎస్ లోచేరిక కు సిద్ధం

## - సీనియర్ గులాబీ నేతల్లో ఆందోళన...

## తమ రాజకీయ భవిష్యత్తు పై గుబులు..



ప్రజాదర్బార్,కరీంనగర్ ప్రతినిధి : బీఆర్ఎస్ పార్టీ ప్రస్తుతం ఎదుర్కొంటున్న సంక్షోభం నుంచి గట్టెక్కేందుకు భారీ ఆపరేషన్ ఆకర్ష్‌కు తెరలేపింది. ప్రస్తుతం వరుస వలసలతో డీలా పడ్డ బీఆర్ఎస్ శ్రేణుల్లో ఉత్సాహం నింపడానికి, పార్టీకి ఇంకా భవిష్యత్ ఉందని చాటడానికి కేసీఆర్ ఒక భారీ చేరిక కోసం ప్రయత్నిస్తున్నారు.

ఇందులో భాగంగానే ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో తిరుగులేని ఇమేజ్ ఉన్న సీనియర్ నేత జీవన్ రెడ్డి పేరు తెరపైకి వచ్చింది. కాంగ్రెస్ పార్టీ కి రాజీనామా చేసిన సీనియర్ నేత జీవన్ రెడ్డి బీఆర్ఎస్ పార్టీ అవసరాలకు పనికి వస్తారని భావించిన బీఆర్ఎస్ నాయకులు ఆయనను పార్టీలోకి తీసుకునేందుకు రంగం సిద్ధం చేశారు ఇందులో భాగంగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ జగిత్యాలలో జీవన్ రెడ్డి ఇంటికి స్వయంగా వచ్చి ఆయనను కలిశారు.

**పాత పగలు -- కొత్త సమీకరణాలు**

జీవన్ రెడ్డి రాక నామమాత్రంగానే మారిన నేపథ్యంలో జగిత్యాల, కరీంనగర్ జిల్లాలకు చెందిన గులాబీ పార్టీ నాయకులు ఆయనతో కలిసి పని చేస్తారా లేదా అనే ప్రశ్న ఉత్పన్నమవుతుంది. బీఆర్ఎస్ అధినేత కెసిఆర్ జీవన్ రెడ్డికి పార్టీలో మంచి స్థానం కల్పించి ఆయన సూచన మేరకు నడిస్తే తమ రాజకీయ భవిష్యత్తు ఏమవుతుందో అని ఆందోళన రెండు జిల్లాలకు చెందిన నాయకుల్లో వ్యక్తమవుతోంది.



దశాబ్దాలుగా జగిత్యాలలో జీవన్ రెడ్డికి వ్యతిరేకంగా పోరాడి ఎదిగిన బీఆర్ఎస్ నాయకులు, కేడర్, ఇప్పుడు ఆయనకే జై కొట్టాలంటే జీర్ణించుకోలేకపోతున్నారు.ఎల్ రమణ వంటి నేతలు ఇప్పటికే మౌనంగా ఉన్నారు. మిగతా నాయకుల పరిస్థితి సైతం ఇలాగే ఉంది. నిన్నటి వరకు బద్ధ శత్రువు గా చూసిన నేతను,

నేడు సెక్రటరీ జనరల్ హోదాలో తమ నెత్తిన కూర్చోబెడితే, క్షేత్రస్థాయిలో పార్టీ కోసం పనిచేసిన నాయకులు మనస్తాపానికి గురై, ఇతర పార్టీల వైపు చూసే ప్రమాదం పొంచి ఉంది.

**జిల్లా నేతల అసంతృప్తి**

ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో గంగుల కమలాకర్, కొప్పుల ఈశ్వర్ వంటి సీనియర్ నేతలు పార్టీకి వెన్నెముకగా ఉన్నారు. ఒకవేళ జీవన్ రెడ్డికి పార్టీలో అత్యున్నత ప్రాధాన్యత ఇస్తే, ఈ సీనియర్ల ప్రాభవం తగ్గుతుందనే ఆందోళన వారి అనుచరుల్లో ఉంది. జగిత్యాల రాజకీయాలు ఎప్పుడూ వ్యక్తిగత ఆధిపత్య పోరుతోనే సాగుతుంటాయి. ఈ తరుణంలో జీవన్ రెడ్డి ఎంట్రీ ఇస్తే, జిల్లా వ్యాప్తంగా ఉన్న పాత బీఆర్ఎస్ నేతలు డీమోరలైజ్ అయ్యే అవకాశం ఉంది. అందలం ఎక్కించే వారు అపరిచితులు అయితే, అండగా ఉన్న వారు అన్యాయం అయిపోతారా అనే చర్చ ఇప్పటికే లోకల్ వాట్సాప్ గ్రూపుల్లో సాగుతోంది. రాజకీయాల్లో శాశ్వత శత్రువులు ఉండరనే సామెత ఉన్నప్పటికీ, హైపర్ లోకల్ రాజకీయాల్లో భావోద్వేగాలు కీలక పాత్ర పోషిస్తాయి. జీవన్ రెడ్డి వంటి మేధావి, సీనియర్ నేత పార్టీలోకి వస్తే బీఆర్ఎస్‌కు మేధోపరమైన బలం చేకూరుతుంది నిజమే కానీ, అది స్థానిక సంస్థల ఎన్నికల సమయంలో పార్టీని చీల్చే అవకాశం కూడా ఉంది.

## అభివృద్ధి పనులను పరిశీలించిన మాజీ కార్పొరేటర్



– నాచారం, ఏప్రిల్ 10 (ప్రజాదర్బార్ ) నాచారం హెచ్ఎంటి నగర్ డివిజన్ అన్నపూర్ణ కాలనీ రోడ్ నెంబర్ వన్ లో సిమెంట్ రోడ్డు నిర్మాణ పనులను మాజీ కార్పొరేటర్ శాంతి సాయిజెన్ శేఖర్ శుక్రవారం పర్యవేక్షించారు. గత కొద్ది రోజులుగా వివిధ కారణాల వల్ల రోడ్డు వేయడం ఆలస్యం అవడంతో మాజీ కార్పొరేటర్ అధికారులు మరియు కాంట్రాక్టర్ తో మాట్లాడి రోడ్డు వేయించడం జరిగింది. ఈ రోడ్డు నిర్మాణంపై సంతోషించిన కాలనీవాసులు మాజీ కార్పొరేటర్ ను శాలువాతో సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు నాగభూషణం, విఠల్ యాదవ్, నారాయణ రెడ్డి, కట్ట బుచ్చన్న గౌడ్, షేక్ రఫీక్, సాయిజన్ శేకర్ పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

ప్రజాదర్బార్ న్యూస్/జనగామ రూరల్: ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని డిసిఓ కోదండ రాములు అన్నారు.శుక్రవారం మండలంలోని పెంబర్తి గ్రామంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (పీఏసిఎస్)ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించి మాట్లాడారు.రైతులు తూర్పాల పట్టుకొని నాణ్యమైన వడ్లు తీసుకొచ్చి ప్రభుత్వ మద్దతు ధర క్వింటాకు

ఏ గ్రేడ్ రకానికి రూ.2389,సాధారణ రకం రూ .2369 పొందాలన్నారు.ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ రిజిస్ట్రార్ కార్నెలియోస్,జూనియర్ అసిస్టెంట్ సంతోష్,సిఇఓ రామ్మోహన్,శ్రీను,వినయ్,సెంటర్ ఇంచార్జ్ ఆవుల రాజి రెడ్డి,గ్రామ రైతులు జూకంటి సమ్మయ్య,గుండా శ్రీనివాస్,మంగ సిద్ధిరాములు,హమాలీ యూనియన్ అధ్యక్షుడు మంగ శ్రీకాంత్,ఉపాధ్యక్షుడు నవీన్ మధు,నాగులు, భూమయ్య,చంద్రమౌళి,సిద్ధులు,గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఆయుర్వేద, హోమియోపతి, యునాని సేవలు వినియోగించుకోవాలి:జిల్లా కలెక్టర్

మహబూబాబాద్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 10 (ప్రజాదర్బార్): ఆయుర్వేద, హోమియోపతి, యునాని సేవలు వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ స్నేహ శభాష్ అన్నారు. జిల్లా కలెక్టర్ శుక్రవారం జిల్లా ప్రధాన ఆసుపత్రిలో ఆయుష్ దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరువ చేయాలని ఉద్దేశంతో ఏర్పాటు చేసినటువంటి ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాలలో భాగంగా ఈరోజు ఆయుష్ ఆయుర్వేద, హోమియోపతి, యునాని సేవలు వినియోగించుకోవాలనీ ఈ కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని.. జిల్లా వ్యాప్తంగా అన్ని గురుకుల పాఠశాలలు, హాస్టల్లలో యోగా శిక్షణ తరగతులు ఉదయం 6:30 నుంచి 7:30 వరకు నిర్వహించామని, అదేవిధంగా గ్రామస్థాయిలో ఆయుర్వేద హోమియో యునాని వైద్య శిబిరాలు నిర్వహించారు. ఈ శిబిరాలలో స్థానిక ఆయుష్ వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు. హోమియో వైద్య విధాన స్థాపకులు అయినటువంటి డాక్టర్ శామ్యూల్ హనిమాన్ జన్మదినం సందర్భంగా ఈరోజు హోమియోపతి దినోత్సవం సందర్భంగా ప్రతి సంవత్సరం ఈ కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్రభుత్వ జనరల్ హాస్పిటల్లో ఏర్పాటు చేసినటువంటి ఆరోగ్య శిబిరంలో హోమియోపతి వైద్యులు చైతన్య, రామకృష్ణ, ఆయుర్వేద వైద్యులు పి కిరణ్ కుమార్, వసుంధర దేవి, యునాని వైద్యులు బి శంకర్ డిపిఎం శ్రవణ్ కుమార్, సిబ్బంది ఇందుమతి, పద్మ, అశోక్, సజయ్, మోహన్ ఉన్నారు. ఈ శిబిరాన్ని ఆమె హనిమాన్ చిత్రపటానికి పుష్పమాలవేసి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. శిబిరంలో ఏర్పాటు



చేసినటువంటి ఆయుర్వేద మొక్కల ప్రదర్శనను ఆసక్తిగా తిలకించి తులసి, వేప, ఉసిరి, ద్వారా ఉత్పత్తి అయ్యే మెడిసిన్ గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రతి విభాగానికి చెందిన డాక్టర్లు ప్రజలను పరిశీలించి వివిధ వైద్య సలహాలు సూచనలు అందించారు, ఈ శిబిరంలో (384) మంది వైద్య సేవలు పొందారు. జిల్లాలో (10) ఆయుష్ డిస్పెన్సరీ ఉన్నాయని వాటి ద్వారా ముందుగా తెలిపిన షెడ్యూలు ప్రకారం ప్రజలకు సేవలు అందించాలని తెలిపారు. జిల్లా ప్రధాన కేంద్రశీ తదితర ప్రదేశాలలో ఔషధ మొక్కలను నాటితే ఉపయోగపడుతుందని అందుకు సంబంధించి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని తెలిపారు, ఈ కార్యక్రమంలో డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ రవి రాథోడ్, హాస్పిటల్ సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీనివాసరావు, ప్రసాద్, డాక్టర్ పి కిరణ్ కుమార్, జిల్లా ఆయుష్ ,శ్రవణ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## నిబంధనలకు అనుగుణంగా అర్జీలు పరిష్కరించాలి

### జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్

రాజన్న సిరిసిల్ల, ఏప్రిల్ –10, ప్రజాదర్బార్ ప్రతినిధి : రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా భూభారతి, సాదా బైనామా అర్జీలను పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. భూ భారతి, సాదాబైనామా, వెట్ ల్యాండ్స్, డీమ్డ్ ఫారెస్ట్ అంశాలపై రెవెన్యూ, అటవీ శాఖ, నీటి పారుదల, సర్వే అధికారులతో జిల్లా సమీకృత కార్యాలయాల సము దాయంలో శుక్రవారం జిల్లా అటవీ శాఖ అధికారి బాలమణి, అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ తో కలిసి జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. భూ భారతి, సాదాబైనామా కింద వచ్చిన అర్జీలు ప్రభుత్వ నిబంధనల ప్రకారం పరిష్కరించాలని ఆదేశించారు. జిల్లాలోని అన్ని మండలాలు, రెండు మున్సిపాలిటీల పరిధిలో ఉన్న చెరువులు, రిజర్వాయర్లు, ప్రాజెక్టులు వెట్ ల్యాండ్స్ కిందకు వస్తాయని వివరించారు. రెవెన్యూ అధికారులు, సర్వే శాఖ, అటవీ శాఖ అధికారులు సంయుక్తంగా చెరువులు ఏ సర్వే నంబర్ లో ఉన్నాయి? వాటి విస్తీర్ణం, వాటి సరిహద్దులు గుర్తించాలని ఆదేశించారు. గ్రామాల్లో రెవెన్యూ శాఖకు సంబంధించిన



నిరుపయోగ భూముల్లో డీమ్డ్ ఫారెస్ట్ కింద అటవీ శాఖ అధికారులు అభివృద్ధి చేస్తారని తెలిపారు. తహసీల్దార్లు తమ పరిధిలోని చౌక ధరల దుకాణాలను తనిఖీ చేయాలని, త్వరలో ఏర్పాటు చేయనున్న ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో తనిఖీ చేసి ఏమైనా ఇబ్బందులు ఉంటే సంబంధిత అధికారులకు సమాచారం ఇవ్వాలని ఆదేశించారు. సమావేశంలో సిరిసిల్ల, వేములవాడ ఆర్డీవోలు వెంకటేశ్వర్లు, రాధాభాయ్, జిల్లా సర్వే అధికారి శ్రీనివాస్, నీటి పారుదల శాఖ అధికారులు, తహసీల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

## సెల్ టవర్ వద్దు -- ఆరోగ్యం ముద్దు - బొంతు శ్రీదేవి -

నాచారం, ఏప్రిల్ 10(ప్రజాదర్బార్) సెల్ఈసీ నగర్లో ఇటీవల ఏర్పాటు చేసిన సెల్ టవర్‌పై కాలనీ వాసులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో బొంతు శ్రీదేవి యాదవ్ స్పందించి, సెల్ టవర్ వల్ల కలిగే ఆరోగ్య సమస్యలు మరియు ఇతర అనర్థాల గురించి సెల్ టవర్ అసోసియేషన్ అధ్యక్షుడు శ్రవణ్ కుమార్ గౌడ్ మరియు వారి బృందానికి వివరించారు.ఈసీ నగర్లో సుమారు 70 శాతం మంది సీనియర్ సిటిజన్లు నివసిస్తున్నందున, వారి ఆరోగ్య భద్రతను దృష్టిలో ఉంచుకుని బొంతు శ్రీదేవి యాదవ్ కాలనీ వాసుల సంతకాలను సేకరించి సీఐ గారికి వినతిపత్రాన్ని అందజేశారు. దీనిపై సీఐ సానుకూలంగా స్పందించగా, బోర్డు సభ్యులు ఒక వారం రోజుల గడువు కోరారు.అలాగే కాలనీలో మరో రెండు టవర్స్ కూడా ఇండ్ల మధ్యలో ఉండటంతో, వాటిని కూడా తొలగించేలా చర్యలు తీసుకోవాలని బొంతు శ్రీదేవి యాదవ్ సూచించారు. నివాస ప్రాంతాల్లో సెల్ టవర్స్ ఏర్పాటు చేయకుండా, ఖాళీ ప్రదేశాల్లో మాత్రమే




ఏర్పాటు చేయాలని అధికారులకు ఆమె ఆదేశించారు. ఈ సమస్య పరిష్కారానికి చొరవ తీసుకున్న బొంతు శ్రీదేవి యాదవ్ కాలనీ వాసులు హర్షం వ్యక్తం చేస్తూ కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రజా సమస్యలు తెలుసుకునేందుకే సిపిఐ ఇంటింటి బాట





పరిగి,ఏప్రిల్ 10(ప్రజాదర్బార్):వికారాబాద్ జిల్లా పరిగి మండలంలో మిట్ట కోడూరు గ్రామంలో సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో ఇంటింటికి సిపిఐ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు వెంకటేష్ మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు పార్టీ ఆవిర్భవించి వందేళ్లు దాటిందని గుర్తు చేశారు. దేశాన్ని కార్పొరేట్ శక్తుల నుంచి విముక్తి చేసి సమ సమాజ స్థాపనకు నిరంతరం పోరాటాలు నిర్వహిస్తున్న పార్టీ సిపిఐ పార్టీ అని అన్నారు. భవిష్యత్తులో ప్రజా పోరాటాలు మరింత బలోపేతం చేయాలని భారత కమ్యూనిస్టు పార్టీ అన్ని వర్గాల ప్రజలు సహకారం అందించాలని కోరారు. దేశానికి స్వాతంత్రం వచ్చి 80 సంవత్సరాలు గడుస్తున్న ప్రభుత్వాలు మారుతున్న నేటికీ ప్రజా సమస్యలు నిరుద్యోగం అంటరానితనం అవమానాలు రోజురోజుకు పెరుగుతూనే ఉన్నాయని అన్నారు. దేశంలోని బిజెపి ప్రభుత్వం ప్రజా సమస్యలను పట్టించుకోకుండా ఖనిజ సంపదను కొల్లగొట్టి బడ వ్యాపారస్థుల చేతిలో పెట్టేందుకు మాత్రమే పనిచేస్తుంది అన్నారు. దేశంలో పెరుగుతున్న నిత్యవసర ధరలను నియంత్రించడంలో కేంద్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైంది అన్నారు. రాష్ట్రంలో ఉన్న నిరుపేదలకు ఇళ్ల స్థలాలు ఇల్లు ఇవ్వాలన్నారు. మహిళలకు ఇస్తామన్న 2500 రూపాయలు పెన్షన్ తక్షణమే అమల్లోకి తేవాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సిపిఐ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు ఏప్రిల్ ఒకటో తేదీ నుంచి ఈనెల 10వ తేదీ వరకు అన్ని గ్రామాల్లో ఇంటింటికి పర్యటించి ప్రజల యొక్క సమస్యలను తెలుసుకుని రాబోయే రోజులలో సమస్యల పైన పోరాటాలు కొనసాగిస్తామని ప్రజల యొక్క గొంతుకగా ప్రభుత్వాలను నిలదీస్తామని ప్రజా సమస్యల పరిష్కారమే దిశగా ఎర్రజెండా పోరాడుతుంది అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు రామచంద్రయ్య, నర్సింహులు,వెంకటయ్య , సాయిలు,శ్రీనివాస్, పెంటమ్మ బాలమ్మ,తదితరులు పాల్గొన్నారు.

## మూడవ రోజుకు చేరిన విద్యుత్ ఆర్టిజన్ కార్మికుల నిరసన

ప్రజాదర్బార్ ప్రతినిధి/జనగామ: తెలంగాణ విద్యుత్ ఆర్టిజన్ ఎంప్లాయి జాయింట్ ఆక్షన్ కమిటి తలపెట్టిన నిరవధిక సమ్మెలో బాగంగా నిరసన మూడవ రోజుకు చేరుకున్నది.కార్మికులందరు ఒకే నినాదంతో ముక్త కంఠంతో జనగామ డివిజన్ ఆఫీస్ కు వచ్చి కన్వర్షన్ చేయాలని ఏ.పీ.ఎస్.ఇ.బి రూల్స్ ఆర్టిజన్ కార్మికులకి అన్ మార్డ్ కార్మికులకు వర్తింప చేయాలని ప్రభుత్వాన్ని, యాజమాన్యాన్ని డిమాండ్ చేశారు.ఒకే సంస్థలో ఒకే రూల్స్ ఉండాలని నిరసన వ్యక్తం చేయడం జరిగింది.యాజమాన్యం గానీ, ప్రభుత్వం గాని తమ సమస్యలను పరిష్కరించనిచో రాష్ట్రం అందకారం అవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ నిరసన కార్యక్రమంలో జనగామ జెఎసి చైర్మన్ మాట్ల ప్రభాకర్,కన్వీనర్ బుర్ర మధు,నవీన్ రెడ్డి, కో కన్వీనర్ బాల్నె సురేష్,వైస్ చైర్మన్ బక్క రవి,రాగుల రమేష్ మరియు మహేందర్,ఇంద్రచారి, మల్లయ్య,సంతోష్,కట్టర్స్ కమలాకర్,బాస్కర్.



కనకయ్య,సర్దార్,కార్తీక్, కర్ణకర్,శివరాజ్ మరియు జనగామ జిల్లాలో పని చేస్తున్నా కార్మికులు పాల్గోని నిరసన వ్యక్తం చేయడం జరిగింది.

# ఆయుర్వేదిక్, యునాని, హోమియోపతి వైద్య సేవలను వినియోగించుకోవాలి

## - జిల్లా కలెక్టర్ హైమావతి








**సిద్ధిపేట జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 10 (ప్రజాదర్బార్)** :ప్రభుత్వ సమీకృత ఆయుష్ వైద్యశాలలో ఆయుర్వేదిక్, యునాని, హోమియోపతి వైద్య సేవలను వినియోగించుకోవాలని కలెక్టర్ హైమావతి జిల్లా ప్రజలకు పిలుపునిచ్చారు. శుక్రవారం సిద్దిపేట అర్బన్ మండలం ఎన్సాన్ పల్లి గ్రామ శివారులో గల ప్రభుత్వ సమీకృత ఆయుష్ వైద్యశాలలో ఉచిత ఆయుష్ మెగా వైద్య శిబిరాన్ని కలెక్టర్ ప్రారంభించారు. ప్రభుత్వ సమీకృత ఆయుష్ వైద్యశాలలో ఆయుర్వేదిక్, యునాని, హోమియోపతి ఓపి వార్డులు మరియు మెడిసిన్ పంపిణీ కేంద్రంలోకి వెళ్ళి మెడిసిన్ తనిఖీ చేశారు. మందులు ఇవ్వడమే కాకుండా వాటిని ఎలా వాడాలీ, ఆహారపు అలవాట్లు గూర్చి క్లుప్తంగా వివరించాలని డాక్టర్లను ఆదేశించారు. పలువురు రోగులతో మాట్లాడుతూ మోకాలి నొప్పులు, డైజేషన్ సమస్యలు ఇతరత్ర సమస్యలు ఉన్న ఈ ఆయుష్ లోనే వైద్యం చేయించుకోవాలని ఈ మందులు వాడితే పులుపు ఆహారానికి దూరంగా ఉండాలని, మొక్కజొన్న పజ్జోన్న గడ్కా మరియు రాగి జావా లాంటివి తాగితే దృఢంగా ఉంటారని మంచి ఆహారం తీసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా ఒక్కో వారం ఒక్కో థీమ్ తో కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని ఈ వారం హెల్త్ వీక్ కి కేటాయించిన సందర్భంగా ఆయుష్ వైద్యశాలలో ఉచిత ఆయుష్ మెగా వైద్య శిబిరం ద్వారా ప్రజలకు ఆయుర్వేదిక్, యునాని, హోమియో పతి వైద్య సేవల గూర్చి అవగాహన కల్పించడం జరుగుతుందని తెలిపారు. ఈ ఆయుష్ వైద్యశాలలో ఆయుర్వేదిక్, యునాని, హోమియోపతి సేవలను చికిత్స మరియు ఉచితముగా మందులు అందించడం జరుగుతుందని జిల్లా కేంద్రం అతి సమీపంలో ఉన్నందున ఈ 50 పడకల ఆసుపత్రిలో 24/7 ఓపి సేవలు అందుబాటులో ఉంటాయని తెలిపారు. వృద్ధులకు, దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న ప్రతి ఒక్కరికి ఈ ఆయుష్ కేంద్రంలో వైద్యం చేయించుకుంటే తప్పకుండా నయమవుతుందని సూచించారు. ఈ కేంద్రంలో భవిష్యత్ లో అవసరం ఉన్నవారికి సర్జరీ సేవలు కూడా అందుబాటులో ఉంటాయని తెలిపారు. ఈ వైద్య శాలలో మెడిసిన్ ప్రకృతిలో దొరికే మూలికలతో తయారు చేస్తారు. కావున వైద్యం చేయించుకుంటే కేంద్రం లో చేస్తున్న వైద్యం గూర్చి విస్తృత ప్రచారం చేయాలని జిల్లా కేంద్రం మరియు జిల్లా నలుమూలల నుండి వచ్చి వైద్య సేవలు ఉపయోగించుకోవాలని జిల్లా ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట మున్సిపల్ చైర్పర్సన్ కడవేర్గ మంజుల రాజ్ నర్సు, ఆయుష్ ఆసుపత్రి సూపరిండెంట్ ఉమాదేవి, ఇతర డాక్టర్లు, స్థానిక ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# అన్నా...నన్ను దేవుడే పంపిండు

## - కేసీఆర్ తో కలిసి పని చేస్తా జీవన్ రెడ్డి



**మర్కూక్ ఏప్రిల్ 10 (ప్రజాదర్బార్)** :బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ తో సిద్దిపేట జిల్లాలోని ఎర్రవెల్లి నివాసంలో మాజీ మంత్రి టి. జీవన్ రెడ్డి శుక్రవారం మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. కేసీఆర్ నివాసానికి చేరుకున్న జీవన్ రెడ్డికి, పుష్పగుచ్ఛాలందించి బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆహ్వానించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రులు, కొప్పుల ఈశ్వర్, గంగుల కమలాకర్, ప్రశాంత్ రెడ్డి, ఎమ్మెల్సీ ఎల్ రమణ, కోరుట్ల ఎమ్మెల్యే డా. కె. సంజయ్, మాజీ ఎంపీ జోగినపల్లి సంతోష్ కుమార్, మాజీ ఎమ్మెల్యే కె. విద్యాసాగర్ రావు, జగిత్యాల మాజీ జడ్పీ చైర్ పర్సన్ దంపతులు వసంత సురేశ్, పార్టీ నేతలు గ్యాదరి బాలమల్లు, మారెడ్డి శ్రీనివాస్ రెడ్డి, రాగిడి లక్ష్మారెడ్డి తదితరులున్నారు.

# అంబేద్కర్ జయంతినీ విజయవంతం చేయాలి -సతీష్



**పాలకవీడు, ఏప్రిల్ :10**,నేరేడుచర్లలో జరిగే అంబేద్కర్ జయంతి కార్యక్రమాన్ని ప్రజలందరూ అధిక సంఖ్యలో పాల్గొని దిగ్విజయం చేయాలని పెరుమల్ల సతీష్ అన్నారు శుక్రవారం రోజు పాలకీడు మండల కేంద్రంలో గోడపత్రికలను విడుదల చేస్తూ పాలకీడు గరిడేపల్లి నేరేడుచర్ల మూడు మండలాలలోని అన్ని కులాలు మతాలు రాజకీయ పార్టీలు ఉద్యోగ సంఘాలు విద్యార్థి సంఘాలు కార్మిక సంఘాల ఆధ్వర్యంలో నేరేడుచర్లలో అంగరంగ వైభవంగా ఈనెల 14వ తారీఖున భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి నిర్వహించడం జరుగుతుంది కావున ప్రజలందరూ కూడా ఎక్కువ సంఖ్యలో అంబేద్కర్ జయంతి వేడుకలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు ఈ కార్యక్రమంలో పగడాల మట్టేష్ .శ్రీను హరి నాయక్. వీరబాబు మధు .సుందరయ్య .క్రాంతి కుమార్. సైదులు తదితరులు పాల్గొన్నారు

# సామాజిక సేవలో భాగస్వాములం అవుదాం :సుచరిత సురేందర్ రెడ్డి




**మిర్యాలగూడ ఏప్రిల్ 10 (ప్రజా దర్బార్):–** మిర్యాలగూడ మండలం ఉట్లపల్లి గ్రామంలో గల మేధ ఫౌండేషన్ కార్యాలయంలో గత 20 రోజులుగా నిర్వహిస్తున్న మహిళలకు వేసవి కుట్టుమిషన్ శిక్షణ తరగతులలో భాగంగా శిక్షణ శిబిరాన్ని శుక్రవారం నాడు గ్రామ మాజీ సర్పంచ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,సామాజిక సేవకులు మేడ సురేందర్ రెడ్డి, మాజీ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షురాలు, మహిళా నాయకులు మేడ సుచరితారెడ్డి దంపతులు సందర్శించారు. ఈ సందర్భంగా మేడ సురేందర్ రెడ్డి మాట్లాడుతూ,.. మేధ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న శిక్షణ శిబిరాన్ని గురించి అడిగి తెలుసుకుని మహిళల అభ్యున్నతికి ఇలాంటి సేవా కార్యక్రమాలు దోహదపడతాయని అన్నారు. అలాగే ఈ శిక్షణ తీసుకున్న మహిళలు ఆర్థికంగా పురోగతి సాధించాలనీ, శిక్షణ పొందిన వారు సంస్థలో మళ్ళీ ట్రైనర్స్ గా సేవలందించాలని సూచించారు. ఒక సంస్థ ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నప్పుడు వచ్చే ఆటుపోట్లను తట్టుకుని ముందుకెళ్లాలని మేధ సంస్థ ఫౌండర్స్ పిన్నం వేణుగోపాలచారి , కనుకుంట్ల నాగరాజుకు మార్గ నిర్దేశనం చేశారు.మహిళా నాయకురాలు, సామాజిక సేవకులు శ్రీమతిమేడ సుచరిత రెడ్డి మాట్లాడుతూ,. .మహిళలు ఈ కార్యక్రమంలో శిక్షణ సంపూర్ణంగా నేర్చుకుని సంస్థకు, సంస్థ ట్రైనింగ్ ఇంచార్జ్ శ్రీమతి పిన్నం మాధవి గారికి మంచి పేరు తీసుకురావాలని కోరారు. అలాగే మహిళలు చైతన్య వంతులు అవ్వాలంటే గ్రామీణ ప్రాంతాల్లో నిర్వహిస్తున్న ఇలాంటి శిక్షణ తరగతులు ఉపయోగించుకోవాలన్నారు. అలాగే తమ వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని, ట్రైనింగ్ సెంటర్ ద్వారా మున్ముందు మరిన్ని శిక్షణ శిబిరాలను నిర్వహించాలని ఆశిస్తున్నట్లు తెలిపారు. మరియు యువనాయకులు బొంగరాల కిరణ్ మాట్లాడుతూ,... మేడ సుచరిత సురేందర్ రెడ్డి గారు ఉట్లపల్లి గ్రామంలో ప్రతీ సేవా కార్యక్రమాల్లో పాల్గొని నేటి యువతకు మార్గ నిర్దేశం చేస్తున్న తీరు ఆదర్శనీయం అని కొనియాడారు.మేధ సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు పిన్నం వేణుగోపాలచారి మాట్లాడుతూ,. .ఆహ్వానించగానే మేధ సంస్థ శిక్షణ శిబిరాన్ని సందర్శించిన పెద్దలు మేడ సుచరిత సురేందర్ రెడ్డి గారికి మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలుపుతూ,.. సంస్థకు దాదాపు 10 వేల రూపాయల విలువ చేసే ఒక కుట్టుమిషన్ తో పాటుగా శిక్షణానార్థులకు కత్తెరలు అందచేయడానికి ముందుకొచ్చి, సంస్థ చేస్తున్న కార్యక్రమాల్లో తమ వంతు భాగస్వాములు అవుతున్నందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. సంస్థ చేస్తున్న కార్యక్రమాల్లో సేవా తత్పరత ఉన్నవారు భాగస్వాములు అవ్వాలని, తద్వారా సంస్థ మరిన్ని ఆరోగ్యకరమైన కార్యక్రమాలు చేయగలుగుతామని తెలిపారు. శిక్షణ ఇంచార్జి మాధవి సేవలు మున్ముందు మరింత మందికి తోడ్పాటు అందించాలని ఆశాభావం వ్యక్తం చేశారు. అలాగే సంస్థ నడిపేందుకు తోడ్పాటు అందిస్తున్న ప్రతీ ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు.కుట్టుమిషన్ శిక్షణ ఇంచార్జి పిన్నం మాధవి మాట్లాడుతూ,..శిక్షణ శిబిరాన్ని సందర్శించిన పెద్దలు మేడ సుచరిత సురేందర్ రెడ్డి గార్లకు ధన్యవాదాలు తెలుపుత,..,శిబిరంలో శిక్షణ ఇచ్చేందుకు అవకాశం కల్పించిన సంస్థ ఫౌండర్స్ కు ధన్యవాదాలు తెలుపుతూ. గ్రామీణ ప్రాంతాల్లో మహిళలు ఇంకా చైతన్యం అవ్వాలని అన్నారు. ఈ కార్యక్రమంలో శిక్షణార్థులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# ఇసుక అక్రమ రవాణా అరికట్టడమే లక్ష్యం



**కొత్తపల్లి, మండల్ ఏప్రిల్ 10 ప్రజా దర్బార్ కొత్తపల్లి:** జిల్లాలో ఇసుక అక్రమ రవాణాను అరికట్టడమే లక్ష్యంగా కలెక్టర్ చర్యలు తీసుకుంటు న్నారని మైనింగ్ ఆర్ఎస్ఐ ప్రతాప్రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని వర్కూర్, పెద్దాపూర్, లింగల్ చెడు,గ్రామాల పరిధిలో ప్రవహిస్తున్న పెద్దవాగును ఇరిగే షన్, రెవెన్యూ అధికారులతో కలిసి ఆయన పరిశీ లించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మండల వ్యాప్తంగా నూతనంగా గృహ నిర్మాణాలు చేపట్టినలబ్ధిదారుల పేరిట అక్రమాలకుపాల్పడుతుండగాకలెక్టర్ ఆదేశాల మేరకు ఆన్లైన్ ఇసుక రీచ్లను ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. ఇసుక అవసరమైనవారు ఆన్లైన్లో బుకింగ్ చేసుకున్న రెండు రోజులకే ఇసుక సరఫరా చేసేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో,తాసిల్దార్ జయరాములు. మైనింగ్ ఆర్ ఐ ప్రతాప్ రెడ్డి. ఇరిగేషన్ అధికారి కిషోర్ ఆయా శాఖలఆధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా ఆరోగ్య రక్షణ ప్రభుత్వ ధ్యేయం తెలకపల్లిలో అత్యవసర సేవల కోసం ట్రా మా సెంటర్ ఏర్పాటు చేస్తాం రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ

**నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 10 (ప్రజా దర్బార్ )** ప్రజల ఆరోగ్య రక్షణ కోసం ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో నిరంతరం కృషి చేస్తుందని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి డాక్టర్ దామోదర్ రాజనర్సింహ అన్నారు. శుక్రవారం సాయంత్రం తెలకపల్లి మండల కేంద్రానికి చేరుకున్నవారు మండల కేంద్రంలో నూతనంగా నిర్మాణం చేసిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే డాక్టర్ కూచుకుల్ల రాజేష్ రెడ్డి, కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డిలతో కలిసి వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలకపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అత్యవసర వైద్య సేవల నిమిత్తం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ట్రామా సెంటర్ ఏర్పాటుచేసి24/7 వైద్య సేవలు అందిస్తామని అన్నారు. ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాలలో ప్రజలకు, రోగులకు, నిరంతరం వైద్య సేవలు అందిస్తున్నామని, మారుమూల ఈ ప్రాంత అభివృద్ధి కోసం ప్రజా పాలన ప్రభుత్వం ఎన్నో రకాల సదుపాయాలను, సంక్షేమ ఫలాలను అందిస్తుందని వాటిని ఉపయోగించుకొని అభివృద్ధి చెందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే డాక్టర్ కూచుకుల్ల రాజేష్ రెడ్డి, కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మరియు కుటుంబ సంక్షేమ శాఖ కార్యదర్శి క్రిస్టినా చొంగ్తు, జిల్లా కలెక్టర్ బాధావత్ సంతోష్, కమిషనర్సంగీతన త్యనారాయణ, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి రవి నాయక్, మాజీ ఎంపీపీ బండ పర్వతాలు, మాజీ సింగిల్ విండో వైస్ చైర్మన్ ఎం యాదయ్య,స్థానిక సర్పంచ్



కొమ్ము చంద్రశేఖర్, ఉప సర్పంచ్ వారణాసి శ్రీనివాసులు, మండల వైద్య ఆరోగ్యశాఖ అధికారులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# జాతీయ స్థాయిలో మెరిసిన ఆదిలాబాద్ ఆణిముత్యం..

## - అభినందించిన జిల్లా కలెక్టర్ రాజర్షి షా..





**ప్రజాదర్బార్ ఆదిలాబాద్ ప్రతినిధి ఏప్రిల్ 10:**దేశ రక్షణ కోసం సరిహద్దుల్లో ప్రాణాలను పణంగా పెట్టి పోరాడే సైనికుల త్యాగాన్ని తన అక్షరాల్లో అద్భుతంగా ప్రతిబింబించిన ఆదిలాబాద్ జిల్లా విద్యార్థి కాంబ్లే రిషాంత్ జాతీయ స్థాయిలో ప్రత్యేక గుర్తింపు పొందాడు. కేంద్ర రక్షణ శాఖ నిర్వహించిన ప్రతిష్టాత్మక 'వీరగాథ 5.0' పోటీలలో అతను తన ప్రతిభను చాటుకొని జిల్లా కీర్తిని దేశవ్యాప్తంగా చాటాడు.గాదిగూడ మండలం బుద్ధమహర్ గూడ అనే మారుమూల గ్రామానికి చెందిన రిషాంత్, సైనికుల వీరత్వాన్ని హృదయాన్ని కదిలించేలా కవిత్వంగా ఆవిష్కరించాడు. దేశవ్యాప్తంగా వేల సంఖ్యలో వచ్చిన ఎంట్రీలలో అతని కవితలు ప్రత్యేకంగా నిలిచాయి. అతని ప్రతిభను గుర్తించిన కేంద్ర రక్షణ శాఖ కార్యదర్శి స్వయంగా అభినందిస్తూ ప్రశంసా పత్రంతో పాటు మెడల్ను అందజేశారు.జాతీయ స్థాయిలో మెరిసిన రిషాంత్ను జిల్లా కలెక్టర్ రాజర్షి షా శుక్రవారం తన క్యాంపు కార్యాలయంలో ప్రత్యేకంగా సన్మానించారు. శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ,"మారుమూల గ్రామం నుండి వచ్చిన విద్యార్థి జాతీయ వేదికపై గుర్తింపు పొందడం జిల్లాకే గర్వకారణం. రిషాంత్ భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆశిస్తున్నాను" అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్, డి ఈ ఓ రాజేశ్వర్, అధికారులు అజయ్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# సామూహిక వివాహాలు నిర్వహించడం హర్షణీయం

## - సామూహిక వివాహాలు నిర్వహించడం హర్షనీయం.. - దసనాపూర్ లో షెడ్ మంజూరు కి కృషి చేస్తా.. - బిజెపి నిర్మల్ జిల్లా అధ్యక్షుడు రితేష్ రాథోడ్..



**ప్రజాదర్బార్ ఇంద్రవెల్లి ఏప్రిల్ 10:** ఆదిలాబాద్ జిల్లా ఉట్నూర్ ఏజెన్సీ ప్రాంతంలో ఆంద్ ఆదివాసి గిరిజనులు గత 33 ఏళ్లుగా సామూహిక వివాహాలు నిర్వహించడం హర్షణీయమని బిజెపి నిర్మల్ జిల్లా అధ్యక్షుడు రితేష్ రాథోడ్ అన్నారు. శుక్రవారం ఇంద్రవెల్లి మండలం దస్నాపూర్ గ్రామంలో ఆంద్ ఆదివాసి గిరిజనులు నిర్వహించిన సామూహిక వివాహాలకు హాజరయ్యారు. ఈ సందర్భంగా నూతన వధూవరులను ఆశీర్వదించడంతోపాటు తనవంతుగా నూతన వధువులకు ఆర్థిక సాయం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దస్నాపూర్ గ్రామంలో సామూహిక వివాహ మేళా నిర్వహించినప్పటి నుండి తన తండ్రి గారైన దివంగత నేత , మాజీ ఎంపీ రాథోడ్ రమేష్ తో పాటు తన తల్లి గారైన మాజీ ఎమ్మెల్యే సుమన్ రాథోడ్ లు ప్రతి ఏటా సామూహిక వివాహాలకు హాజరవుత ున్నారని హాజరు అయ్యే వారిని గుర్తు చేశారు. తన తల్లి గారైన మాజీ ఎమ్మెల్యే సుమన్ రాథోడ్ ఈరోజు జరిగే సామూహిక వివాహాల కార్యక్రమానికి వెళ్లాలని ఆదేశించారని గుర్తు చేశారు. ప్రతి ఏటా నిర్వహించే సామూహిక వివాహ కార్యక్రమాలకు షెడ్డు నిర్మించుటకు తన వంతు కృషి చేస్తానని వారికి హామీ ఇచ్చారు. వివాహ కార్యక్రమంలో దస్లాపూర్ సర్పంచ్ రాందాస్, గ్రామ పటేల్ పుండలిక్, నిర్వాహకులు మారుతి, రాందాస్, కేశవులతోపాటు ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని ఆదివాసి ఆంద్ గిరిజనులు, పక్క రాష్ట్రమైన మహారాష్ట్ర నుండి ఆంధ్ర ఆదివాసి గిరిజనులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కార్పొరేటర్ విజయలక్ష్మి కుటుంబాన్ని పరామర్శించిన కోనేరు

**పాల్వంచ ప్రజాదర్బార్ ఏప్రిల్ 10**:పాల్వంచ మండలంలో ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో 34వ డివిజన్ (కరకవాగు) కార్పొరేటర్ బట్టు విజయలక్ష్మి -- బట్టు లక్ష్మణ్ నాయక్ దంపతుల చిన్న కుమారుడు విక్కీ అఖిల్ నందన్ నాయక్ మృతి చెందిన విషయం తెలిసిందే. ఈ విషాద ఘటనపై కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కోనేరు సత్యనారాయణ (చిన్ని) గారు తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన బాధిత కుటుంబాన్ని వారి నివాసంలో పరామర్శించి, కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి, మృతుడి ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షించారు. ఇలాంటి విషాదాన్ని తట్టుకునే శక్తిని కుటుంబానికి ఇవ్వాలని దేవుని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పాల్వంచ టౌన్ ప్రెసిడెంట్ నూకాల రంగారావు, 59వ



డివిజన్ కార్పొరేటర్ రవి రాంబాబు, 55వ డివిజన్ కార్పొరేటర్ హరిహరన్ యాదవ్, తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ సేవాదళ్ రాష్ట్ర జాయింట్ సెక్రటరీ ఎస్.జె.కె. అహ్మద్, 39వ డివిజన్ నాయకులు జొన్నాడ కృష్ణ, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# సీఎం సహాయనిధి చెక్కులను అందజేసిన తెలంగాణ రాష్ట్ర ఎఖఖీ×ణజ కార్పొరేషన్ చైర్మన్ శ్రీ చల్లా నరసింహారెడ్డి గారు

**ప్రజాదర్బార్ మహేశ్వరం ఏప్రిల్. 10**రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం. కడ్తల్ మండల పరిధిలోని ఓంపుగూడకి చెందిన పోతుగంటి. శివ.అండాలుకు సీఎం సహాయ నిధి ద్వారా మంజూరైన చెక్కును తెలంగాణ.రాష్ట్ర కార్పొరేషన్ చైర్మన్ చల్లా నరసింహా రెడ్డి గారి చేతుల మీదుగా అందచేశారు.. వారు రాష్ట్ర ముఖ్యమంత్రి. రేవంత్ రెడ్డి మరియు రాష్ట్ర కార్పొరేషన్ చైర్మన్ చల్లా నరసింహా రెడ్డి గార్లకి ప్రత్యేక ధన్యవాదాలు



తెలియజేసారు. ఈ కార్యక్రమంలో సుభాష్ రెడ్డి, మురళి గౌడ్,నర్సింహా మహేశ్వరం ప్రజాదర్బార్ ,రిపోర్టర్. మాస్కు జంగయ్య.తదితరులు పాల్గొన్నారు.

# కేసీఆర్ ఫోన్‌తో కదిలిన యంత్రాంగం

## -కొండపోచమ్మ సాగర్ నుంచి కాలువలకు నీటి విడుదల

**హైదరాబాద్ ప్రజాదర్బార్ ఏప్రిల్ 10:** ఆయన అధికారంలో లేకపోవచ్చు..కానీ ఆయన మాటకు ఉన్న పవర్ మాత్రం తగ్గలేదని మరోసారి నిరూపితమైంది. గులాబీ దళపతి,మాజీ సీఎం కేసీఆర్ ఒక్క ఫోన్ కాల్ చేస్తే చాలు.పనులు పరుగులు పెడతాయని సిద్దిపేట జిల్లా కొండపోచమ్మ సాగర్ సాక్షిగా తేలిపోయింది.సారు ఫామ్ హౌస్‌కే పరిమితమయ్యారు అని విమర్శించే ప్రత్యర్థులకు ఆయన ఎక్కడున్నా శాసించగలరని కేసీఆర్ తన స్టైల్‌లో సమాధానమిచ్చారు.సిద్దిపేట జిల్లా ములుగు మండలంలోని కొట్యాల,అల్లీనగర్,అడవి మజీద్,క్షీరసాగర్ వంటి గ్రామాల్లో వందలాది ఎకరాల పంట పొలాలు నీరు లేక కళ్లముందే ఎండిపోతున్నాయి. కొండపోచమ్మ సాగర్ నుంచి సంగారెడ్డి,ఆలేరు కాలువలకు నీటిని వదులుతున్నా.తమ గ్రామాల కాలువలకు మాత్రం నీరు రావడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు.అధికారుల చుట్టూ తిరిగినా ఫలితం లేకపోవడంతో ,విసిగిపోయిన రైతులు డీసీసీబీ మాజీ డైరెక్టర్ అంజిరెడ్డిని ఆశ్రయించారు.

**సీన్ లోకి ఎంట్రీ ఇచ్చిన 'ఎర్రవల్లి' బాస్!**

రైతుల కష్టాన్ని విన్న అంజిరెడ్డి నేరుగా ఎర్రవల్లి వ్యవసాయ క్షేత్రంలో ఉన్న కేసీఆర్‌ను కలిశారు.ఎండిపోతున్న పంటల ఫోటోలను చూసిన కేసీఆర్,క్షణం కూడా ఆలస్యం చేయకుండా నీటిపారుదల శాఖ ఉన్నతాధికారులకు ఫోన్ చేశారు.రైతు కంట కన్నీరు రాకూడదు..పంటలు ఎండిపోతుంటే అధికారులు ఏం చేస్తున్నారు? వెంటనే నీటిని విడుదల చేయండి అంటూ తనదైన శైలిలో సూచించారు.

**హుటాహుటిన పరుగులు పెట్టిన యంత్రాంగం!**

ఆశ్చర్యకరంగా..కేసీఆర్ ఫోన్ చేసిన కాసేపటికే అధికార యంత్రాంగంలో చలనం వచ్చింది.అప్పటివరకు సవాలక్ష కారణాలు చెప్పిన అధికారులు,మాజీ సీఎం ఆదేశాలతో వెంటనే అలర్ట్ అయ్యారు.హుటాహుటిన కొండపోచమ్మ సాగర్ నుంచి కాలువలకు నీటిని విడుదల చేశారు.కాలువల్లో నీరు ఉరకలెత్తుతుంటే రైతుల కళ్లలో ఆనందం వెల్లివిరిసింది.

**సోషల్ మీడియాలో వైరల్**

ఈ ఘటన ఇప్పుడు తెలంగాణ రాజకీయాల్లో హాట్ టాపిక్‌గా మారింది.అధికారంలో లేకపోయినా కేసీఆర్ ఒక ఫోన్ కాల్‌తో యంత్రాంగాన్ని పరుగులు పెట్టించడంపై సోషల్ మీడియాలో నెటిజన్లు రకరకాలుగా స్పందిస్తున్నారు.సీఎం సీటులో ఉన్నా లేకున్నా.కేసీఆర్ క్రేజ్ వేరు అంటూ ఆయన అభిమానులు పోస్టులు పెడుతున్నారు.ఫామ్ హౌస్ నుంచే పాలనను శాసించగల సత్తా ఆయనకు ఉందని ఈ ఘటనతో మరోసారి స్పష్టమైంది.తమ పంటలను కాపాడిన కేసీఆర్‌కు ఆయా గ్రామాల రైతులు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలుపుతున్నారు.



## రిటైర్డ్ ఉద్యోగుల బెనిఫిట్స్‌పై హైకోర్టు ఆగ్రహం

### -జూన్ 10లోపు చెల్లింపులు పూర్తి చేయాలని ఆదేశం



హైదరాబాద్ ప్రజాదర్బార్ ఏప్రిల్ 10: రిటైర్డ్ ఉద్యోగుల బెనిఫిట్స్ చెల్లింపుల విషయంలో నిర్లక్ష్యం ప్రదర్శిస్తున్న ఆర్థిక శాఖపై హైకోర్టు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసింది.తమకు రావాల్సిన డబ్బులు ఇవ్వడంలో ఆలస్యం ఎందుకని ప్రశ్నించింది.బెనిఫిట్స్ అందడం లేదని రిటైర్డ్ ఉద్యోగులు దాఖలు చేసిన 754 పిటిషన్లపై విచారణ జరిపిన కోర్టు,ప్రతి పిటిషన్‌లో చెల్లింపుల వివరాలతో నివేదిక సమర్పించాలని ఆదేశించింది.రిటైర్డ్ ఉద్యోగులు సున్నితమైన వర్గమని,వారి సమస్యలను నిర్లక్ష్యం చేయరాదని పేర్కొంది.కేసును జూన్ 10కు వాయిదా వేస్తూ,ఆలోపు అన్ని బెనిఫిట్స్ చెల్లింపులు పూర్తిచేయాలని ప్రభుత్వంకు స్పష్టం చేసింది.

# రైల్వే రెండో లైన్ భూసేకరణపై తీవ్ర ఆందోళన

## - రైతులకు మార్కెట్ ధర ప్రకారం పరిహారం ఇవ్వాలి
## -సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ



**యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి ప్రజాదర్బార్ ఏప్రిల్ 10:** నడికుడి నుండి బీబీనగర్ వరకు చేపట్టనున్న రైల్వే రెండో లైన్ (ట్రాక్) నిర్మాణంలో భూములు కోల్పోతున్న రైతులకు బహిరంగ మార్కెట్ ధర ప్రకారం ఎకరానికి రూ. 1.50 కోట్లు నష్టపరిహారం చెల్లించాలని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు.శుక్రవారం భువనగిరి మండలంలోని అనాజిపురం గ్రామంలో నిర్వహించిన సీపీఎం పోరుబాట కార్యక్రమంలో ఆయన రైతులతో ముఖాముఖిగా మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ,ప్రభుత్వ అవసరాల పేరుతో భూములు కోల్పోతున్న రైతులు తీవ్ర నష్టానికి గురవుతున్నారని,తగిన పరిహారం లేక ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.అనాజిపురంలో భూమి బహిరంగ మార్కెట్లో ఎకరానికి రూ. 1.50 కోట్లకు పైగా విలువ పలుకుతుండగా,ప్రభుత్వం మాత్రం రిజిస్ట్రేషన్ ధర ప్రకారం రూ. 22 లక్షలు మాత్రమే ఇవ్వడం అన్యాయమని ఆయన విమర్శించారు. ఇప్పటికైనా స్థానిక ప్రజాప్రతినిధులు,జిల్లా అధికారులు జోక్యం చేసుకుని మార్కెట్ ధర ప్రకారం పరిహారం ఇప్పించాలని,అలాగే భూములు కోల్పోతున్న ప్రతి రైతు కుటుంబానికి ఒకరికి ఉద్యోగం కల్పించేలా చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.కార్యక్రమంలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు దయ్యాల నర్సింహ,మండల కార్యదర్శి పల్లెర్ల అంజయ్య,మండల కార్యదర్శివర్గ సభ్యులు ఏదనూరి మల్లేశం,సిపిఎం సీనియర్ నాయకులు గునుగుంట్ల శ్రీనివాస్,గ్రామ సర్పంచ్ రాయపురం సురేష్ ,సిపిఎం శాఖ కార్యదర్శి ఏదునూరి వెంకటేష్,సిపిఎం గ్రామ నాయకులు తోటకూరి మల్లేష్,బొల్లెపల్లి ప్రవీణ్,రైతులు ఏదునూరి శ్రీశైలం,అందె శ్రీనివాస్, గోగు మల్లేశం, ఏదునూరి కేశవులు,రైతులు పాల్గొన్నారు.

# మండుతున్న ఎండలు

## - త్రాగునీరు లేక ఇబ్బందులు పడుతున్న ప్రజలు
## -చలివేంద్రాలు ఏర్పాటు చేయాలని విన్నపం



**గుండాల ప్రజాదర్బార్ ఏప్రిల్ 10:** మండుతున్న ఎండల కారణంగా చలివేంద్రాలు ఏర్పాటు చేయాలని గుండాల మండల ప్రజలు కోరుతున్నారు.ఆఫీసు పనుల మీద మండల ఆఫీసులకు వచ్చేవారు త్రాగునీరు లేక ఇబ్బందులు పడుతున్నారు.వ్యవసాయ,రెవెన్యూ, మహిళా సంఘాల సభ్యులు,పోలీస్ స్టేషన్ పనుల తో పాటు అన్ని శాఖల ఆఫీసులు మండల కేంద్రంలో ఉండడంతో మండలంలోని 20 గ్రామ పంచాయతీల ప్రజలు పనుల నిమిత్తం మండల కేంద్రానికి వస్తారు.ఎండల తీవ్రత పెరుగుతుండడంతో త్రాగునీరు దొరకక ప్రజలు బెంబేలెత్తుతున్నారు.వాటర్ బాటిల్ కొనుక్కోలేక,దాహంతో ఉండాల్సి వస్తుందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఎండాకాలంలో డిహైడ్రేషన్ భారిన పడకుండా ఉండడానికి తగినంత నీరు తాగాలని డాక్టర్లు హెచ్చరిస్తున్నారు. మండల కేంద్రంలోని మండల రెవెన్యూ, మండల పరిషత్ ఆఫీసులకు వచ్చే ప్రజలు త్రాగునీరు దొరకక తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని తెలుపారు.దాతలు,స్వచ్ఛంద సంస్థలు స్పందించి ఆఫీసు పనుల నిమిత్తం వచ్చే ప్రజల దాహార్తిని తీర్చడానికి మండల పరిషత్ ఆఫీసు ప్రాంగణంలో చలివేంద్రాలు ఏర్పాటు చేయాలని మండల ప్రజలు కోరుతున్నారు.

# భువనగిరిలో హెల్త్ వీక్--5లో యోగా,మెగా ఆయుష్ వైద్య శిబిరం

## -182 మంది రోగులకు చికిత్స



**యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి ప్రజాదర్బార్ ఏప్రిల్ 10:** [illegible] ప్రణాళికలో భాగంగా యాదాద్రి భువనగిరి జిల్లాలో హెల్త్ వీక్--5 కార్యక్రమాలు కొనసాగుతున్నాయి.ఇందులో భాగంగా గురువారం ఆయుష్ ,హోమియోపతి దినోత్సవం సందర్భంగా జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో యోగా కార్యక్రమం నిర్వహించారు.హోమియోపతి వైద్యశాస్త్ర పితామహుడు డా.సి.ఎఫ్.శామ్యూల్ హానిమన్ 271వ జయంతిని పురస్కరించుకొని నిర్వహించిన ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా.ఎం.మనోహర్ అధ్యక్షత వహించారు.ఉదయం 6:30 నుండి 7:30 వరకు నిర్వహించిన యోగా సెషన్‌లో సుమారు 70 మంది అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.ఈ సందర్భంగా డా.మనోహర్ మాట్లాడుతూ యోగా శారీరక,మానసిక ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుందని,రోజువారీ సాధన ద్వారా రోగనిరోధక శక్తి పెరిగి సంపూర్ణ ఆరోగ్యం పొందవచ్చని తెలిపారు.అనంతరం హోమియోపతి ,ఆయుర్వేద,యునాని వైద్య విధానాలతో కూడిన మెగా ఆయుష్ వైద్య శిబిరాన్ని ఆయన జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభిం చారు.ఈ శిబిరంలో 182 మంది రోగులు చికిత్స పొందారు.సహజ చికిత్సా విధానాలు దీర్ఘకాలిక వ్యాధుల నియంత్రణలో కీలక పాత్ర పోషిస్తాయని డా. మనోహర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో సూపరింటెండెంట్ డా.పాండు నాయక్, డా.సంగీత,డా.బాల భవాని,డా.సద్గుణ,డా.విజయ లక్ష్మి,డా.శ్రీనివాస్,డా.కవిత,డా.రోజ్ మేరీ,ఆయుష్ వైద్యులు, అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

# అరైవ్--అలైవ్ కార్యక్రమాలు విజయవంతం చేయాలి


## -13 నుంచి 18 వరకు రోడ్డు భద్రతపై విస్తృత అవగాహన
## - ఎస్పీ అక్షాంక్ష్ యాదవ్



**యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి ప్రజాదర్బార్ ఏప్రిల్ 10:** ప్రజా పాలన--ప్రగతి ప్రణాళికలో భాగంగా ఈ నెల 13 నుంచి 18 వరకు నిర్వహించే "అరైవ్--అలైవ్" కార్యక్రమాలను సమిష్టి కృషితో విజయవంతం చేయాలని జిల్లా ఎస్పీ అక్షాంక్ష్ యాదవ్ సూచించారు.శుక్రవారం జిల్లా కేంద్రంలోని ఏఆర్ హెడ్ క్వార్టర్స్‌లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు,అడిషనల్ ఎస్పీ లక్ష్మీనారాయణ, సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్పీ ఆకాంక్ష్ యాదవ్ మాట్లాడుతూ..రోడ్డు ప్రమాదాల నివారణపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలని అన్నారు.గ్రామ సభలు,రోడ్ సేఫ్టీ కమిటీలు,విద్యార్థులు--ప్రజల భాగస్వామ్యంతో కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు.హెల్మెట్,సీట్ బెల్ట్ వినియోగం,డ్రంకెన్ డ్రైవ్ నియంత్రణ,మైనర్ల వాహన నడిపివేతపై కట్టడి వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అధికారులను ఆదేశించారు.అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో భువనగిరి ఆర్డీఓ కృష్ణారెడ్డి,భువనగిరి డిఎస్పి రవీందర్,భువనగిరి ట్రాఫిక్ డిఎస్పి ప్రభాకర్ రెడ్డి,చౌటుప్పల్ డిఎస్పి మధుసూదన్ రెడ్డి,రవాణాశాఖ అధికారులు ఇమ్రాన్,శ్రీకాంత్,జిల్లా విద్యాధికారి సత్యనారాయణ ,ఇంటర్మీడియట్ అధికారి రమణి,ఆర్ అండ్ బి అధికారి సరిత, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# యూరియా బుకింగ్ యాప్‌లో మొబైల్ నంబర్ అప్డేట్ తప్పనిసరి

## - జిల్లా వ్యవసాయ శాఖ అధికారి రమణారెడ్డి




**యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి ప్రజాదర్బార్ ఏప్రిల్ 10:** రాష్ట్ర వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతులకు యూరియా సరఫరాను పారదర్శకంగా,సమర్థవంతంగా నిర్వహించేందుకు "యూరియా బుకింగ్ యాప్" ద్వారా పంపిణీ కొనసాగుతోంది. ఖరీఫ్ 2026 సీజన్‌లో కూడా ఇదే విధానం కొనసాగనుంది.ఈ నేపథ్యంలో జిల్లాలోని రైతులు తమ మొబైల్ నంబర్లను తప్పనిసరిగా అప్డేట్ చేసుకోవాలని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి రమణారెడ్డి తెలిపారు.మొబైల్ నంబర్ మార్పు అవసరమైన రైతులు తమ పరిధిలోని వ్యవసాయ విస్తరణ అధికారిని సంప్రదించి అప్డేట్ చేసుకోవచ్చు.జిల్లాలోని ఏడీఏలు, వీరూ ఎంఏఓలు,ఏఈఓలు రైతులకు విస్తృతంగా అవగాహన కల్పించి,ఏప్రిల్ 20 లోపు అన్ని రైతుల మొబైల్ నంబర్లు అప్డేట్ అయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.యూరియా బుకింగ్ యాప్ ద్వారా ఎరువులు పొందాలంటే ప్రస్తుత మొబైల్ నంబర్ తప్పనిసరిగా నమోదు అయి ఉండాలి.కావున రైతులు ఈ అవకాశాన్ని వినియోగించుకుని గడువు లోపు తమ మొబైల్ నంబర్‌ను అప్డేట్ చేసుకోవాలని కోరారు.

# భువనగిరిలో అంబేద్కర్ జయంతి ర్యాలీకి విస్తృత ఏర్పాట్లు


## -"జై మీమ్ -- జై భీమ్" నినాదాలతో విజయవంతం చేయాలని బర్రె జహంగీర్ పిలుపు



**యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి ప్రజాదర్బార్ ఏప్రిల్ 10:** డా.బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతిని ఘనంగా నిర్వహించాలని మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్ పిలుపునిచ్చారు.ఏప్రిల్ 14న జరిగే అంబేద్కర్ జయంతి ర్యాలీని "జై మీమ్ -- జై భీమ్" నినాదాలతో విజయవంతం చేయాలని కోరారు.శుక్రవారం భువనగిరిలోని మసీదు లను సందర్శించిన ఆయన,ముస్లిం మైనారిటీ సోదరులతో సమావేశమై ఏప్రిల్ 12న నిర్వహించనున్న మైనారిటీ సమావేశాన్ని విజయవంతం చేయాలని సూచించారు.సమాజంలో మతతత్వ వాదాన్ని అరికట్టాల్సిన అవసరం ఉందని తెలిపారు.ఈ కార్యక్రమంలో మహమ్మద్ ఇలి యాస్,ఎండి బురానుద్దీన్,బబ్లు,అనీఫ్,ఇక్బాల్,ఎండి సుజాయిద్దీన్,షేక్ హమీద్ పాష,గఫూర్,అమీర్,బండారు రవివర్ధన్, అమానతుల్లా,ఎడబోయిన శ్రీనివాస్, స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# భువనగిరిలో చేనేత కార్మికులకు చెక్కుల పంపిణీ

## -రుణమాఫీ,నేతన్న భరోసా,బీమా నిధులను ఎమ్మెల్యేలు వేముల వీరేశం, కుంభం అనిల్ కుమార్ రెడ్డి చేతుల మీదుగా అందజేత



**యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి ప్రజాదర్బార్ ఏప్రిల్ 10:** యాదాద్రి భువనగిరి జిల్లాలోని చేనేత కార్మికులకు ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాల కింద ఆర్థిక సహాయం అందజేశారు.శుక్రవారం రాయగిరి లోని లింగ బసవ గార్డెన్‌లో నిర్వహించిన కార్యక్రమంలో ప్రభుత్వ విప్,నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం,భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి చేతుల మీదుగా చెక్కులు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా చేనేత రుణమాఫీ పథకం కింద రూ. 19.24 కోట్లు,నేతన్న భరోసా పథకం కింద రూ. 3.29 కోట్లు, నేతన్న బీమా పథకం కింద రూ. 2.40 కోట్లు విడుదల చేసి కార్మికులకు అందజేశారు.ఈ కార్యక్రమంలో భువనగిరి మున్సిపల్ చైర్మన్ తంగళ్లపల్లి శ్రీవాణి రవికుమార్,గ్రంథాలయ సంస్థ చైర్మన్ అవేస్ చిస్తి,పోచంపల్లి మున్సిపల్ చైర్మన్ తడక వెంకటేశం,అదనపు కలెక్టర్ లు భాస్కర రావు,వెంకా రెడ్డి,రీజినల్ డిప్యూటీ డైరెక్టర్ పద్మ,చేనేత శాఖ అధికారులు,సిబ్బంది,కార్మికులు పాల్గొన్నారు.

# పూలే జయంతి ఉత్సవ కమిటీ కన్వీనర్‌గా పల్లగొర్ల మోదీరాందేవ్ యాదవ్ నియామకం

## -జీవో నెం.174 జారీ
## - ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని పిలుపు

హైదరాబాద్ ప్రజాదర్బార్ ఏప్రిల్ 10: రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించే మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి ఉత్సవాల కమిటీకి మాజీ ఎంపీ వి హెచ్. హనుమంతరావు చైర్మన్‌గా,వైస్ చైర్మన్‌లతో పాటు కన్వీనర్‌గా పల్లగొర్ల మోదీరాందేవ్ యాదవ్‌ను నియమిస్తూ జీవో నెం.174ను శుక్రవారం విడుదల చేసింది.

ఈ సందర్భంగా మోదీరాందేవ్ యాదవ్ మాట్లాడుతూ కమిటీలో కన్వీనర్‌గా బాధ్యతలు పొందడం తనకు గౌరవంగా భావిస్తున్నట్లు తెలిపారు.16 సంవత్సరాలుగా విద్యార్థుల హక్కుల కోసం తెలంగాణ ఉద్యమంలో చేసిన సేవలను గుర్తించి ఈ అవకాశం కల్పించిన ప్రభుత్వానికి,బీసీ సంఘం నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.పూలే జయంతి ఉత్సవాలను రవీంద్రభారతి సహా జిల్లా,మండల,గ్రామ స్థాయిలో ఘనంగా నిర్వహించాలని ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమానికి సహకరించిన బీసీ సంఘం జాతీయ అధ్యక్షులు ఆర్.కృష్ణయ్య,మంత్రి పొన్నం ప్రభాకర్,కమిటీ చైర్మన్ వి.హెచ్. హనుమంతరావు తదితరులకు ధన్యవాదాలు తెలిపారు.

# పోలీస్ స్టేషన్‌లో పిల్లి లొల్లి

హైదరాబాద్ ప్రజాదర్బార్ ఏప్రిల్ 10: హైదరాబాద్ లాలాగూడ పరిధిలో ఓ యువతికి చెందిన పెంపుడు పిల్లి దొంగతనం ఘటన పోలీస్ స్టేషన్‌కు చేరింది.బాధితురాలు సీసీటీవీ ఫుటేజ్ ఆధారంగా బండి నంబర్‌ను గుర్తించి పోలీసులకు ఫిర్యాదు చేసింది.దర్యాప్తు చేపట్టిన పోలీసులు వాహనం వివరాల ఆధారంగా అనుమానితుడిని గుర్తించి స్టేషన్‌కు పిలిపించి విచారించారు.ఈ సందర్భంగా యువతి తన పిల్లిని తిరిగి ఇవ్వాలని కోరగా,నిందితుడు పిల్లిని తీసుకొచ్చే ప్రయత్నంలో అది తన చేయి కొరికి పారిపోయిందని తెలిపాడు.బాధితురాలు తన డిమాండ్‌పై నిలబడటంతో,ఇద్దరి మధ్య వాగ్వాదం చోటుచేసుకు ంది.చివరికి పోలీసులు ఇరువురిని సమాధానపరి చి,నిందితుడికి హెచ్చరిక జారీ చేసి పంపించారు.

# నాదర్గుల్ 373 ఎకరాల ప్రభుత్వ భూముల అక్రమాలపై అడిషనల్ కలెక్టర్ కువినతి పత్రం అందజేసిన .బి ఆర్ఎస్ నేతలు,





**ప్రజాదర్బార్. మహేశ్వరం ఏప్రిల్.10** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం లోని నాదర్గుల్‌లో 373 ఎకరాల ప్రభుత్వ భూముల అన్యాక్రమణ అంశంపై.మాజీ మంత్రి, బీఆర్ఎస్ , మహేశ్వరం ఎమ్మెల్యే శ్రీమతి సబితా ఇంద్రారెడ్డి గారి ఆధ్వర్యంలో బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు.అడిషనల్ కలెక్టర్ చంద్రారెడ్డికి. ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కె.పీ. వివేకానంద, ఎమ్మెల్సీలు దాసోజు శ్రావణ్, వాణిదేవి, జిల్లా పార్టీ అధ్యక్షుడు మంచిరెడ్డి కిషన్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు అంజయ్య, పట్నం నరేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ సర్వేనెంబర్ 673లో కొందరు నాయకులు అక్రమాలకు పాల్పడుతున్నారని ఆలోచించారు సుమారు 600 మంది రైతులను రానీయకుండా ఆపి గుండాలను ఉపయోగించి బెదిరిస్తూ భూములను కబ్జా చేస్తున్నారని అన్నారు. రైతుల భూములను అన్యాక్రాంతం కాకుండా కాపాడవలసిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు ల్యాండ్ సీలింగ్ యాక్ట్‌కు విరుద్ధంగా వ్యవహరిస్తూ ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్నారని, అలాంటి కాంగ్రెస్ నేతలపై తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. చుట్టూ రేకులతో బారికేడ్లు నిర్మించి రైతులను ఇబ్బందులకు గురిచేస్తున్నారని, కోర్టులకు సంబంధించిన భూముల్లో రైతుల బోర్లు పగలకొట్టి, వ్యవసాయం చేసుకునే రైతులను బలవంతంగా వెళ్లగొడుతున్నారని మండిపడ్డారు. ప్రభుత్వ భూముల్లో అక్రమంగా షెడ్లు నిర్మిస్తున్న అధికారులు పట్టించుకోవడం లేదని విమర్శించారు స్థానిక ఆర్డీఓ ఫిర్యాదు చేసినప్పటికీ స్పందన లేకపోవడం బాధాకరమన్నారు. కోట్ల రూపాయల విలువైన ప్రభుత్వ భూములను కాపాడటానికి అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని బి ఆర్ఎస్ నేతలు డిమాండ్ చేశారు

# క్రీడా ప్రతిభను వెలికితీయడం లక్ష్యంగా ప్రధానమంత్రి

**మద్దూర్, మండల్ ఏప్రిల్ 10 ప్రజా దర్బార్** మద్దూరు, మండలం, పీఎం సంసద్ ఖేల్ ఉత్సవ్‌లో భాగంగా మద్దూర్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో మండల స్థాయి క్రీడా పోటీలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమానికి కొడంగల్ నియోజకవర్గ రాష్ట్ర నాయకులు శ్రీ ప్రతాప్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై పోటీలను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల్లో దాగి ఉన్న క్రీడా ప్రతిభను వెలికితీయడం లక్ష్యంగా ప్రధానమంత్రి సంసద్ ఖేల్ ఉత్సవ్‌ను నిర్వహిస్తున్నారని తెలిపారు. దేశవ్యాప్తంగా అతిపెద్ద క్రీడా వేదికగా నిలుస్తున్న ఈ పోటీలను క్రీడాకారులు సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. పార్లమెంట్ పరిధిలో ఈ క్రీడలను విజయవంతంగా నిర్వహించడంలో ఎంపీ అరుణమ్మ కృషి విశేషమని పేర్కొంటూ, ఆమెకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి బాలకృష్ణప్ప, ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సవిత, పీఎం సంసద్ ఖేల్ మహోత్సవ్ మండల క్రీడా నిర్వాహకులు, బీజేపీ



మండల అధ్యక్షులు శంకర్, కేశవ రెడ్డి, భాస్కర్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, తలారి సాయులు, రాజు గౌడ్, రాములు, రాఘవేందర్, డీకే భరత్, గడ్డమీది శ్రీనివాస్, మైపాల్, భాస్కర్, శ్రీశైలం, రాజశేఖర్, ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ సవిత, పీడీలు వెంకటప్ప, కతలప్ప, కృష్ణవేణి, పీఈటీలు బసంత్ రెడ్డి, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.మండల పరిధిలోని పలు గ్రామాల నుంచి పెద్ద సంఖ్యలో క్రీడాకారులు, క్రీడాభిమానులు పాల్గొని ఉత్సాహభరిత, క్రీడాస్ఫూర్తి నిండిన వాతావరణంలో పోటీలను విజయవంతం చేశారు.

# విద్యుత్ కార్మికుల న్యాయపరమైన డిమాండ్లను పరిష్కరించాలి

## - సమ్మె చేస్తున్న విద్యుత్ కార్మికులను వెంటనే చర్చలకు పిలువాలి



**హుస్నాబాద్ ఏప్రిల్ 10 (ప్రజాదర్బార్)**తెలంగాణ విద్యుత్తు కార్మికుల న్యాయమైన డిమాండ్ల పరిష్కారం కోసం గత మూడు రోజులుగా రాష్ట్ర వ్యాప్తంగా సమ్మె చేస్తున్న ప్రభుత్వం మరియు విద్యుత్ అధికారులు పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించడం చాలా బాధాకరమని బిఆర్ఎస్ హుస్నాబాద్ అధికార ప్రతినిధి అయిలెని మల్లికార్జున్ రెడ్డి ఆరోపించారు. అనేక సంవత్సరాలుగా విద్యుత్ సంస్థ లో ఉద్యోగ భద్రత లేకుండా పని చేస్తున్నారని, కనీస వేతనాలు కుడా ఇచ్చే పరిస్థితి లో విద్యుత్ సంస్థ లేకుండా ఉన్నదని విద్యుత్ సంస్థ లో నాలుగు రకాలుగా కార్మికులు పని చేస్తున్నారు 1 ఆపరేటర్ గా 2బిల్లు రిడింగ్ 3 యస్ పి ఎమ్ 4 గ్రౌండ్ లెవెల్ వర్క్ లో పని చేస్తున్నారని, ఆర్టిజన్ కార్మికులకు అర్హత బట్టి ఉద్యోగ మార్పులు హోదా కల్పించాలి కానీ విద్యుత్తు సంస్థ పట్టించుకోవడం లేదని ఆయన అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి రెండున్నర సంవత్సరాలు గడిచిన విద్యుత్ కార్మికుల సమస్యలను పరిష్కరించడంలో పూర్తిగా విఫలం అయిందని విద్యుత్ కార్మికులకు ఇచ్చిన హామీలను ప్రభుత్వం వెంటనే అమలు చేసే విధంగా చర్చల పిలువాలని బి ఆర్ యస్ పార్టీ డిమాండ్ చేస్తుందని ఆయన తెలిపారు. విద్యుత్ కార్మికుల చేస్తున్న పోరాటానికి బి ఆర్ యస్ పార్టీ పూర్తిగా మద్దత్తు తెలుపుతుంది. ఈ కార్యక్రమంలో విద్యుత్ కార్మికులు మరియు బి ఆర్ఎస్ పార్టీ నాయకులు బొజ్జ హరీష్ , యాస శ్రీనివాస్, కందుకూరి సతీష్, గోపగోని అరవింద్ గౌడ్ పాల్గొన్నారు.

# పరిశుభ్రమైన పట్టణాభివృద్ధికి కృషి చేద్దాం..!

## - దండు లక్ష్మి ,మున్సిపల్ చైర్మన్ హుస్నాబాద్



**హుస్నాబాద్ ఏప్రిల్ 10 (ప్రజాదర్బార్)**హుస్నాబాద్ పట్టణంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా పురపాలక సంఘ చైర్మన్ దండి లక్ష్మి ఆధ్వర్యంలో 16 వ వార్డులో చెత్త విభజన పై అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది.ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ పట్టణ ప్రజలందరూ చెత్తను వేరు చేసి పురపాలక సంఘ వాహనానికి అందించాలని, ఇంటిలో ఖాళీ ప్రదేశం ఉన్నవాళు తడి చెత్త తో ఎరువు తయారు చేసుకోవాలని, తయారు చేసిన ఎరువును ఇంటిలో పెంచుకున్న మొక్కలకు వాడుకోవచ్చని, సింగిల్ యూస్ ప్లాస్టిక్ వాడకూడదని, ప్లాస్టిక్ కి బదులుగా మెప్మా ఆధ్వర్యంలో ఉన్న స్టీల్ బ్యాంకులను వాడుకోవాలని, నిల్వ ఉన్న నీటిని ఎప్పటికప్పుడు తొలగించుకోవాలని, చెత్త సేకరించే పారిశుద్ధ్య కార్మికుల ఆరోగ్యం కాపాడాలంటే చెత్త వేరు చేయాలని, చెత్త వేరు చేసే బాధ్యత ఇంటి యజమానులదేనని,పట్టణాన్ని ఆరోగ్యకరమైన పట్టణంగా తయారు చేయడం లో ప్రజల భాగస్వామ్యం ఎంతో అవసరమని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ చిత్తారి పద్మ , కౌన్సిలర్ వైద్యం కిరణ్ , పర్యావరణ అధికారి రవికుమార్, బసిల్ ఫౌండేషన్ సూపర్వైజర్ నవీన్, ఇన్చార్జి వార్డ్ ఆఫీసర్ లు మొగిలి,శ్రీకాంత్, ఆర్ పి సృజన, మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# 108, మరియు 102, ప్రభుత్వ అంబులెన్స్ లను ఆకస్మికంగా తనిఖీ చేశారు

## - హైదరాబాద్ ఆడిటర్ ఫయాజ్



**అన్నపురెడ్డిపల్లి, ఏప్రిల్ 10 (ప్రజాదర్బార్ )**అన్నపురెడ్డిపల్లి మండల పరిధిలో సర్వీస్ చేస్తున్న108 అంబులెన్స్ మరియు 102వాహనసేవలను జీవీకే ఈఎంఆర్ గ్రీన్ హెల్త్ సర్వీస్ కేంద్ర కార్యాలయం, హైదరాబాదు ఆడిటర్ ఫయాజ్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. అంబులెన్స్ లో ఉన్న మెడికల్ పరికరాల పనితీరు, మందుల నిల్వలు, వాటి గడువు తేదీలు, నిర్వహణ రికార్డులు వంటి అంశాలను సమగ్రంగా పరిశీలించారు. అలాగే అత్యవసర కేసుల నిర్వహణ విధానం, సేవల సమయపాలన, సిబ్బంది పనితీరును కూడా సమీక్షించారు. మందుల నిర్వహణ సక్రమంగా ఉండటం, మెడికల్ పరికరాలు సమర్థంగా పనిచేయడం పట్ల అధికారులు సంతృప్తి వ్యక్తం చేశారు. సిబ్బంది పనితీరును మెచ్చుకుని, ప్రజలకు వేగవంతమైన, నాణ్యమైన సేవలు అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా 108 మేనేజర్ మనోహర్, ప్రోగ్రామ్ మేనేజర్ షేక్ నజీరుద్దీన్ పాల్గొన్నారు. విధి నిర్వహణలో ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్స్ పద్మ,కళాధర్ , వాహన పైలెట్స్ రాజా,సురేష్ తమ బాధ్యతలను సమర్థంగా నిర్వర్తిస్తున్నారని ప్రశంసించారు.

# సిపిఐ ఆధ్వర్యంలో ఘనంగా సిఆర్ 33 వర్ధంతి



**పాల్వంచ ప్రజాదర్బార్ ఏప్రిల్ 10:** దేశవ్యాప్తంగా భూపోరాలకు శ్రీకారం చుట్టి నిరుపేద కుటుంబాలకు జీవనోపాది కల్పించిన చంద్ర రాజేశ్వరరావు ధన్యజీవి అని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అడుసుమిల్లి సాయిబాబా, వీసంశెట్టి పూర్ణచంద్రరావు అన్నారు. సిపిఐ అగ్రనాయకులు, మాజీ జాతీయ ప్రధాన కార్యదర్శి చంద్ర రాజేశ్వర్‌రావు 33వ వర్ధంతి సందర్భంగా గురువారం స్థానిక సి ఆర్ భవన్ లో ఘనంగా నిర్వహించారు. తొలుత సిఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ జమీందారి కుటుంబంలో జన్మించి కమ్యూనిస్టు ఉద్యమాలకు ఆకర్షితుడై తన యావదాస్తిని పేదలకు పంపిణీ చేసిన మహానీయుడు చంద్ర రాజేశ్వర్‌రావు అని కొనియాడారు. పేదలకు భూమి దక్కితనే దేశాభివృద్ధి సాధ్యమవుతుందని విశ్వసించిన సిఆర్ దేశవ్యాప్త భూపోరాటాలకు నాందిపలికాడన్నారు. మహిళలపై దాడులు, అరాచకాలను, ఉద్యమాల అణచివేతకు పూనుకుంటున్న ప్రభుత్వాలకు అడ్డుకట్ట వేసేందుకు ఉద్యమాల్లో పాల్గొనే ప్రజలకు రక్షణ కల్పించేందుకు ఆరు దశాబ్ధాల క్రితమే జనసేవాదళ్‌ను ఏర్పాటు చేసిన ముందు చూపు ఉన్న మహానేత సీఆర్ అని కొనియాడారు. పేద ప్రజల అభ్యున్నతికోసం అహర్నిషలు శ్రమించి అమరులైన నాటి నాయకులు చూపిన మార్గంలో పయనించి ప్రజా ఉద్యమాలకు నిర్మించడమే వారికి ఇచ్చే ఘనమైన నివాళి అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఉప్పుశెట్టి రాహుల్, జిల్లా సమితి సభ్యులు అన్నారపు వెంకటేశ్వర్లు నిమ్మల రాంబాబు, నాయకులు కరీం, అల్లి వెంకటేశ్వర్లు, సత్యనారాయణ, రామారావు, సంజీవరావు, సయ్యద్ ఇర్ఫాన్, లక్ష్మీ, మణి, పద్మ మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ జయంతిని విజయవంతం చేయాలి: పెరుమల్ల సతీష్



**పాలకవీడు, ఏప్రిల్ :10 (ప్రజా దర్బార్):** నేరేడుచర్లలో జరిగే అంబేద్కర్ జయంతి కార్యక్రమాన్ని ప్రజలందరూ అధిక సంఖ్యలో పాల్గొని దిగ్విజయం చేయాలని పెరుమల్ల సతీష్ అన్నారు శుక్రవారం రోజు పాలకీడు మండల కేంద్రంలో గోడపత్రికలను విడుదల చేస్తూ పాలకీడు గరిడేపల్లి నేరేడుచర్ల మూడు మండలాలలోని అన్ని కులాలు మతాలు రాజకీయ పార్టీలు ఉద్యోగ సంఘాలు విద్యార్థి సంఘాలు కార్మిక సంఘాల ఆధ్వర్యంలో నేరేడుచర్లలో అంగరంగ వైభవంగా ఈనెల 14వ తారీఖున భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి నిర్వహించడం జరుగుతుంది కావున ప్రజలందరూ కూడా ఎక్కువ సంఖ్యలో అంబేద్కర్ జయంతి వేడుకలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు ఈ కార్యక్రమంలో పగడాల మట్టేష్ .శ్రీను హరి నాయక్. వీరబాబు మధు .సుందరయ్య .క్రాంతి కుమార్. సైదులు తదితరులు పాల్గొన్నారు

# అంగవైకల్యం శరీరానికే.. మనసుకు కాదు- ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి

## - ALIMCO ద్వారా దివ్యాంగులకు ఉపకరణాల అందజేతచేవెళ్ల,



**ఏప్రిల్ 10(ప్రజాదర్బార్):** అంగవైకల్యం శరీరానికే గాని మనసుకు కాదని చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వ సామాజిక న్యాయ మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో ూూ×వీజూ సంస్థ ద్వారా అర్హులైన దివ్యాంగులకు అవసరమైన ఉపకరణాలను శుక్రవారం చేవెళ్ల నియోజకవర్గ కేంద్రంలోని చేవెళ్ల,మొయినాబాద్, శాబాద్, శంకర్ పల్లి మండలాలలోని దివ్యాంగులకు 85 ఉపకారణాలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చేవెళ్ల పార్లమెంట్ పరిధిలోని దివ్యాంగులకు సహాయం అందించాలంటూ ఏడాది క్రితం కేంద్రానికి విజ్ఞప్తి చేసిన నేపథ్యంలో ఈ కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు.దివ్యాంగులు ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలని, ప్రభుత్వం అందిస్తున్న సహాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ూూ×వీజూ సంస్థ రంగారెడ్డి, వికారాబాద్ జిల్లాల్లో ఆరు శిబిరాలు నిర్వహించి అర్హులను గుర్తించింది. ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ (×ూజూ) సంస్థ స్పాన్సర్షిప్‌తో ఎంపికైన వారికి పరికరాలు అందజేశారు.ఏప్రిల్ 13, 15 తేదీల్లో శంషాబాద్, సరూర్‌నగర్ ప్రాంతాల్లో కూడా పరికరాల పంపిణీ చేపట్టనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కాలె యాదయ్య, మాజీ ఎమ్మెల్యే రత్నం, మున్సిపల్ చైర్‌పర్సన్ సమతా వెంకట్ రెడ్డి, ×ూజూ డీజీఎం కైలాష్ కాంత్, అధికారులు, ఉద్యోగ సిబ్బంది దితరులు పాల్గొన్నారు.

# మహాత్మ జ్యోతిబాపూలే ఆశయాలకు కలసి పోరాటం చేద్దాం..!

## - పొన్నం ప్రభాకర్, రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి



**హుస్నాబాద్ ఏప్రిల్ 10 (ప్రజాదర్బార్)**రాష్ట్ర వ్యాప్తంగా మహాత్మా జ్యోతిబాపులే 199 వ జయంతి వేడుకలు ఘనంగా జరపాలని ,మహాత్మా జ్యోతిబాపులే జయంతి సందర్భంగా సామాజిక న్యాయం కోసం పోరాడుతున్న వారందరికీ శుభాకాంక్షలు తెలుపుతున్నట్లు రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. మహాత్మా జ్యోతిబాపులే 199 వ జయంతి సందర్భంగా దేశ వ్యాప్తంగా,రాష్ట్ర వ్యాప్తంగా వేడుకలు జరుగుతున్నాయని తెలంగాణలోని ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో బీసీ ఉద్యోగులు బీసీ అంశాలపై , హక్కులపై ఒక సంఘంగా ఏర్పాటు చేసుకొని 199 వ జయంతి వేడుకలు ఘనంగా జరపాలని ఆదేశించినట్లు, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలు, మహిళలకు విద్య కావాలి సామాజిక న్యాయం జరగాలని పోరాడిన మహాత్మా జ్యోతిబాపులే జయంతి అన్ని వర్గాలు కలిసి ప్రభుత్వ కేంద్రాల్లో ,ప్రతి సంస్థలో జరపాలని ఆకాంక్షిస్తున్నట్లు మంత్రి పేర్కొన్నారు. అందరం జ్యోతిబాపులే ఆశయాలకు కలిసి పోరాటం చేద్దామని విజ్ఞప్తి చేశారు.

# హెడ్ కానిస్టేబుల్ అంగోతు యాదగిరికి ఘన నివాళి

## -పోలీసు అధికారులు, సిబ్బంది హాజరు - సేవలను స్మరించుకుంటూ నివాళులు.



**సూర్యాపేట, ప్రజాదర్బార్:** హెడ్ కానిస్టేబుల్ అంగోతు యాదగిరి మృతికి సూర్యాపేట పోలీసులు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సూర్యాపేట ఉప పోలీసు అధికారి ప్రసన్న కుమార్, సూర్యాపేట గ్రామీణ వలయాధికారి రాజశేఖర్, ఉప పోలీసు అధికారులు శ్రీకాంత్, గోపి కృష్ణ తదితరులు కలిసి పుష్పాంజలి ఘటించి నివాళులు అర్పించారు. అంగోతు యాదగిరి పోలీసు శాఖలో విధి నిర్వహణలో నిబద్ధతతో పనిచేసి మంచి గుర్తింపు పొందారని అధికారులు పేర్కొన్నారు. ఆయన సేవలను స్మరించుకుంటూ సంతాపం తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది, సహచరులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఆయనకు గౌరవ నివాళులు అర్పించారు.

# Raikodవ కళ్యాణలక్ష్మి,షాదీముభాక్ చెక్కుల పంపిణీ



**రాయికోడ్, ఏప్రిల్ 10( ప్రజా దర్బార్ ):** మండల కేంద్రమైన రాయికోడ్ లోని రైతువేదికలో శుక్రవారం జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ జి.అంజయ్య,మండల నాయకులు, ప్రజాప్రతినిధులు, అధికారుల చేతులమీదుగా మండలంలోని పలు గ్రామాల లబ్ధిదారులకు మంజూరైన 157 మంది లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మి,షాదీముభారక్ చెక్కులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా జి.అంజయ్య మాట్లాడుతూ ఆడపిల్ల పెళ్లి అనేది ప్రతిఒక్క తల్లిదండ్రులకు భారం కాకుండా ఆ కుటుంబాలకు ఆర్థికంగా సహాయపడేలా ప్రభుత్వం ప్రవేశపెట్టిన కళ్యాణలక్ష్మి,షాదీముభారక్ పథకాలు దోహదం చేస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ ఆశాజ్యోతి, నాయబ్ తహశీల్దార్ నరేష్,మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ వినయ్,మాజీ జడ్పీటీసీ మల్లికార్జున్ పాటిల్,కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు బాలాజీ నర్సింలు,పలు గ్రామాల సర్పంచ్ లు,పలువురు మండల నాయకులు ,ప్రజాప్రతినిధులు,అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సీనియర్ సిటిజన్స్ భవనం ప్రారంభించిన రజిత పరమేశ్వర్ రెడ్డి..



ఉప్పల్,ఏప్రిల్ 10(ప్రజా దర్బార్): ఉప్పల్ పరిధిలో సీనియర్ సిటిజన్స్ కోసం భవనాన్ని ప్రారంభించిన మాజీ కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి. తల్లిదండ్రులను నిర్లక్ష్యం చేసే కొడుకులు లేదా కుమార్తెల జీతం నుండి 10 నుండి 15 శాతం వరకు కోత విధించి నేరుగా తల్లిదండ్రుల బ్యాంకు ఖాతాలో జమ చేసే చట్టాన్ని తెలంగాణ ప్రభుత్వం తీసుకు వస్తుందని తెలిపారు. తల్లిదండ్రులకు ఆర్థిక భద్రత, గౌరవప్రదమైన జీవితాన్ని కల్పించడమే దీని ప్రధాన ఉద్దేశం అని తెలియజేశారు. దీనికోసం ప్రత్యేక చట్టాన్ని రూపొందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కమిటీని ఏర్పాటు చేసిందని తెలియజేశారు. వృద్ధుల సంక్షేమం కోసం ప్రభుత్వం ఎల్లప్పుడు తగు చర్యలు తీసుకుంటుందని అన్నారు.

# గూడమామడ సబ్ సెంటర్ తనిఖీ చేసిన వైద్యాధికారి

### -- ఆరోగ్య సేవల మెరుగుదల పై సూచనలు



జైనూర్, ప్రజాదర్బార్ న్యూస్ ఏప్రిల్ 10:మండలంలోని గూడ మామడ సబ్ సెంటర్‌ను ఉషేగాం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి వెంకన్న శుక్రవారం సందర్శించి సమగ్రంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సబ్ సెంటర్‌లో నిర్వహిస్తున్న రికార్డులను పరిశీలించి, సేవల పనితీరును సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు తీసుకోవాల్సిన చర్యలపై పలు సూచనలు చేశారు. అనంతరం గూడ మామడ గ్రామ సర్పంచ్ కుమ్ర యశోద కేశవరావు,వైద్య సిబ్బందితో కలిసి ప్రాంతంలో అందుతున్న ఆరోగ్య సేవలపై వివరాలు తెలుసుకున్నారు.

ఈ సందర్భంగా సర్పంచ్ యశోద కేశవరావు మాట్లాడుతూ సబ్ సెంటర్లో తగినంత మందులు అందుబాటులో ఉండేలా చూడాలని,గ్రామ ప్రజలకు సమర్థవంతమైన వైద్య సేవలు అందించాలని వైద్యాధికారిని కోరారు.

ఈ కార్యక్రమంలో హెచ్ఈఓ రమేష్ జాదవ్,హెల్త్ సూపర్వైజర్ ఉమారాణి, ఎమ్ఎల్ హెచ్పి రమ్య,హెల్త్ అసిస్టెంట్ పేందూర్ భరత్, గూడమామడ ఆశ కార్యకర్తలు,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రిలో మెరుగైన వైద్య సేవలు అవసరం

### -- స్థానికంగా ఉండాలని సర్పంచ్ కొడప ప్రకాష్ సూచన



జైనూర్,ప్రజాదర్బార్ న్యూస్, ఏప్రిల్ 10:ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే రోగులకు నాణ్యమైన వైద్య సేవలు అందించేందుకు వైద్యాధికారులు, సిబ్బంది స్థానికంగా అందుబాటులో ఉండాలని జైనూర్ మేజర్ గ్రామపంచాయతి సర్పంచ్ కొడప ప్రకాష్ సూచించారు.

శుక్రవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులను పరామర్శించి,వారికి అందుతున్న వైద్య సేవలపై వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వైద్య సిబ్బందితో మాట్లాడిన సర్పంచ్, విధుల పట్ల నిర్లక్ష్యం చూపకుండా బాధ్యతాయుతంగా పని చేయాలని సూచించారు. ప్రత్యేకంగా వేసవి కాలంలో వ్యాధులు ఎక్కువగా వ్యాపించే అవకాశమున్నందున, ఆరోగ్య సేవలపై మరింత అప్రమత్తంగా ఉండాలని వైద్య సిబ్బందికి సూచించారు. ఆసుపత్రిలో మందుల కొరత లేదా ఇతర సమస్యలు ఉన్నా వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని తెలిపారు.

అవసరమైతే సమస్యలను ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవ లక్ష్మి మరియు జిల్లా వైద్యాధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తామని సర్పంచ్ కొడప ప్రకాష్ పేర్కొన్నారు.

# ఎస్సై రవికుమార్‌ను కలిసిన నూతన సర్పంచులు



### -- ఘన సన్మానం

జైనూర్,ప్రజాదర్బార్ న్యూస్,ఏప్రిల్ 10: మండలంలోని వివిధ గ్రామ పంచాయతిలకు చెందిన నూతన సర్పంచులు శుక్రవారం జైనూర్ ఎస్సై రవికుమార్‌ను ఆయన కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలుసుకుని శాలువాలతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఎస్సై రవికుమార్ మాట్లాడుతూ, నూతనంగా ఎన్నికైన సర్పంచులకు శుభాకాంక్షలు తెలిపారు. గ్రామ పంచాయతీల్లో ఎదురయ్యే సమస్యలను తమ దృష్టికి తీసుకురావాలని సూచిస్తూ, శాంతి భద్రతల పరిరక్షణలో పోలీసులకు సర్పంచులు సహకరించాలని కోరారు. గ్రామాల్లో సమన్వయంతో పని చేస్తే అభివృద్ధి మరింత వేగంగా సాధ్యమవుతుందని ఆయన పేర్కొన్నారు.ఈ సన్మాన కార్యక్రమంలో జండగూడ సర్పంచ్ ఉయిక చందన్ షావ్,పవర్‌గూడ సర్పంచ్ తొడసంరాజేందర్, మార్లవాయి సర్పంచ్ కనక ప్రతిభ,పానపటార్ సర్పంచ్ ఆత్రం తులసి శంకర్, మణిగూడ సర్పంచ్ జాదవ్ జనభాయి గణపత్ నాయక్, రావుజిగూడ సర్పంచ్ జాదవ్ బావురావ్,పంగిడి సర్పంచ్ ఆత్రం మీరా జాలింషా, భూసిమెట్ట సర్పంచ్ ఆత్రం సింధు నగేష్, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఇల్లందు ప్రెస్ క్లబ్ కార్యదర్శి జహరాభీ పుట్టినరోజు వేడుకలు

### .. పలువురికి అన్నదానం కార్యక్రమంలో పాల్గొన్న ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు రవీందర్ యాదవ్





ఇల్లందు, ఏప్రిల్ 10,(ప్రజా దర్బార్): ఇల్లందు ప్రజా ప్రశ్నించే గొంతుక ప్రెస్ క్లబ్ కార్యదర్శి,(ప్రజాదర్బార్ జర్నలిస్ట్) జహరాభీ జన్మదిన వేడుకలు శుక్రవారం ఘనంగా జరిగాయి. ఇల్లందులపాడు ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థులతో పాటు పలువురు పేదలకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమాన్ని ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు రవీందర్ యాదవ్ చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా జహరాభీ మాట్లాడుతూ చిన్నారుల మధ్య పుట్టినరోజు వేడుకలు జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని పలువురు జహరాభీ ని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షుడు సలీం తదితరులు పాల్గొన్నారు.

# ఫోన్లతో అంగన్ వాడీ సేవలు విస్తృతం ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి.



బాన్సువాడ ప్రతినిధి : ప్రజాదర్బార్. అంగన్ వాడీ సేవలను మరింత పారదర్శకంగా విస్తృతం చేసేందుకు 5 జీ మొబైల్స్ ను అందుబాటులోకి ప్రభుత్వం తేవడం జరిగిందని రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారు, ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శుక్రవారం బాన్సువాడ ఎమ్మెల్యే నివాసంలో బాన్సువాడ ఐసిడిసిఎస్ ప్రాజెక్టు క్లస్టర్ సిడిపిఓ సౌభాగ్య ఆధ్వర్యంలో బాన్సువాడ బీర్కూర్ నసుల్లాబాద్ మండలాల అంగన్ వాడీ టీచర్లకు రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు, ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి చేతుల మీదుగా అంగన్ వాడీ టీచర్లకు 5జీ సెల్ ఫోన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పోచారం మాట్లాడుతూ గర్భిణీలు, బాలింతలు, చిన్నారుల అంగన్ వాడీ నిర్వహణ తీరును ఎప్పటికప్పుడు డిజిటల్ వ్యవస్థలో పొందుపరుస్తూ అభివృద్ధికి దోహదపడాలని సూచించారు. అంగన్ వాడీ నిర్వాహకులు పిల్లలకు గర్భిణీలకు పోషక విలువలతో కూడిన ఆహారాన్ని అందించాలన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల లక్ష్యాలను నెరవేర్చాలన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్లు మాధురి, కస్తూరి, మాధవి, మున్సిపల్ మాజీ చైర్మన్ జంగం గంగాధర్, మాజీ కౌన్సిలర్ కాసుల రోహిత్, అంగన్వాడి టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

# దోమకొండలో మహిళల రక్షణపై ( జెండర్) సమీక్షా సమావేశం



### ఎంపీడీఓ నీరుడి ప్రవీణ్ కుమార్

దోమకొండ, (ప్రజాదర్బార్ ): కామారెడ్డి జిల్లా దోమకొండ మండల కేంద్రంలోని మహిళా సమైఖ్య కార్యాలయం ఆవరణలో మహిళల రక్షణపై ( జెండర్) సమీక్ష సమావేశం నిర్వ హించినట్లు ఎంపీడీఓ నీరుడి ప్రవీణ్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని గ్రామాలలో హింసలేని కుటుంబాలు, అంటరాని తనం నిర్మూలన,జనన మరియు మరణం నమోదు,బాల్య వివాహాల నిర్మూలన, బాల కార్మీకులు ఉండ కూడదు. మూఢనమ్మకాలు నమ్మకూడదు. మానవ అక్రమ రవాణా నిర్మూలన, సమాన పనికి సమాన వేతనం కల్పించడం మరియు కుటుంబానికి అదనపు ఆదాయం కల్పించాలని పలు ఎజెండా అంశాలపై కార్యక్రమంలో చర్చించినట్లు ఎంపీడీఓ తెలిపారు. మండలంలోని అన్ని గ్రామాలలో కలిపి 28 మంది ప్రతినిధులు హాజరైనట్లు తెలిపారు. గ్రామాలలో జెండర్ కమిటీ ( ఉచిత కుటుంబ న్యాయ సలహా కేంద్రంను) ఏర్పాటు చేయ నున్నట్లు తెలిపారు. మానవ అక్రమ రవాణా నిర్మూలన పైన ఈ సంధర్భముగా స్థానిక ఎస్సై ప్రభాకర్ మాట్లాడారు. బాల్య వివాహాలు జరుగకుండా తీసుకోవల్సిన పలు జాగ్రత్తలపై దోమకొండ ఐసిడిఎస్ సూపర్ వైజర్ సుప్రియ తెలిపారు. ఎస్ ఇ ఆర్ పి ప్రాజెక్ట్ ఎగ్జిక్యూటివ్ లింగాగౌడ్, ఏపీడీ విజయలక్ష్మి , ఐడి డిపిఎం శ్రీనివాస్, మండల సమాఖ్య సభ్యులు, ఏ పీఎం శ్రీనివాస్ , సీ సీలు తదితరులు పాల్గొన్నారు.

# కేంద్రం తెలంగాణ అభివృద్ధికి ఎంతో సాయం చేస్తోంది

### - కొనుగోలు కేంద్రాల్లో స్పీడ్గా కొనుగోలు చేయాలి
### - బీజేఎల్పీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ పాయల్ శంకర్



హైదరాబాద్, ఏప్రిల్ 10 ,ప్రజా దర్బార్ : తెలంగాణ అభివృద్ధి కోసం ఇద్దరు కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ దీనికి ఎంతో కృషి చేస్తున్నార నీ బిజెపి ఎమ్మెల్యే పాయల్ శంకర్ అన్నారు. బిజెపి రాష్ట్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ తెలంగాణలో ఒక్కటే విమానాశ్రయం ఉంటే మరిన్ని అవసరమని కేంద్రం సూచించినా కేసీఆర్ ప్రభుత్వం ఏమాత్రం అప్పుడు ముందుకు రాలేదు . వరంగల్, ఆదిలాబాద్ ఎయిర్ పోర్టులకు కేంద్రం అనుమతి ఇచ్చింది.. మరో ఎయిర్ పోర్టు ఇచ్చేందుకు కూడా కేంద్రం సిద్ధంగా ఉంది .


అయినా గత ప్రభుత్వం, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోలేదు. ఇటీవల ఢిల్లీలో జరిగిన కీలక సమావేశంలో ఆదిలాబాద్ విమానాశ్రయంపై చర్చ జరిగింది .కాగా రక్షణ శాఖ మంత్రి రాజ్ నాథ్ సింగ్ ఎంత ఖర్చు అయినా సరే తమ శాఖ నుంచి కూడా నిధులు ఇస్తామన్నారు. ఆదిలాబాద్ లో ఎయిర్ ఫోర్స్ ట్రైనింగ్ సెంటర్ కూడా ఏర్పాటు చేస్తామని రాజ్ నాథ్ సింగ్ అన్నారు .సీఎం రేవంత్ రెడ్డి కూడా ఒక ఎయిర్ ఫోర్స్ ట్రైనింగ్ సెంటర్ ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. కండ్ల ఎదుట అభివృద్ధి జరుగుతున్నా గత బీఆర్ఎస్ కు అప్పుడు కనిపించలేదు. మాస్టర్ ప్లాన్ తయారైంది.. దీన్ని ఫైనల్ చేయాలని కేంద్రం చూసినా గతంలో బీఆర్ఎస్ ఏమాత్రం స్పందించలేదు. స్పందించి ఉంటే ఎప్పుడో ఆదిలాబాద్ విమానాశ్రయం అందుబాటులోకి వచ్చేది .గత సర్కార్ చేసిన నిర్లక్ష్యమే కాంగ్రెస్ చేస్తోంది .అలా జరగకుండా సర్కార్ జాగ్రత్త పడాలి.. అధికారులకు చెప్పి అన్నిటికీ గ్రీన్ సిగ్నల్ ఇవ్వాలి రైతులు ఇబ్బందుల్లో ఉన్నారు. మార్కెట్ లో ధర లేక ప్రభుత్వం పంటలను కొనుగోలు చేయాలని చూస్తున్నారు .రైతుకు కాలం కలిసి రాక, రుణమాఫీ రాక, ఫసల్ బీమా అమలవ్వక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు .రాష్ట్ర ప్రభుత్వం రైతులను ఆదుకోవాలి ఎన్నికల్లో హామీ ఇచ్చినట్లుగా అందరికీ బోనస్ ఇవ్వాలను డిమాండ్ చేశారు. రూ.2 లక్షల రుణమాఫీ ఇంకా పూర్తిస్థాయిలో అందలేదు.రూ.2 లక్షలకు పైన ఉన్న మొత్తాన్ని రైతులు చెల్లించినా రుణమాఫీ అవ్వలేదు .రాష్ట్ర ప్రభుత్వం చేసిన తప్పులు సరి చేసుకోవాలి. గత ఆగస్టులో వరదల వల్ల నష్టపోయిన పంటలకు పరిహారం ఇవ్వలేదు .మంత్రులు నియోజకవర్గాలకే పరిమితమయ్యారు .మరి మిగతా సెగ్మెంట్ల పరిస్థితిఏంటి? మిగతా ప్రజలు, రైతుల బాధలు పట్టవా?రాష్ట్రంలో మంత్రులపై ఆరోపణలు వస్తూనే ఉన్నాయి.. సీఎం దీనిపై స్పందించాలి. దీనిపై చర్చించుకుంటూనే పోతే ఇంకా అభివృద్ధి జరిగేది ఎన్నడ నీ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.గత బీఆర్ఎస్ కంటే కాంగ్రెస్ విమానాశ్రయాల ఏర్పాటు పనులకు సహకరిస్తోంది .గతంలో పదేళ్లలో గులాబీ పార్టీ పట్టించుకున్న పాపాన పోలేదు .సహకరిస్తున్నప్పుడు ఒప్పుకుంటాం.. దీనిపై అసెంబ్లీలోనే చెప్పాం .రాష్ట్ర ప్రభుత్వం నుంచి లేఖ వెళ్లిన 48 గంటలలోపే కేంద్రం నుంచిరిప్లై వస్తోంది. రక్షణ శాఖ నుంచి లేఖ వెళ్తే ఏ రాష్ట్రమైనా 8 గంటలలోపు స్పందిస్తాయి .కానీ బీఆర్ఎస్.. మాత్రం నాలుగేళ్లు పట్టించుకోలేదు. సెక్రటేరియట్ నిర్మాణానికి బైసన్ పోలో గ్రౌండ్ ఇవ్వలేదని కేసీఆర్ లైట్ తీసుకున్నారు. శంషాబాద్ లో ఎయిర్ ట్రాఫిక్ విపరీతంగా పెరిగింది..దీంతో చిన్న విమానాలు ఎగిరేందుకు త్వరగా అనుమతి లభించడం లేదు .ఆదిలాబాద్ లో ఖాళీ స్థలం ఎక్కువగా ఉండటం వల్ల కావాల్సినంత స్థలం అందుబాటులో ఉంది. ఫ్లైట్ పార్కింగ్, చార్టెడ్ ఫ్లైట్ ల పార్కింగ్ కూడా ఏర్పాటు చేస్తున్నారు . శంషాబాద్ లో పార్కింగ్ కాస్ట్ ఎక్కువ.. ఆదిలాబాద్ అయితే తక్కువ దీనికి కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వాలు సబ్సిడీ అందిస్తోంది .ఆదిలాబాద్ జిల్లాకు టెక్స్ టైల్ పార్క్ విషయంలో అన్యాయం జరిగింది .దేశంలోనే పత్తి ఉత్పత్తిలో రెండో స్థానంలో ఆదిలాబాద్ ఉంది .కాని ప్రభుత్వం చిన్నచూపు వల్ల అన్యాయం జరిగింది.

# న్యూట్రల్ కెమికల్ పరిశ్రమలో భారీ అగ్నిప్రమాదం

### - సుమారు మూడు కోట్ల ఆస్తి నష్టం,ఎలాంటి ప్రాణనష్టం లేదు
### - పరిశ్రమ ఎండి మల్లికార్జున్ రెడ్డి



జిన్నారం, ఏప్రిల్ 10 (ప్రజాదర్బార్): సంగారెడ్డి జిల్లా జిన్నారం మండల పరిధిలోని గడ్డపోతారం పారిశ్రామికవాడలో ఉన్న న్యూట్రల్ రసాయన పరిశ్రమలో శుక్రవారం మధ్యాహ్నం ఘోర అగ్నిప్రమాదం సంభవించింది. ఈ ఘటనతో పరిశ్రమ ప్రాంతం మొత్తం ఒక్కసారిగా కలకలం రేగింది. పరిశ్రమలో పనిచేస్తున్న కార్మికులు మంటలు చెలరేగడంతో తీవ్ర భయాందోళనలకు గురై బయటకు పరుగులు తీశారు.ప్రమాదం సంభవించిన వెంటనే పరిశ్రమ పరిసర ప్రాంతాల్లో దట్టమైన పొగలు వ్యాపించాయి. ఆ పొగలు గడ్డపోతారం పారిశ్రామికవాడ అంతటా వ్యాపించడంతో సమీప ప్రాంతాల ప్రజలు కూడా భయభ్రాంతులకు గురయ్యారు. కొంతమంది తమ ఇళ్లను వదిలి బయటకు రావడం గమనార్హం.సమాచారం అందుకున్న వెంటనే అగ్నిమాపక సిబ్బంది అప్రమత్తమై సంఘటన స్థలానికి మూడు ఫైర్ ఇంజన్లతో చేరుకున్నారు. గంటల పాటు శ్రమించి మంటలను అదుపులోకి తీసుకువచ్చారు.




అగ్నిమాపక సిబ్బంది సమయానికి స్పందించడంతో మంటలు ఇతర పరిశ్రమలకు వ్యాపించకుండా అరికట్టగలిగారు. ఈ ఘటనపై పరిశ్రమ యజమాని మల్లికార్జున్ రెడ్డి స్పందిస్తూ, సాల్వెంట్లను డిస్టిలేషన్ చేసే సమయంలో యంత్రాల్లో ఒత్తిడి పెరగడం వల్లే ఈ ప్రమాదం సంభవించి ఉండవచ్చని తెలిపారు. ప్రమాదం జరిగిన సమయంలో కార్మికులు అప్రమత్తంగా బయటకు రావడంతో ఎలాంటి ప్రాణనష్టం జరగలేదని ఆయన స్పష్టం చేశారు.అయితే ఈ అగ్నిప్రమాదం కారణంగా పరిశ్రమలో ఉన్న యంత్రాలు, ముడి సరుకు, నిల్వలో ఉన్న రసాయనాలు పూర్తిగా దగ్ధమయ్యాయని తెలిపారు. ఈ ఘటనలో సుమారు మూడు కోట్ల రూపాయల ఆస్తి నష్టం వాటిల్లినట్లు అంచనా వేస్తున్నారు.సంఘటన స్థలానికి బొల్లారం సీఐ రవీందర్ రెడ్డి, జిన్నారం తహసిల్దార్ దేవదాస్ చేరుకొని పరిస్థితిని సమీక్షించారు. పోలీసులు కేసు నమోదు చేసి ప్రమాదానికి గల ఖచ్చితమైన కారణాలపై దర్యాప్తు ప్రారంభించారు.

# మారనున్న మద్దూరు ఆర్టీసీ బస్టాండ్ రూపు రేఖలు

మద్దూర్, మున్సిపాలిటీ ఏప్రిల్ 10 ప్రజా దర్బార్ మద్దూరు, మద్దూరులో 36 ఏళ్ల కిందట నిర్వహించిన ఆర్టీసీ బస్టాండ్ రూపు రేఖలు మారనున్నాయి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక చొరవతో పున నిర్మాణానికి శ్రీకారం చుట్టారు ముఖ్యమంత్రి కార్యాలయం ప్రిన్సిపాల్ కార్యదర్శి విశ్రాంత్ ఐఏఎస్ అధికారి శ్రీనివాస్ రాజు మద్దూరు బస్టాండును గురువారం పరిశీలించారు,క్షేత్రస్థాయిలో అధికా రులతో చర్చించారు రెండు మూడు రోజుల్లో సాంకేతిక నిపుణులను మద్దూర్ కు పంపిస్తామని శ్రీనివాసరాజు వెల్లడించారు, బస్టాండ్ కు కేటాయించిన ఎకరం ఐదు గుంటల స్థలంలో కొంత మేర అన్నాక్రాంత మైందని స్థానికులు ఫిర్యాదు చేశారు

# ప్రభుత్వ పాఠశాలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు మై హోమ్ చేయూత

**మేళ్లచెరువు ఏప్రిల్ 10 ప్రజా దర్బార్**మేళ్లచెరువు మండల కేంద్రంలో మై హోమ్ ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్ ఆధ్వర్యంలో మేళ్లచెరువు, కోదాడ చింతలపాలెం, మఠంపల్లి, మండలాల్లో ప్రభుత్వ పాఠశాలలో10వ తరగతి చదువుతున్న ఉత్తమ ప్రతిభ కనబరిచిన టువంటి 42 విద్యార్థినీ, విద్యార్థులకు మహాస్కాలర్ అవార్డులు అందజేశారు

ఈ కార్యక్రమంలో సంస్థ యూనిట్ హెడ్ ఎన్ శ్రీనివాసరావు నగదు పురస్కారాలు ప్రశంసా పత్రాలను అందజేయ డంతో పాటుమోటివేషన్ సెషన్ కూడా నిర్వహించారు. తమ సంస్థ కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ లో భాగంగా ఇటువంటి అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ఈ నగదు పురస్కారాలు అందిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎం.ఈ.ఓ, లు ఉపాధ్యాయులు, విద్యార్థినివిద్యార్థుల తల్లిదండ్రులు హాజరయ్యారు.

Publisher,Printer,Owned by Gonguluri Venu Gopal Sharma, Printed at Prajadarbar Printer, H.No.2-10-27/1, Main Road, Uppal, Hyderbad-39, Published From H.No.2-10-27/1, Main Road, Uppal, Hyderabad- 39
Medchal Malkajgiri District, Telangana State., RNINo. 52925/94, EDITOR :GONGULURI VENU GOPAL SHARMA, Ph & Fax :040-27201814, Cell: 9440391525, E-mail :prajadarbar94@gmail.com